41166

ప్రబుద్ధాంధ్ర

సచిత్ర మాసపత్రిక



[illegible] కారణాలవల్ల ఈనెలలో ఇది ౧౬వ తేదీదాకా
ప్రకటించలేక పోయాము. ఇకముందు ఎప్పుడూ సరిగా
౧వ తేదీనే ప్రకటిస్తూ వుంటాము.

సంపాదకుడు

విడిసంచిక [illegible]

సంపాదకుడు

వత్సర [illegible]

[illegible] శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

[illegible]

వసంతకుసుమాకరము

మధుమేహము, అతిమూత్రము, రాచకురుపులు, శుక్రక్షయము, శుక్రనష్టము, బలహీనత, చిరకాలపు తెల్లకుసుమ, సుఖవ్యాధులు జీర్ణించుటకు కలుగు సకలమూత్రిసాళవ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము. తులము రు 20—0—0.

సిద్ధమకరధ్వజము

ఇందు బంగారు కలదు. పూచీ యిచ్చెదము.

జగత్ప్రసిద్ధమగు బలవర్ధకౌషధము. రక్తక్షీణము, వీర్యదోషము, నపుంసకత్వము, క్షయ, శ్వాసకాసలు, నరముల బలహీనత, కుసుమ రోగములు, మొదలగువానికి దివ్యౌషధము.

తులము 24—0—0.　　60 మాత్రలు రు 10—0—0

ఏకోత్తరవృద్ధి మహాలక్ష్మీ విలాసరసము

చ్యవనప్రాశము

క్షయరోగులకు అమృతోపమానములగుదివ్యౌషధములు

చిరకాలము క్షయవ్యాధిచే పీడింపబడుచు శల్యావశిష్టముగ నుండువారలకు నూతనయౌవనమును ఆరోగ్యమును కలిగించును. క్షయ శ్వాసకాసలు ఉబ్బసము కఫముతో కలసి రక్తముపడుట, రక్తహీనత, శరీరకృశత్వము, హృదయదౌర్బల్యము దీర్ఘకాలము నుండి బాధించు మొండిదగ్గులు మొదలగునవి జయించును. బలము, కాంతి శుక్రమును వృద్ధిచేయును.

రెండుఔషధములు కలిపిసేవించవలెను.

నెలకు రు 13—12—0.

స్వర్ణక్రవ్యాదరసము

చిరకాలాజీర్ణములకు మంచిది. కడుపుబ్బరము, శూల, గుల్మము, యకృత్ ప్లీహా వృద్ధులు మొదలగునవి జయించును. బలవర్ధకము తులం రు 4—0—0.

చిరునామా:— వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

హెడ్డాఫీసు:—చింతలూరు, ఆలమూరుపోస్టు, తూర్పుగోదావరిజిల్లా

బ్రాంచీలు:—1. కాకినాడ, 2. రాజమండ్రి, 3. పెద్దాపురం, 4. అనకాపల్లి, 5. విశాఖపట్టణం, 6. ఏలూరు, 7. అమలాపురం, 8. తుని, 9. రామచంద్రపురం.

☞ ఏలూరు బ్రాంచిలో చికిత్సకులు

వైద్యవిద్వాన్ కూచిభొట్ల వెంకటేశ్వర్లుగారు.

లక్ష్మీకవచము

వలయుకోరికలీడేరునంగు టలో అమోఘము!



వలసిన కార్యసాఫల్య మొనగూర్చుటలో అద్భుతము!!

పరీక్షయందు తీరులు కాదలంచిన విద్యార్థులకు ప్రత్యక్ష సరస్వతి. ఉద్యోగము లేక వల్లాడువారికి బనికల్పించుటయందును. కోర్టువ్యాజ్యములలో దగుల్కొని బాధపడువారిని గెల్పొందించుటయందును, దారిద్ర్యసాగరమునమునిగి దరిగానక దుఃఖించువారిని లక్ష్మీప్రసన్నులుగా జేయుటయందును, గొప్పకల్పవృక్షము. సంతానములేక చింతించు దంపతులకు సంతానమొసంగి సంతోషవార్ధి నోలలాడించు చింతామణి, వేయేల? ఏ కోరికతో నీకవచమును ధరింతురో ఆకోరిక సమకూర్చుటకు నిలవేల్పు. ఈకవచము దైవోపాసకులచే బీజాక్షర సంయుక్తమై లక్ష్మీప్రతిమ నలరారునట్లుగా గల్పింపబడినది. దీనిని ధరించి, వలసిన సాఫల్యములం పొందినవార లొసగిన యోగ్యతా పత్రములను దీనిని ధరించవలసి వచ్చినప్పుడు మీరు చేయవలసిన పూజావిధానము లక్ష్మీ స్తోత్రము గల పాత్రము మీ ఆర్డరు కవచముతో బంపబడును.

నోటు:—లక్ష్మీ ప్రతిమతోగూడి బీజాక్షర సంయుతమైన యీ కవచము పంచలోహ నిర్మితమై మైలగాలిసోకిన బలము చెడకుండా యుండునటుల తాళిజాగా చుట్టి ధరించుటకు వీలుగానుండుటకు కొండీలతోను చక్కని పట్టుత్రాడుతోను నమర్పబడియున్నది. వెల రు ౧—౪—౦ మాత్రమే. డిటో వెండిది రు ౧—౧౨—౦

లక్ష్మీకవచనిలయం, రాజమండ్రి.

గర్భచింతామృతము

ఆవునేతితోగాని చన్నీటితోగాని ఉదయము సాయంత్రము భోజనముచేసిన వెంటనే తు ½ లము చొప్పున వంధ్యలగు స్త్రీలు సేవించిన సంతానము గలిగి జీవించును. సంతానము మృతిపొందు స్త్రీలు సేవించిన దీర్ఘాయుష్మంతుడగు సంతానము గలుగును. గర్భిణీస్త్రీలుగాని గర్భము ధరించని స్త్రీలుగాని సేవించిన సమస్త మేహములు, జ్వరములు, పాండురోగములు, ఉన్మాదము, గుండెదడ, నరముల నిస్సత్తువ, మొదలైన సమస్తరోగములు తగ్గి మిక్కిలి బలము కలిగి ఆయుర్వృద్ధి నిచ్చును.

వెల పౌను రు. 3—0—0.

వైద్యశాస్త్రి. డా॥ చిట్టి సూర్యనారాయణమూర్తిగారు,

భీమవరం, ప. గోదావరిజిల్లా.


ఆధునికాంధ్రవాఙ్మయం—తరవాయి

నాళం కృష్ణారావుగారివి	రూ.	అ.
...సెచినుకులు	౦	౮
...లతరగలు	౦	౮
...గీతము	౦	౨
...డి లేడి	౦	౨
...ద్ధు	౦	౪
పూజాపుష్పమాలవారివి		
...కిరేవు	౦	౮
...ష్పబిందువు	౦	౮
...వుసాహేబు గిడుగు రామమూర్తి పంతులుగారివి		
...వ్యాససంగ్రహం	౩	౮
...ద్యచింతామణి	౧	౮
...లక విశరణ్యము	౧	౮
...వ్యసావళి	౧	౦
...ంధ్ర విభిషక్కుల భాషాభేషజము	౧	౦
వ్యాసకుటీరంవారివి		
...న్మభూమి నాటిక	౦	౪
...మాజంలి—పంచమదంపతుల చరిత్రం	౦	౫
...భోదయము	౦	౩
...వివేకానంద సందేశము	౦	౨
...గుణాకరము	౦	౧౪
...లిక	౦	౧౦
...త్రజ్యోతి	౦	౮
...ధ్య	౦	౬
...న్నవ లక్ష్మీనారాయణగారివి		
...యకురాలు	౧	౦
...గీతవాపసాని	౦	౧
...	౦	౧
...వతరంగాలు	౦	౧
...రజ. నాటకము	౦	౧
...జల వేంకటేశ్వరకవిగారివి		
...ంగము	౦	౧౨
...ల్కొండ పత్రికవారివి		
...కొండకవుల సంచిక	౨	౦
...ల విషాదము	౦	౧౨
...నిర్ణయచంద్రిక	౧	౪
...కరణము	౦	౬
...లు రాజవంశావళి	౦	౨
...ఫ్	౦	౧౬
...రేమండ రామారావుగారివి		
...యు విద్యాచరిత్రము	౦	౧౨
...వ్యాచార్యులవారి చరిత్ర	౧	౦

భావరాజు వేంకటకృష్ణారావుగారివి		
విదేశయాత్రికులు—ప్రాచీనాంధ్రదేశము	౧	౪
ప్రాచీనాంధ్రనౌకాజీవనచారిత్రం	౧	౦
కవితానసమితివారివి		
శైశాఖ—వార్షికసంచిక	౧	౦
ఉత్కలపతనము నాటకం	౦	౧౨
ప్రభవ—ఖండకావ్యాలు	౦	౮
మాతృపూజ పద్యఖండాలు	౦	౪
స్థానాపతి రుక్మిణమ్మగారివి		
పూలమాల—ఖండకావ్యాలు	౦	౪
ఇంద్రకంటి హనుమచ్ఛాస్త్రిగారివి		
వ్యాసావళి	౦	౪
తెనుగు వీణ, పాటలు—పద్యాలు	౦	౨
కూచి నరసింహంగారివి		
ఆత్మసంయమము—అమితవిషయాసక్తి	౦	౬
అనుబంధము	౦	౩
నడింపల్లి వేంకటహనుమంతరావుగారివి		
సాహసిక—నవల	౦	౧
సహదేవ సూర్యప్రకాశరావుగారివి		
మునిమాపు	౦	౧౨
వకుళమాల	౦	౧౨
శ్రీ. స్వర్ణవల్లిగారివి		
వినోదశిల్పము	౧	౪
ఆంధ్రరత్న గ్రంథమాలవారివి		
సుందరి	౧	౦
మద్దులపల్లి సుబ్రహ్మణ్యశాస్త్రిగారివి		
చతుర్దశమనుచరిత్ర	౦	౮
సుభాషితములు	౦	౧
పార్నంది రామశాస్త్రిగారివి		
శ్రీమహాభారత విమర్శ	౦	౮
గాయనం శేషగిరిరావుగారివి		
కొత్తనమూనా (నాటకం)	౦	౧౨
రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారివి		
నాటకోపన్యాసములు	౦	౧౨
సాహితీ సమితివారివి		
సఖి. మొదటిసంపుటం. నాలుగు సంచికలు. కాలికోబయిండు.	౩	౧౨
శ్రీ. శఠకోపాచార్యులుగారివి		
జగత్కథ (వెల్సు వరల్డు హిస్టరీ)	౩	౦

మొసలికంటి సంజీవరావుగారివి		
బక్సారుయుద్ధము చరిత్ర	౦	౧౨
ఔరంగజేబుపాదుషా	౦	౧౨
సిందుబాదుకథలు	౦	౫
మునిమాణిక్యం నరసింహారావుగారివి		
కాంతం కథలు	౧	౦
నేనూ మాకాంతం	౦	౪
వక్రరేఖ	౧	౦
ఉపాధ్యాయుడు	౦	౮
రెం. లక్ష్మీనరసింహంగారివి		
హృదయవిహంగము	౦	౪
నడింపల్లి జగన్నాథరావుగారివి		
ఆంధ్రమహాసామ్రాజ్యము (సాదా)	౧	౪
క్యాలికో ఉత్తమప్రతి	౨	౮
Age of Mahabharata	1	0
చెలికాని సత్యనారాయణగారివి		
జపగంటలు	౦	౮
రహస్యలేఖ	౦	౮
చక్రపాణి	౦	౮
గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారివి		
వోటు	౦	౧౦
మూర్ఖరాజు	౦	౪
నీతిధర్మము	౦	౪
సంపూర్ణస్వరాజ్యము	౦	౪
శ్రీరామచరిత్ర	౧	౮
ప్రపంచచరిత్ర (గ్రీసు) ౧ మొదలు ౩ భాగాలు		
భాగం ౧కి	౦	౮
నాలుగవ భాగము	హాజరు లేదు	
Neglected Emperorpoet	0	8
Spiritual Swadesi	1	0
Age of Vemana	0	6
మార్కండేయభవనం వారివి		
సచ్చిదానందం (యునివర్సిటీ పోటీకి వెళ్లిన నవల)	౧	౦
కథాకావ్యము (పద్యాలు)	౦	౧౨
కథాకావ్యము (వచనం)	౦	౧౨
వెంపటి సత్యనారాయణగారివి		
అక్బరు సార్వభౌముడు	౦	౮

...యువారు. కలాభివర్ధనీ పరిషత్తు. కలబరగి వారి యింట్లో, ఇన్నీసు పేట రాజమండ్రి అని రాసికోవాలి.



సంపుటము ౬ రాజమహేంద్రవరము ౧౬ సెప్టెంబరు ౧౯౩౫ ౯ వ సంచిక


శ్రీ చిలుకూరి వీరభద్రరావు పంతులుగారు

ఇన్నాళ్ళకు శ్రీ చిలుకూరి వీరభద్రరావుపంతులుగారిని గురించిన యీరచన ప్రకటించగలిగినందుకు చాలా ఆనందిస్తున్నాను.

ఇది పంతులుగారి మేనల్లుడుగారే రాసిపంపడం ప్రబుద్ధాంధ్రకు విశిష్టత కలిగించింది.

పదిహేను రోజులకిందట, పంతులుగారిని, రాజమహేంద్రవరం రప్పించి ఫొటో తీయించిననాడు హఠాత్తుగా నాకు కలిగిన వొక సుఖస్వప్నం మనవిచేస్తున్నాను.

మొన్న మొన్న నే, మద్రాసులో, ఇది విని, చారిత్రకపరిశోధన నిపుణులు డాక్టరు శ్రీ నేలటూరి వేంకటరమణయ్యపంతులు, శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగార్లూ, భారతి సంపాదకులు శ్రీ గన్నవరపు సుబ్బరామయ్యపంతులుగారూ చాలా వుత్సాహంతో ఆమోదించారు. నిన్న నే, యిక్కడ, చారిత్రకపరిశోధనదక్షులు శ్రీ భావరాజు వేంకటకృష్ణారావుపంతులుగారూ, ఇప్పుడిప్పుడే చారిత్రకపరిశోధనలో అడుగు పెట్టిన శ్రీ గంధంపూడి జానకిరామచౌదరిగారూకూడా చాలా ఆనందంతో అంగీకరించారు.



అసలు సంగతి యేమిటంటే ?

శ్రీ వీరభద్రరావుపంతులుగారు, కీకారణ్యం ఛేదించి మన ఆంధ్రుల చరిత్ర రచించిన జాతీయనిర్మాతలు. ఇటీవల ఆంధ్రచరిత్ర రచనలోనూ, ఆంధ్రచారిత్రికపరిశోధనలోనూ వ్యగ్రోత్సాహులైన అనేకాంధ్రయువకులకు మార్గదర్శకులు. గురువు లనిన్నీ చెప్పవచ్చునారు.

డబ్బుకోసం గాని. కీర్తికోసం గాని కాక, "ఇది నాజాతి. దీనికి ప్రకాశం కలిగించా" లన్న ఆవేదనతో వీరభద్రరావుపంతులుగారు చేసిన ఘనకార్యం యిది.

ఈ సందర్భంలో శ్రీ పంతులుగారు వసతివాకిలు కోల్పోయినారు. ఆరోగ్యం కోల్పోయినారు. జీవితం అంతా ధారపోశారు.

పైగా నిందలు, దూషణలు. ఆరోపణలు, బెదరింపులు, అనుచిత విమర్శనలు, తర్జనభర్జనలు—సామాన్యంగా మనిషికి పతనం కలిగించే ప్రతికూలశక్తుల కన్నింటికీ గురి అయినారు.

కాని పంతులుగారు చలించలేదు. అడుగు వెనక్కి వెయ్యలేదు. కలం విడిచిపెట్టలేదు. ఒంటినిండా గాయాలు తిని కూడా ప్రతివీరుణ్ణి కూలగొట్టి, విజయలక్ష్మి మెడలో గెలించిన పూలదండతోనూ రక్తసిక్తమైన ఛురికఖడ్గంతోనూ వారిలేకలన నిలిచి, ఇంకా ప్రతివీరుల నాహ్వానిస్తూనే వున్న మహాయోధుడులాగ ప్రకాశిస్తున్నారు పంతులుగారు.

వయస్సు అరవై దాటింది. కాని శరీరం యేమీ సడలలేదు. వడికవడి కొంచెం కూడా తగ్గలేదు. చూపుల సైశిత్యం యథాపూర్వంగానే వుంది. దేశమూ, జాతీ అవకాశం కలిగించడం లేదు; గాని, లేకపోతే, పంతులుగారు, కలం పుచ్చుకున్నా రంటే ఇవాళ కూడా కోటికి దస్తా కాగితాలు అమూల్యమైన విషయాలతో నింపి మనమీద పడెయ్యగలరు.

అయితే; ఇలాంటి మార్గదర్శకుని, ఇలాంటి ఆచార్యుని, ఇలాంటి జాతీయ నిర్మాతను, ఇలాంటి యోధుని, ఇలాంటి విజ్ఞానఖనిని మనం

అని కూడ అనిపించినారు. మరికొందరు మండలిపోష కత్వము వదలుకొనెద మనినారు; కాని వీరభద్రరావు పంతులుగారు గాని, లక్ష్మణరావుపంతులుగారు గాని యేమియు జంకలేదు. లక్ష్మణరావుపంతులుగారు విమర్శనములకు, ఖండనములకు స్వాగత మిచ్చినారే; గాని అభిప్రాయములు మార్చుకోవలసిన దని వీరభద్రరావు గారిని ఒత్తిడిచేయలేదు. సలహాలు కూడా చెప్పలేదు. అసలు, లక్ష్మణరావుగారికి ఈచర్చలో భేదాభిప్రాయ మున్నట్లు గాని, లేనట్లు గాని యెక్కడను బయలుపడ లేదు. చిన్నె లయిన కనపడలేదు. మండలి సభ్యులలో తక్కినవారుగూడ ఈచర్చలవలన తమకు గలిగిన ఆర్థిక నష్టాలు సంతోషముతో భరించిరే గాని, వారు కూడా వీరభద్రరావుగారివిషయమున ఏమియు అసంతృప్తిగాని, ప్రాతికూల్యము గాని కనబరచలేదు. వీరభద్రరావు గారితో తమకు గల స్నేహమును గాని, వారియెడల తమకు గల గౌరవభావమును గాని ఆసభ్యు లెవరును ఎంతమాత్రమును కలుషితములు చేసికొనలేదు. అయినను వీరభద్రరావుపంతులుగారు, స్వప్రమాణముగ తాము చేసిన నిర్ణయములు వదలుకొనలేకయు, తమ గ్రంథము ప్రకటించుటవలన ఉత్తమ వాఙ్మయము తయారు చేయు చున్న విజ్ఞానచంద్రికాగ్రంథమండలి కెట్టిదెబ్బయు తగుల కూడదనియు మూడవభాగము అన్యత్ర ప్రకటించినారు.

ఎన్నికష్టములు వచ్చినను, విఘ్నపరంపరలు సంభవించినను, నిర్భరదారిద్ర్యపీడ ననుభవించెడు స్థితిగతు లేర్పడినను, ధైర్యము విడువనొల్లక ధృత్యున్నతోత్సాహులై, స్వయంసహాయమునందును సర్వేశ్వరసంకల్పము నందును భారము వేసి, కృతకృత్యు లగువఱకూ నిద్ర పోవని ప్రజ్ఞానిధి వీరభద్రరావుగారు. పదవులకొఱకును, ప్రతిష్ఠకొఱకును, ప్రాకులాడక బ్రదుకనెంచిన నిరాడంబరజీవి వీరభద్రరావుగారు. ఒకరికి చేజాచి, యొకరి యాజ్ఞకు లోబడి స్వలాభసిద్ధికై, సిద్ధపడెడు సామాన్య మానవకోటిలో జేరని పురుషసింహులు వీరభద్ర రావుగారు.

ఆంధ్రదేశీయులు వీరభద్రరావుగా రొనర్చిన భాషా సేవకు, తమ కృతజ్ఞతాసూచన పూర్వకముగ, కర్నూలు జిల్లా నంద్యాలలో రాధాకృష్ణపండితుని యధ్యక్షతను, జరిగిన ఆంధ్రమహాసభలో, “ఆంధ్ర చరిత్ర చతురానన” బిరుద మొసగిరి. తరువాత రెండేండ్లక్రిందట చెన్నపురి ఆంధ్రపౌరులు వీరికి విసతిపత్రము సమర్పించి, వీరొనర్చిన భాషాసేవయు, దేశసేవయు నుగ్గడించిరి.

మదరాసు, ఆంధ్ర, విశ్వవిద్యాలయములలో పట్టపరీక్షాసిద్ధులకే గాని తదితరులకు ఉద్యోగపదవులందు తావు లేదు. కాని వీరభద్రరావుగారు వ్రాసిన, ‘తిక్కన సోమయాజి,’ ‘తిమ్మరుసుమంత్రి,’ ‘శ్రీనాథకవి,’ ‘అళియరామరాయ’ లాదిగ్రంథములు పట్టపరీక్షలకు పఠన గ్రంథములుగా మాత్రము నియమించుట కొంతవరకు గ్రుడ్డిలో మెల్లగా నున్నది. భారతిపత్రికాసంపాదకులు తమ సంపాదకీయవ్యాఖ్యలలో నొకపుడు, వీరభద్రరావుగారికిని, వేంకటశాస్త్రి (చెళ్లపిళ్ల) గారికిని విశ్వవిద్యాలయమువారు బిరుదముల నిచ్చి సత్కరించిన సమంజసముగ నుండు నని వ్రాసిరి; కాని వారి మాటలు వినువా రున్నట్లు కనబడలేదు.

వీరభద్రరావుగారు వృద్ధులైనను, ఆంధ్రసాహిత్య సేవ కింకను సంసిద్ధులై యున్నారు. ఈమహాపురుషునికి భగవంతు డాయురారోగ్యముల నిచ్చి వీరి పరిశోధన ఫలితముల నింకను ఆంధ్రదేశ మనుభవించు నట్లు చేయుటకు సర్వేశ్వరుని వేడుకొనుచున్నాను.

ఈశ్వరదత్తు

రెవ్యూ నిమిత్తం పుస్తకాలు పంపేవారు ఈసంగతి గుర్తించకోరుతాము

రెండు ప్రతులు వచ్చిన పుస్తకమే రెవ్యూ చెయ్యబడుతుంది. ఇతర్లచేతకూడా రెవ్యూ చేయిస్తాము. ఎలాంటి సందర్భంలోనూ పునర్విమర్శలు ప్రకటించము. ఇందుకు అంగీకరించలేనివారు పుస్తకాలు పంపవద్దు.

సంపాదకుడు

వెళ్లిన కొద్దీ రెట్టింపు వడ్లగింజలు

సుబ్రహ్మణ్యశాస్త్రి—సంపాదకుడు

"రాజద్వారే రాజగృహే సర్వదా దిగ్విజయోస్తు. వేదోక్తం పరిపూర్ణ మాం—"

"పో—పో. మళ్లీ యిక్కడికి వచ్చావూ? ఎవరోయ్ జవాన్లూ!"

"చిత్తం, మేమడ్డు పెడుతూనే వుండగా, జలగలాగ జారి లోపలికి వచ్చేస్తున్నారు బాబయ్యా"

"దివాన్జీవారి దర్శనానికి—"

"చాల్చాలు, అంగాస్త్రపు గుడ్డా నువ్వూ—చూస్తారేమోయ్!"

"రావయ్యా! మంచిబ్రాహ్మడివే........"

"నేను డబ్బుకోసం—"

"పూరుకో, పూరుకో. ఇంకా తెల్లపోయి చూస్తూ—వినపడదుటోయ్!"

"చిత్తం చిత్తం"

జవానులు వెనక్కి లాగుతూ వుండగా, ఆబ్రాహ్మడు, ముందుకి రావాలని గింజుకుంటూనే వున్నాడు.

సరిగా యీసమయానికి, దివాను, మసలందుమీద పూర్తిగా పద్దుకు కూచుని "ఏమిటా అల్లరి?" అన్నాడు.

"ఎవరో పిచ్చిబ్రాహ్మడు, ఏలినవారి దర్శనానికి—"

"ఒక రూపాయ యిచ్చి పంపెయ్యలేకపోయావుటయ్యా!"

"డబ్బక్కరలేదుటండి"

"మరేం కావాలిట?"

"చెప్పలేదండి"

"అడిగావా నువ్వు?"

"లే—ద్—ం—"

"............................"

"ఒక అంగాస్త్రపుగుడ్డ కట్టుకుని, మరో అంగాస్త్రపు గుడ్డ ...కుని—"

"అయితే?"

"పిచ్చివాడు మహాప్రభూ!"

"ఎదటికి రప్పించు"

"చిత్తం—చిత్తం"

...క్షణంలో, ఆబ్రాహ్మడు, తాణేదారుకేసి కొరకొర ...గా, దివాన్జీయెదటికి వచ్చి చేతులు జోడించుకు నుంచున్నాడు.

"ఎవరయ్యా నువ్వు?"

"మా యింటిపేరు తంగిరాలవారు. నాపేరు శంకరప్పండి"

"ఏమిటి పని?"

"మహారాజులుంగారి దర్శనం చేద్దామని వచ్చానండి"

"ఏమిటీ?......ఈవేషంతోటే?"

"చిత్తం—చిత్తం. ఒక విద్యలో నేను చక్రవర్తిని. విద్యలకు అక్కరలేదండి"

"ఏవిద్యలో నీచక్రవర్తిత్వం?"

"చదరంగంలో నండి"

"............................"

"తమకి ఆశ్చర్యం అక్కరలేదు. బ్రాహ్మలే కాదు, వెలమలు, తురకలు, చివరికి క్షత్రియులు—ఎవరూ—ఎక్కడా నా ఆట కట్టగలిగినవారు లేకపోయారండి"

"అబ్బా!........అలాగేం?"

"ఆత్మస్తుతి మంచిది కాదు కానీ—ఒక్కొక్కచోట అది చాలా అవసరంగానే వుంటుందండి. పెద్దాపురం మహారాజులుంగారంటే చదరంగం ఆటలో నిధి అని దిగ్దంతులు ఘోషపెడుతూ వుండడంవల్ల ఒక్కమాటు—వొక్క ఆట—వారితో ఆడాలని—"

"సాధ్యమా?"

"ఏమీ?"

"ఇక చదరంగం ఆడకూడదని నిశ్చయించుకున్నారు ప్రభువు"

"ఎందేతో?"

"తగిన వుజ్జీ దొరక్క. చివరికి ఆట కట్టడం మాట దేవుడెరుగును, నాలుగెత్తు లేనా వెయ్యగలవాడు కనపడలేదు పృథవిలో"

"చిత్తం"

"కళ్లు తెరవనివాళ్లతో ఆటేమిటని నిరాశ చేసుకున్నారు మహారాజులుంగారు"

"నాతో ఆడి చూడకుండానే?"

"నువ్వేం ఆకాశంమీదనుంచి వూడిపడ్డావా యేమిటి?"

"ఇంకా సందేహమాండి?"

"అబ్బో!"

"తంగిరాల శంకరప్పతో చదరంగం ఆడి జయించగలవాడు ఈక్షణందాకా భూమిమీద పుట్టలేదండి"

"మహాబాగా కోస్తావే?"

"చిత్తం—చిత్తం. క... చేతిలో వున్నప్పుడు కొయ్యకపోవడం యెలా వస్తుంది మహాప్రభూ?........అయితే: మొండిపట్టు పట్టి, ఆటలో కూచుని వోడిపోతే, మహారాజులుంగారు, వచ్చినవాడి తల కొట్టించి కోటకొమ్ములకు కట్టించడానికి శపథం పట్టారని తెలుసు. తప్పకపోతే అందుకు సిద్ధమే అని నిశ్చయించుకునే వచ్చానండి"

"అంత సాహసం యేం? పెళ్లయిందా?"

"ఇంటావిడ కాపరం చేస్తూనే వుందండి"

"కలో గంజో తాగుతూ పెళ్ళామని, పిల్లలనీ—యేదో నలుగురితో బాటుగా వుండక యీపిచ్చివేషం యేమయ్యా నీకూ?"

"విద్యల్లో వుండే వ్యసనం అలాంటిది. అది అందరికీ అవగాహన కాదండి. విద్యాసక్తి వుంటే యిక తిండి అక్కరలేదు. నిద్ర అక్కరలేదు. గుడ్డకూడా—"

"పెళ్ళామా!"

"నిద్రాహారాలు లేకపోయాక యిక పెళ్ళాం యెందుకూ?... ....కాని ప్రాజ్ఞత రాకముందే నాకు పెళ్లయిపోయింది. ఇల్లాలు రావడమూ, చదరంగపు వ్యసనం హెచ్చిపోవడమూ వొక్కమాటే—"

"డబ్బు సంపాదించమని రమ్మని యింటావిడ తరిమిం దన్నమాట"

"అదీ వుంది. తమరు కొంతముట్టుకు బాగానే కనిపెట్టారు"

"ఇంకా యేమిటీ?"

"చిన్నతల్లా అలాగే వుంది ....ప్రతీరోజూ యెవడో వొకడు వస్తూ వుండడమూ, నాలుగో యెత్తు వెయ్యలేక తెల్లపోతూ వుండడమూ—ఇక్కడ. మహారాజులుంగారికీ, అక్కడ, నాకూ వొక్కలాగే—"

"ఏమిటీ అనుకుపోలికా?"

"చిత్తం—చిత్తం. సత్యం అన్నది వొకొక్కప్పుడు యిదుగుగానే వుంటుందండి"

"........................."

"అక్కడ యెలాంటివాళ్లూ వొక్క అంతస్థులోనే వుంటారండి......ఇంతకీ తగిన వ్యక్తి దొరక్క, యిక్కడ, మహారాజులుంగారికీ విసుగే వచ్చింది. అక్కడ, నాకూ విసుగే వచ్చింది. దీన్ని తమ రేమంటారూ"

"నీ ఆట చక్కగుంటయ్యా?"

"అమాటో మరోమాటో అనడానికి అసలు మహారాజులుంగారు.........తమరు, వారి దర్శనం చేయించడానికి చాలినవారు. తమ దర్శనానికి కారణం యిదీ"

"ఆలోచిస్తాములే.........వెళ్లు"

".........కట్టుకోడానికి గుడ్డ కూడా లేనివాణ్ని తమకు ప్రత్యక్షమే; కాని నాప్రజ్ఞ చూపించడం తప్ప మరేమీ కోరికలేదు. ఈవిషయంలో తమ కేమీ సందేహం అక్కరలేదు. ఓడిపోతే నాతల తీసుకోడానికి కూడా ఏమీ ఆక్షేపణ లేదండి"

"అదెలాగా తప్పదు"

"తెలుసుకోగలిగితే అదీ వొక గౌరవమే నండి"

"ఇంకేం?......పరిపూర్ణజ్ఞానం కలిగిం దన్నమాటే"

"చాలామంది పెద్దలు కూడా యిలాగే సెలవిచ్చా రండి"

"అయితే, యిక దయ చెయ్యి"

"......మళ్ళీ—"

"మేము కబురుచేస్తాములే"

"నాబదు—"

"కావాలంటే నీ దర్శనమే దొరక దంటావా యేమిటీ?"

"శంకరప్ప అంటే—"

"ఇక కష్టాలు......ఏయ్! జవాన్!"

"చిత్తం బాబయ్యా! నడవ్వయ్యా నడు"

జవానులు శంకరప్ప రెక్కలు పట్టుకున్నారు. శంకరప్ప దివాన్జీకేసి కోరచూపులు చూస్తూ వెళ్లిపోయాడు.

ఇదంతా అయిన తరవాత, ఠాణేదారు, గుమ్మంలోకి వెళ్లి, తానుదివాన్జీకి కనబడకుండా వుండేటట్టు చూసుకుని, శంకరప్పకేసి చూస్తూ మీసంమీద చెయ్యివేసుకున్నాడు.

౨

"ఏం జరిగింది నాయనా!" అంది పెద్దమ్మ. "వ్యవహారం యిదుగుతిరిగిం"దన్నాడు శంకరప్ప.

జరిగిం దంతా విని, పెద్దమ్మ, తనని దద్దమ్మకింద కట్టేసిం దని నిశ్చయించుకున్నా డతను"

"నిజానికి దురుసుమాటలే విడిచిపెట్టాను"

"ముందు మాట యేమాలోచించావూ?"

"మహారాజుతో వొక్క ఆటేనా ఆడాలి; కాని—"

"స్స్! ముందుమాట అడుగుతున్నాను"

"నాకర్థం కావడం లేదు"

"మరి దివాన్జీదగ్గర అంత దురుసుగా యెందుకు మాట్లాడావు"

"ఆ పెద్దమనిషి మొదటే పొరవలోకి దిగాడు. అదివరకే ఠాణేదారు, జవాన్లచేత గెంటించడం నన్ను రెచ్చగొట్టివుంది"

"దివాన్జీ కొంచెం గర్వ మున్నబుద్ధిమంతుడు. అయినా యీతాచేదాన్లు, తమ తాహతేమిటో, తను బతు కెలాంటిదో తెలిసి మసలుకోరు"

"........................"

"నీమాట అలా వుండనియ్యి. చదరంగం ఆడేవాడు దొరక్క మహారాజుకి మతిపోయివుంది"

"అంతవరకూ వచ్చిందీ?"

"ఆసంగతి దివాన్జీకి తెలుసు...............తల యిచ్చెయ్యవలసివచ్చినా సరే అని నువ్వు సిద్ధపడివచ్చినందుకు సంతోషించడానికి బదులు, దివాన్జీ, తెలివితక్కువ—"

"పూర్తిగానూ"

"అబ్బ!............చివరికి ఫలం?"

"నాప్రజ్ఞ—"

"దిబ్బా దిగుతుండడమూనూ, విద్వాంసుల మంటూ వచ్చేవాళ్ని చాలామందిని చూశాను; కాని అంతా యిలాగే, యింకెవ్వరూ లేక—"

"అసలే మతిపోయివున్నాను. పైగా—"

"అయితే మరి విను. దివాన్జీ తలవిరుసుతనంవల్ల, మహారాజుకి, తగినవాడితో ఆడే యోగం తప్పిపోయింది"

"అలా అన్నావా?"

"పిచికమీద బ్రహ్మాస్త్రం వేసేశా నని దివాన్జీ కులుకుతున్నాడు. కాని అతను చేసింది స్వామిద్రోహం"

"ఇంకా సందేహమా?.........కాని యీసంగతి మహారాజుకి తెలిస్తే బాగుండును"

"అది నీ చేవనుబట్టి వుంటుంది"

"అంటే?"

"ఇప్పటిదాకా రాజదర్శనంకోసం నువ్వు తిప్పలుపడ్డావు. ఇక నీదర్శనంకోసం రాజే తిప్పలుపడాలి"

"ఎప్పుడేనా అది అలా జరుగుతుందా?"

"చెప్పాను కానూ? అది నీ చేవనుబట్టి వుంటుంది"

"ఏమోర్రా పడమరా నాకేమీ తెలవడం లేదు. అంత యోగ్యమే వస్తే ఆటలో రాజుని కియ్యక్కా మనిపించడం తప్ప నావల్ల మరే కాదు. కనక నీళ్ళముంచినా నాలముంచినా— పెద్దమ్మా! నీకొడుకు ననూకో........."

"బ్రతింపెట్టనక్కరలేదు నాకు. ఇంత వెర్రిబాగులనాయనవు, ఆటంగంలో అంత ప్రజ్ఞ యెలా వచ్చిందోయి నీకూ?"

"ఈశ్వరానుగ్రహం.........కాని......చూశావూ? నాప్రజ్ఞ తా నీసలహామీద నిలిచివుంది"

"పెద్దాపురపుపట్నం అంతా యెప్పుడేనా చూశావూ?"

"నియిల్లూ, అత్తారి యిల్లూ. దివాణ్జి యిల్లూ తప్ప మరేమీ ఎరగను"

"అలా అయితే ముందు వినుపు లేకుండా పట్నం అంతా తిరుగు"

"ఎందుకు?"

"పెద్దమనిషి ననుకునే ప్రతీవాడి సావిట్లోనూ దశావతారీ ఆటో, ఏదో పెత్తులో జరుగుతూనే వుంటాయి"

"..............బోధపడుతోంది"

"చాలామంది వేశ్యలు కూడా ఆ ఆటల్లో నిధులున్నారు"

"...గుంది"

"నీకు పిలుపు అక్కర్లేదు. ఆటకి అడ్డపడు"

దారి దొరికింది. రెండు రోజుల్లో పట్నంలో వున్న ఆటగాళ్ళ నెక్కా కొక్కా మనిపిస్తాను"

"ఎందుకేం? నువ్వంతపని చెయ్యగలిగా వంటే ఆవార్త రాజుగారికి నాటుతుంది"

"శభాస్!........"

"వుండు. ఎక్కడికి వెడతావూ?"

"పట్నంలోకి"

"భోజనానికి వేళయింది. వొక్క క్షణం వోపిక పట్టు"

"...ందరలేదు. ఆకలికూడా మాయమయిపోయింది. ఒక్క... కొల్లమీద పడేటట్టు చేసుకుంటే కాని యిక నోటికి ముద్ద పోదు... క్షణం. ఎంతో సేపా?"

"............వెళ్ళిపోయాడు. ఎంత చాదస్తం మనిషి!...... ...నుగంలో కళ వుంది. ఓడిపోడు......"

3

ఎడాపెడా చూసుకుంటూ, శంకరప్ప, సందు మళ్ళేటప్పటికి ఒక అరుగుమీద యిద్దరు బ్రాహ్మలు చదరంగం ఆడుతూ వుండడం కనిపించింది. పక్కల్ని కూచుని యిద్దరికీ చెరో బ్రాహ్మడూ సలహాలు చెబుతున్నారు.

శంకరప్ప, అరుగెక్కి, పక్కని నుంచున్నాడు. అరగడియ దాటినా యెత్తు వెయ్యకుండా వారలాగే కూచోడం అతనికి విసుగెత్తించింది"

"ఏమండీ, యెత్తు వెయ్యరేం?"

"నీ కెందుకయ్యా మాగొడవా?"

"నాకూ కొంచెం తెలుసునండి యీఆట.........మీ రెందుకలా కూచున్నారో నాకర్థం కావడం లేదు"

"నాలుగ్గడియల పొద్దెక్కేటప్పటికి యీ స్థితికి వచ్చింది ఆట. కాయ కదిపా వంటే ఆట పైసలా. ఎత్తుతోచక నేను కూచున్నాను. నేనెత్తు వెయ్యకపోవడంవల్ల మావాడు కూచున్నాడు.

"ఇంతమంది—ఇంతసేపు—ఏమండీ యిందులో యేం వుంది!"

"చదరంగం అంటే యేమిటో నీకేమేనా తెలుసునా?"

"నాకే తెలుసును. తమవారికి తెలుగు లేదు"

"....................."

"మాటనక్కరలేదు. కావా లంటే పరీక్ష చేసుకోవచ్చు"

ఆబ్రాహ్మడికి శంకరప్ప ఆట చూడాలని సరదా పుట్టింది. దానిమీద "నీకిష్ట మేనా?" అని యెవరినో వొకటి రెండు ప్రశ్నలడిగి, "సంతోషం" అనిపించుకుని, "మరి కూచో వయ్యా" అని శంకరప్పని పిలిచి అతగాడు పక్కకి జరిగాడు.

"మీరు లేవనక్కర్లేదు. నేను చెప్పినట్టు యెత్తు వెయ్యండి"

"అయితే చెప్పు"

"ఎన్ని యెత్తుల్లో ఆట కట్టమంటారూ?"

"సారకాయలు నడుపుతున్నావే!"

"నరకడాని కంత సులభమైన వస్తువు మరేమీ లేదని తరవాత మీకే తెలుస్తుంది. ఎన్ని యెత్తులో మాట చెప్పండి"

"నువ్వే చెప్పు"

"ముందు నేనో యెత్తు వేస్తాను. తరవాత వారు వేస్తారు. మళ్ళీ నేను వేస్తాను. అంతే. దాంతో ఆట కట్టు"

"...............మరి కానియ్యి"

"అయితే ఈ శకటుని అగుర్రందగ్గిర వెయ్యండి"

"వేశాను"

"..............................."

"మాస్తా వేసురా?"

"ఆలోచించుకోనియ్యవోయ్! ఇదంతా నీప్రజ్ఞ అన్నట్టు యెగిరిపడుతున్నావేమిటి?"

"..............................."

"...............గుర్రా న్నిక్కడ వేశాను"

"ఆబంటుని కదిపి మీరు తోసిరా జనండీ"

"...............తోసిరాజురా"

"ఆటకట్టు" అని కూడా చెప్పండి"

"ఆటకట్టురా"

"..........................."

"..........................."

"ఏవూరు మహానుభావా మీదీ?"

"నన్ను చూస్తున్నారా? పొట్ట చేత్తో పుచ్చుకు వచ్చాను. అన్ని వూళ్ళూ నావే"

"మీ పేరు?"

"తంగిరాల శంకరప్ప"

"...............ఏమిరా, ఆట కట్టిం దని వొప్పుకుంటావా యెత్తు వేస్తావా?"

"...............చె—ప్తా.........ఈ గుర్రంతో యీబంటుని కొట్టేస్తే?"

"తెరచి రాజవుతుం దండి"

".........ఈ రాజు నిక్కడ వేశాను"

"శకటు యింటో వేశారండి"

"ఇది యిక్కడ వేస్తే?.........ఇది కొట్టేస్తే?......పో—నీ.........ఆటకట్టంది. ఒప్పుకున్నానండీ"

"అయ్యా! మీరొక ఆట వెయ్యండి, చూద్దాం"

"చిత్తం..............."

"..........................."

"ముందు మీరు కదుపుతారా నేను కదపనా?"

"మీరే కదపండి"

"చిత్తం..............."

"..........................."

"అలా వచ్చారా?.........చి—త్తం............అయ్యా మిమ్మల్ని నాలుగో యెత్తు వెయ్యనివ్వను"

"చూద్దాం, కానివ్వండి"

ఎదటి వృద్ధ మూడో యెత్తు వేశాటప్పటికి గడియ పట్టింది. నాలుగో యెత్తు పడలేదు. ఆట కట్టింది.

అందరూ తెల్లబోయారు.

"అయ్యా, ఈపూట మీరు మాయింటో భోజనం చెయ్యాలి. మరి తప్పదు"

"ఈపూటకి మాయింటికి వస్తారు. రాత్రి మీయింటికి వస్తారు లేరా"

"మహానుభావా! మీ రుభయులూ నన్ను క్షమించాలి. మీ అనుగ్రహానికి చాలా సంతోషం. ఎన్నెన్ని పూటలు మీయిళ్లలో భోజనం చెయ్యాలో, అప్పుడే అయిందా? ఇప్పటికి నన్ను విడిచి ... ...కాలం తగినాటి మనవి చేసుకుంటాను"

"మీబస యెక్కడా?"

"పెద్దమ్మ యింటో"

".........భోజనం చెయ్యగానే రాగలరా?"

"మాసెయ్య మంటే భోజనం కూడా మానెయ్యగలను"

"వద్దువద్దు. ఇంతట్లో మేము కూడా భోజనం చేసి వస్తాము. మిమ్మల్నొకచోటికి—అంటే వొక రాజుగారి యింటికి తీసుకువెడతాం. వారితో మీ రెత్తు వెయ్యగలిగితే—తరవాత మాట్లాడుకుందాం కాదూ?"

"తప్పకుండానూ"

ఎవరి దారిని వారు వెళ్ళిపోయారు. "ఇదీ పద్ధతి" అంటూ, పెద్దమ్మ శంకరప్పటికి పుష్టుగా భోజనం పెట్టింది.

౪

"ఇదిగో, భీమసేనరావుపంతులుగారే? ఎప్పుడు దయచేశారు వూళ్లోకి?"

"కాస్సేపు మాట్లాడకయ్యా శాస్త్రులూ! పంతులుగారు నాఆట కట్టెయ్యాలని దీక్ష పట్టారు"

"ఎప్పుడు వేశారండి యెత్తు?"

"నేను నిన్న పొద్దున్న వేశాను"

"అ—లా—గా?.........అయ్యా! పంతులుగారూ! కోపం వచ్చినా సరే, ముందు మీరు నామాట చిత్తగించాలి........"

"ఒక్క క్షణం మీరు కూడా చూస్తూ వూరుకోగూడదూ?"

"అలా కాదు. ఒకమాటు ఆటకట్టినా, వొకమాటు కట్టించుకున్నా రాజుగారితో యెత్తు వెయ్యగలవా రీవూళ్లో కల్లా మీరొక్కరే. కానీ—యిలా చూడండీ—ఈయన—తంగిరాల శంకరప్పగారు లెండి వీరి పేరు. ఒక్కమాటు వీరిని యెత్తు వెయ్యనివ్వండి. లేకపోతే వీరు చెప్పినట్టు మీరే వెయ్యండి"

"ఏవూరు వారిది?"

"చిత్తం. నా కేవూరూ లేదండి. చెట్టుమీది పక్షిని"

"పిట్టలు కూడా చదరంగం ఆడతాయా?"

"చిత్తం—చిత్తం! "ఆహార నిద్రాభయ మైథునాని—చి... చారూ? పిట్టలు మనుష్యులు చేసే పను లన్నీ చేస్తాయి; కాని ... వెయ్యడాని కింత సేపు వ్యర్థంగా గడిపెయ్యరండి"

"అలాగేం? ఏదీ, కాయ కదుపూ చూద్దాం......"

"నన్ను పరీక్ష చెయ్యాలంటే మీరు తప్పకుంటే ... తుందీ?"

"ఏంచెయ్య మంటావూ?"

"అలా కూచుని రాజుగారికి సలహాలు చెప్పండి"

"మరి కానియ్య............"

".........రాజు నిలా తప్పించా నండీ రాజుగారూ"

".........వేసి రాజు"

"........తోసిరాజండి"

ఇలా అంటూ శంకరప్ప బంటుని గెంటాడు. అది రాజు వేసిన ఎత్తుకు ఎదురుతిరిగి, పైగా, తోసిరాజుగా తయారయింది.

రాజు ఆశ్చర్యపడ్డాడు. భీమసేనరావు పంతులు తెల్లబోయాడు.

తరవాత, రాజు, బ్రాహ్మణయువకులు కొంతసేపు ఆట లాడారు. చివరి ఆట ముగిసే టప్పటికి రాత్రి భోజనాల వేళ అయింది. కాని వొక్క ఆటైనా రాజు గెలవలేక పోయాడు. పైగా శంకరప్ప వెంటవెంటనే యెత్తు వేస్తూరాగా, రాజు గడియ—రెండేసి గడియలాలోచిస్తే గాని—భీమసేనరావు కూడా సలహా చెబితే గాని యెత్తు వెయ్యలేకపోయేవాడు.

శంకరప్పా, బ్రాహ్మణయువకులూ వెళ్లిపోయాక పంతులు, రాజుతో కూడా గుమ్మందాకా వెళ్లి "ఇదంతా ప్రతిభ అనే అంటారా మీరూ?" అని అడిగాడు.

"కాకేమీ?"

"ఎన్నటికీ కాదు"

"ఏంచేతా?"

"అలాగా......ఉచ్ఛిష్టగణపతి వుపాసన వుంది ఆ బ్రాహ్మడికి"

"మీ రెలా కనిపెట్టారూ?"

"అంగాస్త్రం కట్టుకుని వున్నాడు చూశారా?"

"సింగినాదం కాదూ?...... మహారాజులుంగారి యెదట మనం యెలా వుంటామో ఆలోచించారా?"

పంతులు, పెట్లు దిగి, "మరి సెలవు" అన్నాడు.

౫

ఆరాత్రి వూరు మాటు మణిగేదాకా—పెద్దమ్మ విసుక్కునే దాకా ఆడి, బ్రాహ్మణయువకులు, ఎంతో కష్టంమీద వెళ్లిపోయి, మర్నాడు సూర్యోదయం అయీ అవడంతోటే తయారయినారు.

ముందు యువకులూ, తరవాత శంకరప్పా బయలుదేరారు. అనేక వీధులు దాటారు. అనేక సందులు తిరిగారు. ప్రతీవీధిలోనూ, ప్రతీసందులోనూ అనేకచోట్ల, చాలామంది చదరంగమో, పచ్చీసో ఆడుతూనే వున్నారు.

ఒకచోట వొక బుగ్గమీసాలరాజూ, వొక తురకతో కూచుని చదరంగం ఆడుతున్నాడు. ఒకచోట ఇద్దరు దేవాంగయువకులు చదరంగం ఎత్తులు చెప్పుకుంటున్నారు. మరోచోట ముగ్గురు తెలగ పిల్లలు దశావతారి ఆడుతున్నారు. కొన్నిచోట్ల కొందరు, లోపల కూచుని చదరంగం యెత్తులు వెయ్యడంలో వచ్చే తగవులూ, బయటికి వినపడుతున్నాయి.

ఆఖరికి వెళ్లి వారొక బ్రాహ్మడి యింట్లో ప్రవేశించారు. అప్పటికే ఆ బ్రాహ్మడు—అరవైయేళ్ళు దాటినవాడు, ఒక క్షత్రియ యువకుడితో చదరంగం ఆడుతున్నాడు. ఆట చాలా బిగువుమీద వుంది. ఇద్దరూ ప్రాణాలు పందెం వేసుకుంటున్నట్టు ఆడుతున్నారు. ముసలివాడి ఆట కొంచెం లొంగుబాటులో వుంది. యువకులూ, శంకరప్పా చూస్తూ వుంచున్నారు. వారిని వీరుగాని వీరిని వారుగాని పలకరించుకోలేదు.

అరగడియ గడిచాక శంకరప్ప యిక వోపిక పట్టలేకపోయాడు. అతనేదో అనాలని నోరు విప్పబోతూ వుండగా వృద్ధబ్రాహ్మడు అతి చికాకుతో వెనక్కి జేరబడి, "కృష్ణంరాజుగారూ! మీ యిష్టంవచ్చిన వారిని సాయంపుచ్చుకోవచ్చు. ఈపూట మీరు నాఆట కట్టగలిగితే—అసలు మీ రిప్పుడు చెక్కు చెయ్యగలిగితే నాగర్వపరిహారానికి మీ రేంశిక్ష వేసినా వొప్పుకుంటా" నంటూ మూతిబిగించుకున్నాడు.

వచ్చిన నలుగురు బ్రాహ్మణయువకులూ మంచి ఆటగాళ్లే అనీ, (శంకరప్ప నతగా డిదివరకెప్పుడూ చూడనేలేదు) అయినా వారు తన యెదట కూచోడానికే జంకుతారనీ యెరుగును. అంచేతనే యీగర్వం అతనికి.

దీనిమీద కృష్ణంరాజుకి చాలా పౌరుషం వచ్చింది; కాని ముసలాడు నిజంగా అసాధ్యుడు. సర్కారు మహారాజులుంగారితో చదరంగం ఆడే గ్రామస్థులు నలుగు రైదుగురిలోనూ అతనొకడు. పోనీ, వచ్చిన వారి సాయం పుచ్చుకుందా మంటే వారు తనతో ఆడలేనివారు.

అతని కేమీ తోచలేదు; కాని ముసలాడి ఆట జన్మానికొక్కమాటైనా కట్టాలి. ఇవాళ తప్పకుండా కట్టాలి.

ఏమీ పాలుపోలేదు. అతని కళ్లు అప్రయత్నంగా శంకరప్పమీదకి తిరిగాయి. ఏమను కనుకుంటూనే "ఏవూరుమీది?" అని అడిగాడు.

శంకరప్ప జవాబు చెప్పలేదు.

అప్పుడొక యువకు డందుకుని "వారి వూరూ పేరూ అడగవద్దు. వారి సలహాపుచ్చుకోండి. వారు తాతిగారిని మూడో యెత్తు వెయ్యనివ్వరు" అని చెప్పాడు.

అది విని ముసలాడు పెంకితనంగా చిరునవ్వు నవ్వాడు. రాజుకది మరింత పౌరుషం కలిగించింది.

యువకులు కూడా కొంచెం వురకొక్కారు.

"ఏమండీ, దయచేసి నాకు సలహా చెబుతారా!"

"చిత్తం—చిత్తం......మనవి చేస్తాను. తమరు కదలక్కర్లేదు......అలాగే కూచోండి............"

శంకరప్ప దూరంగా వెళ్లి కూచున్నాడు. అక్కడికి తేరిపార చూసినా బల్ల కనపడదు.

యువకుల కిదేమీ అర్థం కాలేదు. ముసలాడు కూడా బింకంగానే వున్నాడు; గాని అతనిక్కూడా యిదేమీ బోధపడలేదు.

రాజు కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"ఏం, అలా దూరంగా వెళ్లిపోయారేం?

"దగ్గిర కూచుని ఆడ్డానికి తాతగారి యెత్తులో యేమంత చాతుర్యం వుందీ? నేనిక్కడే కూచునే చెబుతాను, మీరు యెత్తు వెయ్యండి"

యువకులు, ముసలాడి తెంకితనానికి సరి అయిన జవాబని సంతోషించారు. "ఇదేదో ఉద్దండపిడుగులా వుంది" అని, రాజా, కొంచెం చిటపా తెచ్చుకున్నాడు.

ముసలాడు శంకరప్పకేసి యెర్రంగా చూశాడు.

"నూపెండీ, రాజాగారూ! మీరాజాకి అగ్నేయంగావున్న మీగుర్రాన్ని వారిరాజు ముందు వెయ్యండీ"

"………ముందు మనం రాజుని వెనక్కి తగ్గించా లండీ. లేకపోతే ఆట యింకా బిగిసిపోతుంది"

"ముందు గుర్రాన్ని అక్కడ వెయ్యండి చెబుతాను"

"………వేశాను"

"వారు యెత్తువేశాక చెప్పండి"

"………………"

"మనం గుర్రం తీసినచోట వారు తమ మంత్రిని వేశారు"

"సరె……చూడండీ, మీరాజాకి వెనక్కాల—వాయవ్యంగా వున్న శకటుని వారి మంత్రి కంటో పెట్టండి"

"పెట్టాను"

"తరవాత వారేం వేశారో చెప్పండి"

"…………… …"

"వారు మంత్రితో మన గుర్రాన్ని కొట్టేశారు"

"బాగుంది. మూపెండీ. యీమాటు. తీసిన గుర్రం వెనక్కాల వున్న శకటుని వారి మంత్రిమీదకి—తెలిసిందా?"

"వేశాను"

"వారేం వేశారో చెప్పండి"

"…………………"

"…………………"

"…………………"

"తాతగారు తమ మంత్రిని మన శకటుమీదకి తెచ్చారు"

"ముందు వారికి తెరచి రాజయింది. అది మాకులేనట్టుంది వారు"

ముసలాడు తెల్లపోయాడు. యువకులు "సెబాస్" అన్నారు. రాజా మీసంమీద చెయ్యి వేసుకున్నాడు.

ముసలాడు కంగారుపడ్డాడు. తప్పుకోడానికి అతని రాజాకి దారి లేదు. అడ్డు వెయ్యడానికి జంతువు—బంటుకూడా లేదు.

ముసలాడి ఆట కట్టింది. ఇంతే కాదు. నోరు కూడా కట్టింది.

కొంతసేపటికి పురెక్కి, ముసలాడు, శంకరప్పతో వొక ఆట వేశాడు. కాని యెత్తు వెయ్యలేకపోయాడు. చివరికి "కొట్టిరా" జనిపించుకుని "ఇక లేద్దాం. దేవతార్చనకి వేళ అయింది" అంటూ మాట వినిపించుకోకుండా యింట్లోకి చక్కాపోయాడు.

రాజా, శంకరప్పని పొగడుతూ యువకులతో కూడా తన యింటికి తీసుకువెళ్ళి "మీరు నన్ను దిద్దాలి" అని కోరాడు.

౭

యువకులికి నిద్ర లేదు. హారం లేదు. ఈ ప్రపంచధోరణే లేదు. వారికి, శంకరప్ప, ఉపాస్యదేవత అయిపోయాడు. అతణ్ణి పెద్దపెద్ద ఆటగాళ్ళదగ్గిరికి తీసుకువెళ్ళడమే వారికి జీవితపరమార్థం అయిపోయింది.

ఒక్క వారం గడిచింది. పెద్దాపురంలో పేరుపడ్డ ఆటగాళ్ళంతా శంకరప్పతో ఆడి చిత్తయిపోయారు.

ఇప్పుడు శంకరప్ప వీధిలోకి రావడం భయం. పదులు, ఇరవైలు, ముప్ఫయిలు, యాభైలు అతణ్ణి చుట్టుకుని—"ఒక్క ఆట వెయ్యండీ మేము చూస్తాము" "మాకు మెళుకువలు చెప్పండీ" "మీ రీవూళ్ళో వుండిపొండీ" "మీరో మాటు మహారాజులుంగారితో ఆడా లండీ" "మేము దివాన్జీవారికి మిమ్మల్ని పరిచయం చేస్తాం రండీ" ఇలాగ కోరసాగారు,

"తంగిరాల శంకరప్ప" ఇది పట్నం అంతటా రామనామంలా అయిపోయింది.

చూడనివారు "ఎందర్ని వోడించివచ్చాడో? ఎన్ని తోడాలు న్నాయో? ఎన్ని సింహతలాటం మురుగులున్నాయో? ఎన్ని వుంగరాలు దొరికాయో! ఎన్ని శాలువులు కొట్టేశాడో!" అనుకొంటూ, చూసి. తమ కళ్ళని తామే నమ్మలేకుండా వున్నారు.

అవేషం బాగా లేదని అనేకులు పట్టంచుల చాపులిచ్చవచ్చారు. ఉప్పాడ సన్న—జరీ—జామార్లివ్వబోయారు. తాపితాలు కొందరు సమర్పించబోయారు. కొందరు శాలువులు కప్పబోయారు; కాని, ఊహూ! శంకరప్ప వాటిని పుచ్చుకోలేదు. తాకలేదు. కన్నెత్తి చూడలేదు.

అనేకులు విందులకు పిలిచారు; కాని "ఇప్పుడు కాదు" ఇంతే శంకరప్ప సమాధానం.

"పెద్దమ్మకి చెల్లెలి కొడుకేమోరా" "మేనల్లుడేమోనం…" "ఎవరో చుట్టం అయివుంటాడయ్యా" ఇలాగ ప్రతిపాదనలు జరిగాయి. కాని ఎవరూ నిశ్చయించలేకపోయారు.

* * * * *

మళ్ళీ వొకవారం గడిచింది.

సామంతులు, సేనాధిపతులు, వుద్యోగస్థులు, సంపన్నులు, …నులు, కోరి తీసుకువెళ్ళి. శంకరప్పతో చదరంగం ఆడి. ఆటకట్టించుకునికూడా సంతోషిస్తున్నారు.

తాణేదారుకి ఇదంతా వుప్పెనగా తోచింది.

దివాన్జీ చెవులు చిల్లులుపడ్డాయి; గాని అతనిదేమీ యెరుగనట్లు ప్రవర్తించసాగాడు. అయితే "రాజాగారికి కబురుచేస్తే కొంపదీసి" అనే భయంమాత్రం కలక్కపోలే దతనికి.

* * * * *

మళ్ళీ యింకోవారం గడిచింది.

శంకరప్ప, బుగ్గమీసాలరాజుతో చదరంగం ఆడుతున్నాడు. సావడి అంతా ఫౌజుదారులతోటీ, సామంతులతోటీ, వుద్యోగులతోటీ, సంపన్నులతోటీ, ఆటగాళ్లతోటీ, కిటకిటలాడిపోతోంది. మూల్లో వున్న మొనగాళ్లంతా రాజుపక్కని కూచుని సలహాలు చెబుతున్నారు.

ఇద్దరు ముగ్గురు వేశ్యలు గోడవార నుంచుని పూటకి టికాణా లేని శంకరప్ప యెత్తులకి తెల్లపోతున్నారు.

అందరూ రాజదర్బారులో లాగ, ఎవరి స్థానంలో వారు కూచున్నారు. అందరూ, చూపులు మట్టుకు ముసుగా విడిచిపెడుతున్నారే గాని వొక్కరూ పెదవి కదపడం లేదు. ఒకరిమీద ఒకరు పడడం—ఒకర్ని వొకరు మోకాళ్లతో కుమ్మడం, గుసగుసలు, ...—ఏమీ లేవు. వాళ్ళందరూ మర్యాదలు కోరేవారే. అందరూ ఎదటివాడికి మర్యాద చేస్తే గాని తమ మర్యాద నిలవదని తెలిసినవారే. పైగా ప్రతిష్ఠాంశం అందరూ తమ చేతుల్లో వుంచేవారే.

రాజులే. ఇప్పటి ఆంధ్రుల కొయిగా వారు?

సరిగా యిలాంటి సమయంలో మన రాణీవారు వచ్చారు. ... అతను శంకరప్ప పక్కకి వెళ్ళి నుంచున్నాడు. ... సుఖులు నలుగురూ "ఏం?" అన్నట్టు పైకి చూడగా—శంక... చూడగా పెంకితనం కలిసిన వినయంతో—... కోడించుకొని, "దివాన్జీవారు దర్శనానికి రమ్మని ... సెలవిప్పించమన్నారు" అన్నాడు.

అనుభవపరులు కొందరు "ఇది రాజుగారి ఆహ్వానం" అను... మరికొందరు "దివాన్జీవారికూడా శంకరప్పగారి ...డా అని వుబలాటం కలిగింది కామోసు" అనుకున్నారు. ... కొందరు "దర్శనం యిప్పించమనక, దర్శనానికి ...ం యేమిటోయ్?" అనుకున్నారు.

...రికందరూ శంకరప్పకేసి చూశారు.

...కరప్పకి మొదట వొళ్లు మండిపోయింది; కాని అక్కడి ...జనుల సాన్నిధ్యం దాన్ని చల్లార్చివేసింది. అయినా, అతను, ... నవ్వు మనిపోయేటట్టు కొరకొర చూస్తూ "నేను రాను. ...సరం లేదు." అని పెంకితనంగా జవాబు చెప్పి మళ్లీ ఆటలో ...పోయాడు.

...వారు తెల్లపోయి వెళ్లిపోయాడు.

అందరూ వులిక్కిపడ్డారు. కొంతసేపటి కొక అధికారి "అలా ...?" అని అడగ్గా "దానికి చాలా కథ వుంది. ఒక్క ...లు వోపిక పట్టండి. జరిగిందంతా సావకాశంగా— ...గా మనవిచేసుకుంటాను. ఏమీ దాచను. చెప్పకుండా యి...చి యెవ్వరూ వెళ్ళరు" అని శంకరప్ప బదులు చెప్పాడు. ...కొందరుకూడా లాలించి అడిగారు కాని అతనేమీ జవాబు ...లేదు.

౨

ఆరాత్రి, యువకులు, శంకరప్పని తీసుకుని వేశ్యావీధికి బయలుదేరారు.

రంగసాని అని వొక చక్కని చుక్క. పేరు చెప్పడానికి వీలు లేని వొక క్షత్రియ యువకుడు ఆమె విటుడు. మహారాజా చదరంగం ఆడేటప్పుడు పరికరాలు సమకూర్చి సన్నిధిని వుండవలసిన నలుగురు వేశ్యలలో ఆమె వొకతె.

యువకులు సంగతి అంతా శంకరప్పకి ముందే చెప్పారు.

వీరు వెళ్లి వాకట్లో నుంచునేటప్పటికి గోడ అవతల కూచుని సానీ, సరసుడూ చదరంగం ఆడుతున్నారు. అప్పుడే "మీ ఆట కట్టిస్తానండీ" అని సాని చాలా పట్టుదలగా అంటోంది.

శంకరప్ప వూరుకోలేకపోయాడు.

"చిరంజీవి! నీకంత కష్టం దేనికమ్మా? ఏగడిలో యేమి కాయ వుందో చెబితే నేనిక్కడ్నుంచే సలహా చెబుతాను. నాలుగెత్తుల్లో నిన్ను గెలిపిస్తాను"

"మీరు అంగిరాల శంకరప్పగారా యేమిటండీ!"

"అవును"

సాని "ఏమండీ! లోపలికి రానిద్దామా?" అంది. కాని సరసుడు అంగీకరించలేదు. సాని "నేను వారి సలహా పుచ్చుకుంటా"నంది. సరసుడు అంగీకరించాడు.

ఆ తరుణంలో సాని ఆట యేస్థితిలో వుందో వివరంగా చెప్పింది.

శంకరప్ప, అక్కడే, అలాగే నుంచుని నాలుగు యెత్తులు చెప్పాడు. సరసుడి ఆట కట్టింది.

* * * * *

మర్నాడు పొద్దున్న శంకరప్ప, అప్పుడే స్నానం చేసి, ఆరవేసివున్న అంగవస్త్రం కట్టుకుంటూ వుండగా సేనాధిపతివచ్చి లోపలికి కబురు చేశాడు.

పెద్దమ్మ "కోటలో పాగా వేశా"వంది. ఇదంతా నీ చలవ" అంటూ శంకరప్ప ఆమె కాళ్ళకి మొక్కి వాకట్లోకి వచ్చాడు.

"తమరే కామోసు శంకరప్పగారు?"

"చిత్తం"

"మహారాజులుంగారు తమ దర్శనం కోరుతున్నారు"

"........................"

"తమరు ఈ గుర్రం యెక్కి కోటకి దయచెయ్యవలసిం దని నా ప్రార్థన"

"ఈ వేషంతోటే?"

"సెల వయితే—"

"నాతోపాటు నాకు తెలుసు. నాకున్న బట్టలివి. కష్టార్జితం తప్ప నేను వాడుకోను"

"తమ రాలాగే రావచ్చు. మహారాజులుంగారు తమకోసం యెదురుచూస్తున్నారు"

"జవానూ—రాణేదారులూ—దివాన్జీలూ—ఇంద సంటారుగదా యీ వేషంతో దేవిడీలో అడుగుపెట్టనిస్తారా?"

"అందమైనా తమకి అడుగులకి మడుగులొత్తగలారు"

వేషం చూసి గుర్రం వెంకితనం చూపించింది, కాని తేజస్సుకి ముగ్ధమయిపోయి శంకరప్ప యెడట పిల్లి అయిపోయింది.

*　*　*　*　*

ఇంద్రసభను తిరస్కరిస్తూ వున్న పెద్దాపుర రాజభవనంలో, దివాన్జీ దారి చూపుతూవుండగా పుంభావసరస్వతిలాగ ప్రకాశిస్తూ వున్న గోచిపాతరాయుడు ప్రవేశించాడు. వత్సవాయి తిమ్మజగపతి మహారాజా సాదరంగా స్వాగతం యిచ్చి ఉచితాసనం చూపించాడు

ఉపోద్ఘాతం సక్రమంగా ముగిసిపోయింది

చదరంగంకోసం ప్రత్యేకించబడ్డ గదిలో మహారాజా, శంకరప్పా యెత్తులు ప్రారంభించారు.

మహారాజా కిద్దరూ, శంకరప్ప కిద్దరూ వేశ్యలు వింజామరలు వీస్తూ, శంకరప్ప పోకడం క్రీగన్నులతో పరకాయిస్తున్నారు.

జాము న్నర పట్టింది. మహారాజా నింతసేపే అటకాయించి కూచోపెట్టలేరు అందుకే మహారాజా, అంతకంటే ముందు వేశ్యలూ ఆశ్చర్యపడుతూ వుండగా, శంకరప్ప చిరునవ్వుతో శకటుని నొక్కివేశా

ఆయిదుగా, మహారాజు రాణి కది గతిసిరోధం కలిగించివుంది.

మహారాజా మనసు చెదిరిపోయింది అంచేతకూడా అతని కెత్తు తోచలేదు

*　*　*　*　*

ఆది మొదలు.

ప్రతిరోజూ పొద్దుటిపూట వొకగడియా, మధ్యాహ్నం వొకగడియా మహారాజా, శంకరప్ప బల్లదగ్గిర కూచోడం ఎత్తుతోచక మహారాజా, చెసేది లేక శంకరప్ప వెళ్లిపోతూ వుండడం.

*　*　*　*　*

రోజులు గడిచాయి. వారాలు గడిచాయి మాసాలు కూడా ఆరు గడిచాయి.

మహారాజు నిద్రాహారాలు విడచిపెట్టేశాడు పెద్దాపురం అంతా ఆట్టుడికిన ట్టుడికిపోతోంది

పదవి తక్కువ కొలువులవాళ్లు కూడా తక్కువ కాగా రాణేదారు అప్పుడే ప్రకృతిలో పడిపోయాడు, కాని దివాన్జీ కూలిపోయాడు అతి సన్నిహితంగా చేది వైభవం కాదు అధికారమున్నా కాదు. యమచెర అంటే చాలదు చిత్రవధ అంటేకూడా హీనోక్తి అయిపోతుంది

*　*　*　*　*

ఏడోమాసం సగం గడిచింది మహారాజుకి. నిద్రాహారాలు మని రాచకార్యాలు అశ్రద్ధచేసే స్థితికూడా వచ్చింది

తాను, ఇంతటి ఆటగాణ్ణి అగౌరవపరిచి, కొంచెం—పల్చపల్చగా మందలింపులు తినివుండడం వల్ల ఈసందర్భంలో యేం చెబితే యేం మనసుకుంటో అని చెప్పలేక, చెప్పకుండా వుండలేక తుక్కుతుక్కయిపోతున్నాడు దివాన్జీ

*　*　*　*　*

అప్పుడే సూర్యోదయం అయింది. దేవిడీలో నగారా ఝూంఝూని మోగిపోతోంది. పాలలు శాగుచెయ్యడానికి బయట కట్టవెయ్యబడివున్న మదపుటేనుగులు ఘింకారాలతోటీ, పారశీకాశ్వాలు సకిలింపులతోటీ అన్నదాతలను ఆహ్వానిస్తున్నాయి

కోటలో చలిచీమలకు దగ్గర్నుంచీ ప్రబోధం కలిగింది.

సాముగరిడీలు చాలించి, మహారాజు అప్పుడే స్నానపుగదిలో ప్రవేశించాడు ఇద్దరు గుబేతలు నూనెజిడ్డు వదలడానికి సుగంధచూర్ణంతో నలుగుపెట్టారు ఒకతె కుంకుడుకాయల పులుసు పిసుకుతోంది మరొకతె నీళ్లు తోడుకుంటోంది ఇంకొకతె మధ్యమధ్య చెయ్యిపెట్టి నీళ్లపాళాలు చూస్తోంది వేరొకతె సువర్ణకలశం పట్టుకుని గంగాళం దగ్గిర నుంచుని వుంది.

సరిగా యీ సమయంలో మహారాజా, గుమ్మంలోవున్న యువతిని చూసి "ఏదీ జగ్గప్పని తీసుకురా" అని కొంచెం చురుగ్గ చెప్పాడు.

కారణం తెలవక పరిచారిక గింకా కంగారుపడుతూనే వుండగా జగ్గప్ప వచ్చి "చిత్తం మహాప్రభూ!" అంటూ చేతులు జోడించుకు నుంచుని "సుంమన్న పాళంగా శంకరప్పగారిని తీసుకురారా" అని మహారాజు చెప్పగా మళ్లీ "చిత్తం మహాప్రభూ" అంటూ వంగి దండాలు పెట్టి, గుర్రం యెక్కి అలంకరించబడ్డ మరో గుర్రాన్ని వెంటబెట్టుకుని వుడాయించాడు.

*　*　*　*　*

అప్పుడే స్నానసంధ్యాదులు ముగించుకుని అరవేసిన వస్త్రం కట్టుకుని యువకులతో మాట్లాడుతూ వున్నాడు శంకరప్ప.

"దండాలు బాబయ్యా!"

"శ్రీకృష్ణార్పణం.... ఏమిటోయ్ కబుర్లూ?"

"సుంమన్న పాళంగా తీసుకురమ్మని సెలవయింది బాబయ్యా"

శంకరప్పకి చిరునవ్వు వచ్చింది దాంతో అతను వపక్క తిప్పుకుని, కిందిక చూస్తూ వొక్కమాటు కిరకిర చేసి, "శంకరప్పగారు గుర్రం యెక్కి వెళ్లరుట, ఏనుగెక్కి తారట" అని మనవిచెయ్యి మహారాజులుంగారితోటి" అంటూ యెగరవేస్తూ చెప్పాడు.

జగ్గప్పక, అక్కడ మహారాజు ఆజ్ఞకీ అర్థం తెలవలేదు. ఇక్కడ శంకరప్ప జవాబుకీ అర్థం తెలవలేదు పైగా అతనికి మహారాజుతో పాటు శంకరప్ప కూడా తిరస్కరించడానికి వీల్లేనివాడ వున్నాడు.

జగ్గప్ప, శంకరప్పకోసం తెచ్చిన గుర్రాన్ని అక్కడ వుంచి గుర్రం యెక్కాడు. అంతే.

౮

ఉచితవేషంతో మహారాజు సభాభవనంలో పచారు చేస్తున్నాడు. ఈవేపునా ఆవేపునా నిలిచివున్న వేశ్యలు, ఎవరి దగ్గిరికి వచ్చినప్పుడు వారు, మహారాజుకి వింజామరలు వీస్తున్నారు.

దివాన్జి వొకపక్కగా నిలిచి భవిష్యత్తు తెలవక కిందామీదా పడుతున్నాడు. శంకరప్ప వస్తే గుర్రాన్ని పట్టుకోడానికి జగ్గప్ప, సైట సిద్ధంగా వున్నాడు. తానేదారు, "ఇటు ఇటు దేవా" అంటూ దారి చూపించడానికి శంకరప్పకోసం పెల్లదగ్గిర నుంచుని వున్నాడు.

నిముషం వొక మహాయుగంలా వుంది.

*   *   *   *   *

శంకరప్ప గుమ్మంలో అడుగుపెట్టాటప్పటికి మహారాజు అమాంతంగా వెళ్లి కౌగిలించుకున్నాడు.

కళ్లు తెరిచి చూశాటప్పటికి ఇద్దరూ, ఆకౌగిలింతలోనే, సింహాసనం మీదకూచుని వున్నారు.

మహారాజుకీ శంకరప్పకీ కూడా ప్రయత్నపూర్వకంగా కంఠాలు సవరించుకోవలసివచ్చింది.

"శంకరప్పగారూ"

"ఏం సెలవు జగత్ప్రభూ !"

"తమరు మాఆట కట్టేశారండీ"

"నా మీద కలిగిన అనుగ్రహంవల్ల తమరలా సెల విస్తున్నారు మహాప్రభూ ! ఏలినవారికి నా బాల్యచాపల్యం చూపించడానికి వచ్చానే గాని ఆట కట్టడానికి నేనెంతటివాణ్ణి మహారాజా ?"

"అలా కాదండీ. మేము వోడిపోయాము. ఈ విషయం ఆనం... —గర్వంతో మేము మనవి చేసుకుంటున్నాము"

"................................"

"చదరంగంలో, మిమ్మల్ని గెలవగలవాడు సభూలో సభవిష్యతి. ...తలో అపజయం పొందినందుకు కూడా మేము గర్వపడుతున్నాము"

"వత్సవాయివారి సౌజన్యానికి ఏలినవారి మాటలు గుర్తుగా వున్నాయి. పట్టుపట్టి ఇలాంటి జగత్ప్రభువుతో చదరంగం ఆడ— సిగ్గుపడుతున్నాను, నన్ను క్షమించవలసిందని నాప్రార్థన ...ప్రభూ !"

"ఇలాంటి ఆనందం మాకిదివరలో కలగలేదు. ఇక ముందున్నా ...దు. ఇందుకు గురుతుగా తమర్ని మేము సత్కరించవలని ... పెద్దాపురసంస్థానంలో వున్న యేదేనా సర తమకు దాఖలు ...ంటాము, సెల విప్పించండి"

"నాకు బహుమానమా జగత్ప్రభూ ! ఎత్తువెయ్యగలవాడు దొ... చదరంగం ఆడడానికి మొగంవాచిపోయి వచ్చాను. దేవేం... అధికరించే ఏలినవారితో ఆడాను. తృప్తి అయింది. నా ...న్మా సఫలం అయింది. నాకింకేమీ బహుమతీలు అక్కర ... జగత్ప్రభూ !"

"తమరు విద్యను విక్రయిస్తున్నారని కాదు మేము మనవి చేసేది. తమరు కళాకుశలురు. కళలను గౌరవించడం రాజుల ధర్మం. లేదతనం తమ ప్రజ్ఞ కేమీ అడ్డురాలేదు. ఇప్పుడు మేము చేసే బహుమానంవల్లనే తమరు సంతోషిస్తారనికాదు. విద్యాధులకు కళలమీద ప్రీతి కలగాలంటే, ప్రభువులు, కళాకుశలులను సత్కరించడం చాలా అవసరం. ఇప్పుడేనా మా అభిప్రాయం—"

"జగత్ప్రభువులతో వాదించడం అనుచితం. సిద్ధపడినా సెలవందుకు సమగ్రుణ్ణి కాను"

"తమ అభీష్టం—"

"నేను నిరుపేదను. నిరుపేదలకు కూడు, గుడ్డ—ఇంతకంటే మరేమీ అక్కర్లేదు. వీటిలో తాము ఒక్క అన్నం పెడితే చాలు నాకు."

"తమ కోరిక సెలవివ్వండి"

"నాకు కావలసింది అన్నం, నాయిష్టక్రీడ చదరంగం"

"చిత్తం"

"చదరంగానికి అరవై నాలుగు గదులు. మొదటిగదిలో వొక వడ్లగింజ, రెండోగదిలో దానికి రెట్టింపు, మూడోగదిలో దానికి రెట్టింపు. అనగా నాలుగు గింజలు. ఇలాగ గదులు వెళ్లిన కొద్దీ రెట్టింపుచేస్తూ వడ్లగింజలు దయచేస్తే నాకంతే చాలు మహాప్రభూ"

"చిత్తం. మనం మళ్లీ మధ్యాహ్నం కలుసుకుందాం"

"చిత్తం జగత్ప్రభూ"

ఇద్దరూ సింహాసనం దిగారు. "లెక్క కట్టించండి" అని దివాన్జితో చెప్పి మహారాజు వాసగృహానికి వెళ్లిపోయాడు. "మహానుభావా! దయచెయ్యండి" అంటూ తానేదారు, శంకరప్పని గుర్రందగ్గిరకు తీసుకు వెళ్లాడు.

౯

ఇక జాముపొద్దుంది.

సభాభవనం అంతా కిక్కిరిసిపోయివుంది.

ఉప్పాడ జరిబట్టలతోటీ, కాశ్మీరదేశపు సాలువులతోటీ, సింహతలాటపు ముసుగులతోటీ, మకరకుండలాలతోటీ, బంగారపు గొలుసుతోటీ, రవ్వల ఉంగరంతోటీ అలంకరించబడివున్న శంకరప్పని చెయ్యిపట్టుకు తీసుకువచ్చి, మహారాజు, సింహాసనం అలంకరించాడు. వెంటనే సభ్యులంతా జయధ్వనులు చేశారు.

అప్పుడు దివాన్జి, మహారాజా ఇంగితం కనిపెట్టి "వడ్లగింజలు లెక్కకట్టాను మహాప్రభూ! వారు కోరిన కోర్కె తీర్చాలంటే పెద్దాపురరాజ్యం చాలదు జగత్ప్రభూ!" అని చెప్పాడు. అది విని శంకరప్ప చిరునవ్వుతో మొగం వంచుకున్నాడు. మహారాజా నిర్విణ్ణుడయిపోయాడు.

దివాన్జి లెక్కకట్టిన కాగితం మహారాజు యెదట వుంచాడు. అది చూసి మహారాజు "శంకరప్పగారూ! ఈవిషయంలో కూడా మేము వోడిపోయాము" అన్నాడు.

అదివరకే వుజ్జాయింపుగా లెక్కకట్టి యీ విషయంలో కూడా శంకరప్ప చూపించిన చాతుర్యానికి చాలా ఆశ్చర్యపడుతూ వున్న సభ్యులు కొందరు మహారాజా నిరాడంబరతనూ, సత్యనిరతినీ చాలా శ్లాఘించారు.

కొంచెంసేపు తీవ్రాలోచన చేసి. మహారాజా "శంకరప్పగారూ! ఇంతవరకూ వచ్చినాయినారిలో యెవరూ మాట తప్పియెరుగరు. మేము పెద్దాపురరాజ్యం అంతా తమకి దాఖలు చేసుకుంటున్నాము" అన్నారు. ఇది విని సభ్యులలో చాలామంది చాలా కటకటపడ్డారు. దివాన్జీకూడా చాలా విచారించాడు. అప్పుడు ఇదంతా గ్రహిస్తూనే వున్న శంకరప్ప "జగత్ప్రభూ! ఏలినవారు ఇందాకా సెలవిచ్చింది వొకటీ. యిప్పుడు సెలవిస్తూవున్నది వొకటీనీ" అన్నాడు.

"ఎలాగా?"

"ఏలినవారు "పెద్దాపురరాజ్యంలో వున్న దేది కావలసినా నాకు దయచేయిస్తా మన్నారు; గాని పెద్దాపురరాజ్యమే దఖలు పరుస్తా మని సెలవివ్వలేదు"

"............................"

"కనక జగత్ప్రభువులవారు ఒక బ్రాహ్మడు నిర్విచారంగా జీవించడానికి తగినంత వృత్తి దయచేయిస్తే అదే నాకు మహా కోరువు"

శంకరప్ప మాటలు విని సభవారందరూ చాలా హర్షించారు. దివాన్జీ మొగంమీద మొదట సంతోషమూ తరవాత మళ్లీ సిగ్గూ అంకిత మయినాయి. తరవాత, కొంతసేపు ప్రశంసలూ, కొంతసేపు వినోదాలూ, కొంతసేపు ఆలోచనలూ జరిగాయి.

మరికొంతసేపు నృత్యవినోదాలున్నూ జరిగాయి.

చివరికి మహారాజా, "శంకరప్పగారూ! తమకు మేము సర్వ లక్షణసంపన్నమైన వొక అగ్రహారం సమర్పించు కుంటాము. తాము కోరినచోట, కోరిన గ్రామం స్వాధీనపరుస్తాము. అంకోలి కాదిపరివార మంతా యేర్పాటు చేస్తాము. తాము పెద్దాపురం లోనే వుండి యెప్పుడూ మాకు చదరంగవినోదం కలిగిస్తూ వుండవలసిం" దని కోరుతూ సభ చాలించాడు.

(ఈకథ జరిగిందే అని వింకిడి. కాం కల్పనా. రచనా మట్టుకు నావి. సుబ్రహ్మణ్యశాస్త్రి.)

మన తెలుగు వార్తా పత్రికలలో వాడే భాష

మారేపల్లి రామచంద్రశాస్త్రిగారు, కవితానమితి

వార్తా పత్రికలు ఎందుకు పుట్టినవి? తెలియని సంగతులు తెలిపి ప్రజలకు జ్ఞానము కలిగించుటకు కదా? అయితే, ఇప్పుడు మన వార్తాపత్రికల వల్ల ఆ పని సరిగా జరుగుతూ ఉన్నదా? ఏదో కొంత జరుగుచున్నప్పటికీ, సరిగా జరుగుతూ ఉన్నది—అని చెప్పడానికి వీలు లేదు. ఎందుచేత? పత్రికలలో వాడే భాష ప్రజలకు బాగా బోధపడితే కదా అందులో ఉన్న సంగతులు వారికి తెలియడానికి! అందువల్ల వారికి జ్ఞానము కలగడానికి! విందుకు పిల్చినవారు తినే పదార్థాలు ముందు పెట్టితే ఎవరైనా తింటారు; అరిగించుకుంటారు; అందువల్ల వారికి సత్తువ వస్తుంది. అంతేగాని విలువ గలవని చెప్పి, వెండి ముక్కలూ బంగారపుముక్కలూ రత్నాలూ వాటితో కలిపి తెచ్చి పెట్టితే ఎవరైనా నోట బెట్ట గలరా? అనవడి నోట బెట్టినా అవి కొఱుక బడుతవా? అందువల్ల కడుపు నిండుతుందా? సత్తువ వస్తుందా? ఏదీ లేదు. అందువల్ల వీలైన పదార్థాలు కూడాతినడానికి వీలు లేక విందుకు ఒక నమస్కారము చేయవలసివస్తుంది. కొంచెమిచ్చు తక్కువగ మన వార్తాపత్రికలలో వాడే భాష స్థితి ఆలాగే ఉన్నదనక తప్పదు.

పత్రికాధిపతులు- అనగా- పత్రికలలో ముఖ్య విషయములను గూర్చి ఎప్పుడూ వ్రాస్తూ ఉండేవారు- తాము స్వయముగా వ్రాసే భాష చదువుకొన్న వారికే ఒక్కొకప్పుడు ఇనుప గుగ్గిళ్ల లాగున ఉంటుందని చెప్పవలసి వచ్చేటప్పుడు తక్కినవారిమాట చెప్ప నవసరమే లేదు. పండితుల కొఱకే తాము వ్రాయడము లేదన్న సంగతి స్పష్టముగా తెలిసినప్పటికీ వారు ఆలాగు వ్రాయడానికి ఏదో కారణము ఉండాలె. ఒకటే కాదు; కారణాలు చాలా ఉన్నవి. తమ పాండిత్యము చూపెట్టవనే కోరిక ఒకటి; తమరిని పండితులు కారనుకొందురేమో అనే భయము ఒకటి; తాము వ్రాసేది పైకి గౌరవముగా కనపడవలెననే తలంపు ఒకటి; తరువాతి గ్రాంథికములో వ్రాసే అభ్యాస బలము ఒకటి; వ్రాసే విషయములను గూర్చి బాగా ఆలోచింపని లోపము ఒకటి; తమ అభిప్రాయములు మఱుగుగా ఉండవలెననే

...ల్పము ఒకటి. ఇంగ్లీషు ముక్కలు ఎక్కడా వాడుకలో లేని పదములలోనికి మార్చడము ఒకటి. ఇవి అన్నీ ...న్నీ కలిస్తే భాష బాగానో చాల వఱకో కొంత వఱకో బిఱ్ఱెక్కుతుంది. ప్రజలు వాడుకోని ముక్కలు మూలమూలలనుండి బయలు దేఱుతవి; విడిముక్కలే ...వు; చిన్న సమాసాలూ, పెద్ద సమాసాలూ, తర్జుమా సమాసాలూ పత్రికలలోని కెక్కుతవి; పేజీలు నింపుతవి. ...న్నీ అక్షర జ్ఞానము మాత్రము కలిగి చదువుకొనేవా ...రి త్రాళ్లు; వినేవారికి ఉఱుములు; వాడుకలో లేని ...లుగు ముక్కలకూ సంస్కృతపు ముక్కలకూ తోడు ...ష్లీషు ముక్కలు కూడా అక్కడక్కడ దొర్లుతూ ...టువి. ఇంతే కాదు. తెలుగు కాని తెలుగు మాటలు కూడా కొన్ని అవతరిస్తవి. ఇదంతా తెలుగు భాషే. ... వ్రాయగలవారమనుకొనేవారు అంటూ అందుకు ...ప్తి చెంది సంతోషిస్తూకూడా ఉన్నారేమో! ఏమో ...క్కటలేదు. అలా కాకపోతే తాము వ్రాసేమోస్తరు మా...కోగా? వాడుక భాషలో వ్రాయరా? అలాగు ...కోలేదు; ప్రజల భాషలో వ్రాయడములేదు. ..., తమ వ్రాతలు గొప్పగా చూచుకొని ఎప్పుడూ ...రూ, అప్పుడప్పుడు వ్రాసేవారిలో చాలామంది ...— వాడుక భాషలో వ్రాసేవారు కొందఱున్నారు ...ందఱూ అని చెప్పవలసిన దురవస్థ దైవానుగ్ర ...వల్ల తప్పినది—సంతోషిస్తూ ఉన్నారనే అనుకోవ ...తుంది. ఎవరు వ్రాసినది చూచుకొని వారు సం ...ంచరాదా? తప్పా? అనవచ్చును. తాము సంతో ...షముతోనే ఊరకుంటే ఎవరు తప్పగలరు? ... ఏమీ అనజాలరు? సంతోషింపనూ వచ్చును; ...తప్పూ కాదు. కాని, ప్రజలకోసమని ప్రచురించే ...లలో అది ఎక్కవలసిన అవసరము మాత్రము ...నొక్కి చెప్పక తప్పదు. ఎందు కెక్కకూడదు? ఎవరైనా తొందరపడి అడుగవచ్చును. ఈ ప్రశ్న ...వారు పైవారిని అడగడానికి బదులు తమరిని తామే ...సుకొంటే బాగా ఉంటుంది. అందు కొఱకే ఈ సం ...ఎత్తుకొని నాలుగు ముక్కలు వ్రాయవలసివచ్చినది.

పత్రికలు పెట్టి వాటిలో తమకు అవసరములని తోఁచిన విషయములను గుఱించి వ్రాసేవారూ, పైనుండి వ్రాసే వారూ,—"మేము ప్రజల మేలుకోసము వ్రాసేటప్పుడు పత్రికలలో మేము వ్రాసిన వ్రాత ఎక్కకూడదనడము తెలివి తక్కువ మాట కాదా?" అని కోపగించుకొని మరల అడుగుతారేమో! అయ్యలారా! తొందరపడకండి; కోపపడకండి. మీరు మంచి ఉద్దేశముతోనే వ్రాస్తూఉన్నారు. ఎంతో కష్టపడుతూ ఉన్నారు. అంతేకాదు; కొందఱు నష్టాలపాలుకూడా అవుతూ ఉన్నారు. అయితే మీరు పడే కష్టానికీ, మీరు పొందే నష్టానికీ తగినంత ఫలము కలుగుతూ ఉన్నదా? లేదనే నా నమ్మకము. మీ పత్రికలవల్ల తగినంత ఫలమే కలుగుతూ ఉంటే అవి అన్నీ కాకున్నా కొన్ని అయినా చదివి కొంచెమో గొప్పో సంతోషిస్తూ మేలు పొందుతూ ఎక్కడో మూల కూర్చుండే నాకు దీనిని గూర్చి కదపవలసిన అవసరమే లేకపోవును. అయితే "తగినంత ఫలమనగా ఏమిటి? అని మరల ప్రశ్న రావచ్చును. మఱేమిటి? "ప్రజలు సంతోషించడము; వారికి జ్ఞానము కలగడము; అందు వల్ల సుఖము పొందడము." మీరు కోరే ఫలము మాత్రము ఇది కాదా? అవును, ముమ్మాటికీ అవును. కాని, ఇప్పుడు మీ పత్రికల వల్ల కలుగవలసినంత సంతోషము గాని, జ్ఞానము లాభముగాని ప్రజకు కలుగుతూ ఉన్నదా? ఇదే ముఖ్యమైన ప్రశ్న. ఉన్న చిక్కంతా ఇక్కడే వచ్చినది. 'లేదు' అనే విచారిస్తూ అయినప్పటికీ పైవారు చెప్పక తప్పదు. మీరు ఒప్పుకోక తప్పదు. నిజముగా మీ పత్రికల వల్ల కలుగవలసినంత సంతోషమూ— జ్ఞానమూ— లాభమూ కలుగుతూ ఉంటే ఎక్కువ మంది ఆత్రుతపడి అవి ఎందుకు తెప్పించుకోరు? మీ చందాదారులసంఖ్య ఎందుకు తక్కువగా ఉంటుంది? మీలో కొందఱికి అత్తెసరవుతూ ఉన్నా కొందఱికి ఎందుకు నష్టమువస్తూ ఉన్నది? చెప్పండీ, ఏమి సమాధానము చెప్తారో చూస్తాను.

"మనవాళ్లు బీదవాళ్లు" అని చెప్తారా ఏమిటి? ఆ సంగతి నాకూ తెలుసును. కొంచెము తెలియడమే

కాదు. బాగా తెలుసును. సంతోషము కలుగుతుం దనుకొంటేను—లాభము కలుగుతుం దనుకొంటేను—ఏ బీదతనమూ అడ్డు రాదు. కల్లు—సారా—గంజాయి మొదలైన నిషావస్తువుల మీఁద గవర్నమెంటువారికి కోట్లకొలది వచ్చేటట్టుగా ఖర్చు పెట్టే మహాత్ములు ఎవరు? రానురాను హెచ్చుచేస్తూ ఉన్నప్పటికీ పుస్తో—పూసో—చెంబో—ముంతో—ఇల్లో—వాకిలో—భూమో—పుట్టో—అమ్మి ఒకప్పుడు జుల్మానాలతో కూడా బడి జీతాలు కట్టుతూ ఉన్న తెగువరలు ఎవరు? బీదవాళ్లయిన మనవాళ్లే. ఇష్టమైనదానికి డబ్బు ఎక్కడనుంచి అయినా వస్తుంది—కాఁబట్టి, ఈ సమాధానము సరి అయినదికాదు.

పోనియ్యండి. బీదతనము చేతనే మనవాళ్లు చాల మంది పత్రికలు తెప్పించుకోవడము లేదనుకొందాము. అయితే అందఱూ బీదవాళ్లుకారే, కొందఱైనా తెప్పించుకోఁగల వీలున్నవారు ఉన్నారే. అట్టి వారైనా ఆతురపడి తెప్పించుకొంటున్నారా? సంతోషించడానికి వీలున్నదా? అదీ లేదు. ఏ కారణముచేతనైతే నేమి తెప్పించుకోనివారి మాట మన కెందు కంటారా? సరే; వారిని వదలి వేశాము. స్వయముగా తెప్పించుకొనేవి కాని పైవారు తెప్పించేవి కాని చదువుకొనేవారైనా అందఱూ సంతోషిస్తూ ఉన్నారా? వారికి జ్ఞానము కలుగుతూ ఉన్నదా? లాభము కలుగుతూ ఉన్నదా? కొందఱు కొంతవఱకు సంతోషిస్తూ ఉన్నారనీ, కొందఱికి కొంతవఱకు జ్ఞానమూ లాభమూ కలుతూఉన్నవని చెప్పడానికి వీలున్నదిగాని చాలామందికి కలుగవలసినంత సంతోషమూ—జ్ఞానమూ—లాభమూ కలుగుతూ ఉన్నవని అనడానికి అవకాశములేదు.

కాఁబట్టి వార్తాపత్రికలు ఎందుకు పుట్టినవో గుర్తుంచుకొని, దానికి తగిన భాషే—తెనుఁగుతనమునకు ఎట్టిలోటూ కలుగకుండా—వ్రాస్తే, ఎంతో బాగా ఉంటుందనీ, అందువల్ల తెనుఁగువారికి—తెనుగునాటికీ ఎంతో మేలుకలుగుతుందనీ, తెనుఁగువార్తాపత్రికలలో వ్రాసేవారి కందరికీ మనవిచేస్తున్నాను.

ఆంధ్రవాచస్పత్యము

మా మిత్రులూ, ఉభయభాషా—సాహిత్యవిద్యాప్రవీణులూ అయిన శ్రీబులుసు వేంకటరమణయ్యగారి యీరచన కుపోద్ఘాతరూపంగా వొక విచిత్రకథ చెప్పవలసివుంది.

శ్రీకొట్ర శ్యామలకామశాస్త్రిగారి ఆంధ్రవాచస్పత్యం నేను మొదణ్ణుంచీ చూస్తూనే వున్నాను.

మా మిత్రులు శ్రీగన్నవరపు సుబ్బరామయ్య పంతులుగారూ, విద్వాన్ శ్రీ టి. ఆర్య్యగంపిళ్లెగారూ కలిసి దానిమీద విమర్శ రాసి పంపారు. అది యీపత్రికలోనే జూన్‌సంచికలో ప్రకటించబడ్డది.

జూన్ సంచిక ప్రకటించి వొకపనిమీద వెళ్లి మద్రాసులో వుండగా, శ్రీకాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు ఆవిమర్శకు జవాబు రాస్తున్నారని తెలిసింది.

తరవాత శ్యామలకామశాస్త్రిగారు మా ఆఫీసుకి వచ్చి ముందు ప్రబుద్ధాంధ్రకు చందాదారుగా చేరి, "నాఆంధ్రవాచస్పత్యంమీద మీరు ప్రకటించిన విమర్శకు ప్రతివిమర్శ తయారవుతోం"దనీ, "ఇంటికి వెళ్లగానే పంపుతా"ననీ, "అది నూటయాభై పేజీ లవుతుం"దనీ, "నెలకు నాలుగు పేజీలు మీఖర్చులమీదా, మరో నాలుగు పేజీలు మాఖర్చులమీదా ప్రకటిస్తూ దాన్ని పూర్తిచెయ్యవలసి"దనీ మా మానేజరుతో చెప్పి వెళ్లిపోయారు. ఇది జరిగిన కొద్ది రోజులకు మాపట్నంలోనే వకీలుగా వున్న శ్రీరావూరి చిట్టిసుబ్రహ్మణ్యంగారు ఆవ్యాసం రెండుభాగాలు తెచ్చి మా మానేజరుకిచ్చారు. తరవాత రెండురోజులకు మద్రాసునుంచి నేనింటికి వచ్చి జరిగిం దంతా విని. వ్యాసంలో ఒకటిరెండు పేజీలు చదవగా అది బ్రహ్మయ్యశాస్త్రిగారు రాసిందే అని స్థిరపడింది; కాని వ్యాసకర్తగా నూకల రామచంద్రశాస్త్రిగారి పేరు దానిమీద రాయబడి వుంది.

నేనింటికి వచ్చిన రెండురోజులకు చిట్టిసుబ్రహ్మణ్యంగారు వ్యాసంయొక్క మూడో భాగం తెచ్చి యిచ్చి, అడగ్గా, నేను, "అది కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు రాశారని మద్రాసులోనే తెలిసిం"దనీ, "జవాబు రాయవలసినవారు శ్యామలకామశాస్త్రిగారు కాని మరొకరు కా"రనీ, "పైగా, బ్రహ్మయ్యశాస్త్రిగారి రచన నూకల రామచంద్రశాస్త్రిగారి పేరితో రావడం అ..."మనీ, "మధ్యవర్తి జవాబు రాస్తే విమర్శకుల లోపాలతో ... గ్రంథకర్త లోపాలుకూడా చూపించాలి; గాని ఎలాగేనా ...

కర్తను సమర్థించడానికే ప్రయత్నిస్తూ పాక్షికంగా ప్రవర్తించడం తప్పనీ, చెబుతూ యిది "అలావుందా లేదా?" అని అడిగాను. దీనికి సుబ్రహ్మణ్యంగారు "రామచంద్రశాస్త్రిగారు గ్రంథకర్తగారిని సమర్థించడానికే ప్రయత్నించా" రని చెబుతూ "ప్రకటిస్తారా లేదా?" అని అడిగారు. అందుకు నేను "ఈస్థితిలో రామచంద్రశాస్త్రిగారి జవాబు ప్రకటించవలసిన బాధ్యత నాకు లే" దనీ "ఇంతే కాకుండా, జవాబుకి రెండుమూడు పేజీలకంటే యెక్కువ స్థలం అవసరం లే" దనీ "కాకపోతే, విమర్శ అరున్నర పేజీ లుంది కనక జవాబుకి కూడా అమాత్రం స్థలం యివ్వగల" ననీ, "అంతేగాని, మాటయాభై పేజీల జవాబు నేనే సందర్భంలోనూ కూడా ప్రకటించ" నని చెప్పాను.

ఇందు కంగీకరించక, చిట్టిసుబ్రహ్మణ్యంగారు, అమాడుభాగాలూ పుచ్చుకుని వెళ్లిపోయారు.

తరువాత అవ్యాసం "ప్రాథమికవిద్య" అనే పత్రికలో పడ్డది. ౪౨ పేజీలలో ముగిసేటట్టది కుదించబడింది. అయితే: వ్యాసకర్త పేరు "నూకల రామచంద్రశాస్త్రిగారు" అని కాక, "నూకల సూర్యనారాయణశాస్త్రిగారు" అని మార్చబడ్డది.

ఆంధ్రవాచస్పత్యం నిఘంటువు కాని, వొకమాటు చదివి బీరువా అడుగున పడేసివుంచవలసిన నవల కాదు. అది చాలా పెద్దది కాని, కొద్దిపాటిది కూడా కాదు. కాగా, దానివల్ల భాషకు, అపకారమైనా హెచ్చుగానే వుంటుంది, ఉపకారమైనా హెచ్చుగానే వుంటుంది. అలాంటి పుస్తకాలమీద విమర్శలు తప్పకుండా వస్తాయి. గ్రంథంలో సారం వుంటే తత్కర్త లేమీ తికమకలు పడనక్కరలేదు. సారమే లేకపోతే విమర్శల కెలాంటివారిచేత జవాబులు రాయించినా ప్రయోజనం కలగదు. అసలు, ఇతర్ల సాయం, విమర్శకు జవాబు రాయడంలో కాక, గ్రంథరచనలోనే పొందివుంటే శ్యామలకామశాస్త్రిగారు భాషకు మహోపకారం చేసినవారై వుందురు.

ఇంతకీ: అంత పెద్ద గ్రంథానికి కర్తలనిపించుకుంటూ వున్న శ్యామలకామశాస్త్రిగారు, జవాబు మరొకరిచేత రాయించి, దాని కర్తృత్వం మొదట వొకరికీ, తరవాత మరొకరికీ దఖలుపరచడంలో ఏమి ఔచిత్యం వుందో వారే సెలవివ్వాలి.

సుబ్రహ్మణ్యశాస్త్రి

౧౯౩౫ జూను నెల 'ప్రబుద్ధాంధ్ర' పత్రికలో ప్రకటింపబడిన 'ఆంధ్రభాషావాచస్పత్య' విమర్శనమును ప్రతిఘటించుచు, శ్రీ నూకల సూర్యనారాయణశాస్త్రిగారు జూలైనెల 'ప్రాథమికవిద్య' లో నొకవ్యాసమును ప్రకటించిరి. అందు వారొకచోట నన్నుగూర్చి "... శ్రీ భారతిలో బ్రహ్మశ్రీ బులుసు వెంకటరమణయ్యగారను పండితులు వాచస్పత్యముయొక్క మచ్చుపారటంగని వానిని బహువిధములం గొనియాడి యుండిరి.' అని వ్రాయుటచే నేను ఆనిఘంటువునుగూర్చి ఇపుడు కొంచెము వ్రాయవలసి వచ్చినది.

విమర్శనార్థము 'భారతి'కి బంపబడిన 'శ్రీ ఉభయభాషావాచస్పత్యము' [అప్పటికి నిఘంటువుపేరు అట్లేయున్నది.] యొక్క 'మచ్చుపదముల పాత్రము'ను తత్సంపాదకుల కోరికపయి నేనువ్రాసిన విమర్శనము ౧౯౩౪ సం. మేనెల భారతిలో ప్రకటింపబడినది. కాని యందు నేను పైనిఘంటువును ఏమియు పొగడలేదు. నేను ప్రశంసించినంతమాత్రమున లేనిగౌరవము నిఘంటువునకుం గలుగునది లేదు. పొగడనంతమాత్రమున ఉన్నగౌరవమూడునదియు లేదు కాని చాలకాలముక్రిందట ప్రకటింపబడిన నా విమర్శనము ఏరీతినున్నదో పాఠకులకు తెలుపుట నా విధి. కావున 'భారతి'లో ప్రకటింపబడిన నా విమర్శన లేశైకదేశమును ఇపుడు తిరిగి ప్రకటింపవలసి వచ్చుచున్నది. నేను వ్రాసినదిది—

"నిఘంటువునకు కర్తగారు పెట్టినపేరు 'ఉభయభాషావాచస్పత్యము'......ఇది 'సంస్కృతాంధ్ర ప్రతిపదార్థపర్యాయపదనిఘంటువు.' తత్సమములును, అచ్చతెనుగుపదములును [తద్భవము లచ్చతెనుగులలోం బడియుండు నేమో!] నిఘంటువున నున్నట్లు 'తొలిపలుకు'నం గలదు. తత్సమములైన పదపు, ఆపదము లాంధ్రపదములగునే గాని సంస్కృతపదములు కాంజాలవు. సంస్కృతప్రత్యయాంతములే సంస్కృతపదములు ఇది సంస్కృతభాషకు నిఘంటువుకాదు. ఇందలి 'సంజ్ఞావివరణపట్టిక'ను బట్టి 'సంస్కృతార్థమును సూచించు గురుతు'లో నిచ్చిన పదములు తత్సమములే కాని సంస్కృతపదములు కావు......ఇంకను, ఇందు ఆంగ్లము, అఱవము, కన్నడము, హిందూస్థాని మొదలగు భాషాంతరములందలి పదములుదహరింపబడియున్నవి. కావున నిఘంటు నామైకదేశమగు 'ఉభయభాషా' పదము, నిఘంటు విశేషణైకదేశమగు 'సంస్కృత' పదము సార్థకములు కాంజాలవని చెప్పవలసి వచ్చుచున్నది.

ఈ 'మచ్చుపదముల పాత్రము' పదిపుటల ప్రమాణముగలది. ఇందు అ, ఆ, ఈ, ఎ, క, న, ప, ల, వ, శ, హ కారములకు సంబంధించిన ౨౧ పదముల వివరణము కలదు. వానిలో 'అ'ను గూర్చి ౮ ౩/౪ పుటలు నిండినవి. తక్కిన ౧ ౧/౪ పుటలలోను తక్కిన ౨౦ పదములును సచిత్రముగ వివరింపబడినవి. 'పండితుల' 'అభిప్రాయము'ను గోరు 'నిఘంటుకర్త'లు అన్ని యక్షరములకును సంబంధించినపదములను తాము కల్పించికొనిన నియమములకు బద్ధములైన వానిని, ఏబది యఱువది పదములను, 'మచ్చు'న కిచ్చినచోం గొంత వఱకయిన 'పండితుల' 'అభిప్రాయము'ల నెఱుంగ సాధ్యమగును.

ఈ 'పాత్రము' లోపల 'సంస్కృత.' 'తెలుగు' 'పర్యాయపదము' లలోం జాలవఱకు సమాసపదములే కానవచ్చుచున్నవి. ఉ. వృషశత్రువు, పదివేసముల దిట్ట; పదివేసముల సామి. ఇట్టివి పర్యాయపదములుగ లెక్కించినచో నెన్నింటినైన పదముల నీయవచ్చును. వృషద్విషుండు, వృషద్విట్టు, వృషవైరి, వృషహంత, పదివేసములవాండు, పదివేసముల వేల్పు మొదలగునట్టివి సంఖ్యాతీతములు కలవు. అవి లేకుండుట నిఘంటువునకు లోపము కాదు. కావున

నీలగునంతవఱకు సమస్తపదముల సంగ్రహించి సాధములును, వ్యస్తములును అగువానినే నిఘంటువునం జేర్చుట లెస్స.

. . . .

ఇందు ముద్రణతప్పు లచ్చుటచ్చులుం గలవు. ఈ విషయమై 'ఈ ముద్రపదముల పాఠము నొక్కమారొక్క ముద్రాయంత్రముపై ముద్రింపవీలు కలుగనందున.....అచ్చుతప్పు లచ్చుటచ్చులున్నవి... ముద్రపదముల పాఠముయందలి చిల్లరతప్పులను సైరింపుడని పాఠకులను వేడుకొనుచున్నాను' అను నిఘంటుకర్త 'వేడికోలు' ననుసరింపవచ్చు; కాని యీ ముద్రపదముల పాఠమే సుందరముగ, నిర్దుష్టముగ, జనామోదకముగ నుండిన నునుముందు నిఘంటుప్రచారమునకు మిక్కిలి యనువు కలిగియుండెడిది.

ఏదియేమైనను శ్రీ శ్యామల కామశాస్త్రిగారి ప్రయత్నము గొప్పది. కష్టసాధ్యమైనది. విలువంగట్టరానిది. వారు అవసరములగు మార్పులొనరించి, నిఘంటువును సన్నగూర్చుకొనిన ఆంధ్రవాఙ్మయరమణి కొక యమూల్యాలంకారమును సమర్పించినవారగుదురు.

పై విమర్శనమును బట్టి నేను 'వాదసర్వస్వ'ముయొక్క ముద్రపారటలను గని వారిని "బహువిధములం గొనియాడి"యుండక పోవుటయేకాక, కొనియాడదగిన దేదియు లేదని తెలుపక మానను. శ్రీ శాస్త్రిగారు పయి విమర్శనమును గమనించక, ఎవరో చెప్పిన మాటలను విని నన్ను యథాప్రకారము వ్రాసిరి.

విమర్శనమున సూచింపబడిన సవరణలను బట్టి ఒక్క గ్రంథనామము మాత్రమే మార్చబడినది. నిఘంటువున సమస్తపదములే ఎక్కువయినవి. 'అహమ్' [పుట ౨౧౫.] మొదలగు సంస్కృతపదములు నిఘంటువున కెక్కినవి.

కొన్ని సంస్కృతపదము లింకను స్వేచ్ఛగ తత్సమీకరింపబడినవి. ౧. అధున— సం. అవ్య. ఇప్పుడు. చూ. సాంప్రతము. [పుట. ౧౯] ౨. అభితము. సం. వి. అ. దగ్గఱ. చూ. సమీపము. [పుట ౧౩౦.] సంస్కృతమునందలి అధునా, అభితః అను అవ్యయములు తత్సమపదములుగ మారినవి. పయిరీతి వింతపదము లింకను ఎన్నియేని కలవు.

అర్థవివరణమునకు రెండుదాహరణములు—

౧. అభిసారిక. సం. వి. అ. స్త్రీ. ౧. ముగ్ధయగు నాయిక; ౨. ప్రగల్భయగు నాయిక. ౩. మధ్యాప్రగల్భలలో రెండవది. [పుట ౯౭].

౨. అనాద్యవర్గము— సంస్కృతభాషలో లేనివి. [illegible], ఎ, ఒ, ఁ, ౘ, ౙ, ఱ. [పుట. ౯౪.]

పయిపదముల యర్థమే మాబోధపడకున్నది. ఇట్టివి వేనవేలు.

అలంకారపరిజ్ఞానమునకును, అన్వయపద్ధతికి నుదాహృతి.

అలంకారము [పుటలు ౧౭౨, ౧౭౧.] అను పదవివరణమున, అర్థాలంకారములలో అపహ్నవము, అప్రస్తుతప్రశంస, అర్థాంతరన్యాసము నొసంగబడి, తిరిగి 'శబ్దశేషాలంకారము'లలో, అపహ్నుతి, అప్రస్తుతప్రశంస, అప్రస్తుతప్రసంగము, అర్థాంతరన్యాసము నొసంగబడినవి. ఇది విచిత్రము. అర్థాలంకారములలో 'స్నేహక్షయ'మను నొక విచిత్రాలంకారము నొసంగబడినది. దాని క్రింది శ్లోకము చూడుము.

'పరిసంఖ్యా నిషిధ్యైక మేకస్మిన్ వస్తుయంత్రణమ్।
స్నేహక్షయః ప్రదీపేషు నస్వాంతేషు నతభ్రువామ్.''

ఇందు అలంకారనామమగు పరిసంఖ్యాపదము విడువబడి, ఉదాహరణాద్యపదమగు 'స్నేహక్షయము' ఒక యలంకారముగ గ్రహింపబడినది. అప్పుడుదాహరణసమన్వయ మెట్లో? పరిసంఖ్యాపదమున కర్థమేమో?

'అయోగసంబంధాతిశయోక్తి' అలంకార విశేషభేదము కాదు. అసంబంధాతిశయోక్తియను అతిశయోక్తిభేదమునకుం గలిగిన మారుపేరిది.

'యోగేఽప్యయోగో—సంబంధాతిశయోక్తిరిష్యతే' అను లక్షణమును సరిగ నెఱుంగకపోవుటచే ఇట్లు కల్పింపవలసివచ్చినది.

'అర్థాంతరము' ఒక అలంకార విశేషము కాదు.

విషయా సమగ్రత కుదాహృతి—

[పుట ౩౧౬] ఉదాత్తము—అత్యోపలక్షణ శ్లాఘ్య చరిత్ర వర్ణనము'' అని నిరూపింపబడినది. కాని యుదాత్తయొక్క విధమే కాదు. సమృద్ధ వస్తువర్ణనముకూడ నుదాత్తమగును.

ఇంక చిత్రములంగూర్చి యొకమాట. అదృష్టపూర్వములును, అశ్రుతపూర్వములును, విచిత్రములునగు వస్తువుల చిత్రములే నిఘంటువున కుపయుక్తములు. ఆంగ్లభాషా నిఘంటువు లట్టివానినే యనుసరించుచున్నవి. నిఘంటువు సచిత్రము గావింపదలంచుటకే కొన్ని చిత్రములు—ప్రాథమిక పాఠశాలయందలి విద్యార్థులు వ్రాసినట్లున్నవి కొన్ని ఈ 'వాదసర్వస్వము'న ముద్రింపబడినవి. అవి ఏనుగు, కొండ, చెట్టు, హస్తము, శంఖము, లక్ష్మి, అనాసపండు, అరటిపండ్లగెల మొదలగునవి. ఇట్టివానివలన నేమి ప్రయోజనము కలదని నిఘంటుకర్త యూహించిరో! ఇట్టివి పాఠకుల కదృష్టపూర్వములని వారి తలంపై యుండునా?

ఈ 'వాదసర్వస్వనిఘంటువు'ను ఇదివఱకే పలువురు విద్వాంసులు విమర్శించియున్నారు. వారి విమర్శనములును చాలవఱకు యుక్తియుక్తములుగ నున్నవి. కావున విశేషించి విమర్శించుట అనావశ్యకమని యెంచి దిఙ్మాత్రముగ వ్రాయవలసి వచ్చినది. విశేషించి వ్రాసిన గ్రంథము పెరుగును.

రమారమి యిరువదియేండ్ల నుండియు అపూర్వమగు కృషిచేసి శ్రీ శ్యామల కామశాస్త్రిగారు నిఘంటువును నిర్మించుచున్నారు. వాఙ్మయమునకు మేలుకలుగునను ఆశ ఆంధ్రహృదయమున మొలకెత్తినది. ముద్రిత నిఘంటు భాగములంబట్టి యా యాశ అడుగంటవలసి వచ్చుచున్నది.

తమ నిఘంటువు వాఙ్మయోపకారకము కావలెనని తలంచినచో నిఘంటుకర్తగారు పునః ప్రయత్నము నొనరించుటయే మేలు.

— బులుసు వేంకటరమణయ్య

తెలుగుపత్రికలకు చందాదార్లెంతమంది?

మల్లెల శ్రీరామమూర్తిగారు

తెనుగుదేశం విస్తీర్ణంలో చాలా పెద్దది. జనాభా రెండుకోట్లకు పైగా వుంది. హిందూదేశంలో తెలుగుభాష మూడవ స్థానం ఆక్రమించింది. ఇంతకంటె తక్కువ జనాభా గలిగిన మరాటీ, తమిళం, గుజరాతీ, కన్నడం, మొదలైన భాషల్లో చాలా దైనికపత్రికలున్నాయి. వారపత్రికలు, మాసపత్రికలు, పక్షపత్రికలు లెక్కకు మిక్కిలిగా వున్నాయి. ఆంధ్రభాషలో తెలుగుదే దైనికపత్రిక ఒకటి. అది బయలుదేరి ఇరవై ఏండ్లు దాటింది. అయినా యిప్పటికీ ఆపత్రిక స్వయంపోషకం కాలేక పోతోంది. నిజంగా ఇది ఆంధ్రులకు తీరని తలవంపు. ఇక తెలుగులో వారపత్రికలు చూచినా బహు తక్కువ. వారపత్రికలలో యిప్పటి వున్నవాట్లో కృష్ణాపత్రిక చిరకాలంకిందట పుట్టబడింది. ఆంధ్రవారపత్రిక, త్రిలిఙ్గ, సమదర్శిని, (...వార) ప్రజామిత్ర, పత్రికలు కృష్ణాపత్రిక తర్వాత పుట్టి నడుస్తూ ప్రచారంగల పత్రికలు. ఇంకా కొన్ని వారపత్రికలున్నా వాటికి ప్రాముఖ్యం తక్కువ. ఇక మాసపత్రికల్లో భారతి, గృహలక్ష్మి, ముఖ్యమైనవి. ఇటీవల యువకులు బయలుదేరి స్వతంత్రంగా మాసపత్రికలు స్థాపించి నడుపుతున్నారు. క్రమేణా మాసపత్రికల సంఖ్య పెరిగింది. వీటి యభివృద్ధినిబట్టి పత్రికలమీద ప్రజల కభిరుచి హెచ్చిందని గ్రహింపవచ్చు. మాస పక్ష పత్రికల్లో కూడా హాస్యపత్రికలే బాగా ఖర్చు అవుతున్నాయి. ఈ పత్రికల యభివృద్ధిని చూచి కొందరు తెలుగులో చాలా పత్రికలు బయలుదేరా యని సంతోషిస్తున్నారు. కొందరు యిన్ని పత్రికలెందుకని విసుక్కుంటున్నారు—ఈ పత్రికలవల్ల ప్రజలకేమైనా విజ్ఞానాభివృద్ధి కలుగుతుందా అనే విషయం చర్చించడానికి తావు కాదిది. నాలుగేండ్ల క్రితం యిన్ని పత్రికలు లేకపోవడం ఇప్పుడు ఏమూల చూచినా రకరకాల పత్రికలు కనబడడం—ఇందువల్ల చాలా వున్నా యని చెప్పుకుంటున్నారు. మనకంటె తక్కువ జనాభాగలిగిన యితరరాష్ట్రీయుల మాతృభాషాపత్రికల సంఖ్యలను, చందాదార్ల సంఖ్యలను బట్టి మన తెలుగుపత్రికల స్థితి చూస్తే మనం చాలా అడుగున వుంటాము. మరాఠీ చూడండి అరవభాషలో తెలుగుదే" ఆనందవికటన్" వారపత్రికకు ౫౦ అక్షరాలా యాభైరెండు వేలమంది చందాదార్లున్నారు. మన తెలుగుపత్రికల్లో ఏపత్రికకైనా సరే పట్టుమని పదివేలు—అయిదువేలమంది చందాదార్లు లేరు—పత్రికల బాగోగులు చందాదార్లను బట్టి, వాటి విక్రయాలమీదనే ఆధారపడి వుంటుంది. మన తెలుగుపత్రికలకు ఏపత్రికకు ఎంతమంది చందాదార్లో సరిగ్గా తెలియడంలేదు. తెలుగుభాష మాట్లాడేవారి సంఖ్య ౨౬౩౪౩౫౧౮. మరాఠీ మాట్లాడేవారి సంఖ్య. ౨౦౮౧౧౫౫౨. మనకంటె దాదాపు ఆరవైలక్షలు తక్కువ జనాభా కల్గిన అరవలు అరవపత్రికలు జయప్రదంగా నడుపుతూంటే, ఆంధ్రుల కున్న ఒక్క దైనికపత్రిక స్వయంకృషిమీద బ్రతకలేని స్థితిలోవుండడం మన ఆంధ్రులపత్రికా నిర్వహణలోపాన్ని తెలుపుతోంది. దీన్నిబట్టి మన ఆంధ్రులకు మాతృభాషపై నీరసము, అనాదరణ, హెచ్చని స్పష్టపడుతోంది. హిందీ అని చంకలు కొట్టుకుని జాతీయనాయకులూ, జీతాలు పుచ్చుకుని ప్రచారం చేస్తూన్న హిందీప్రచారకులూ, యీ విషయం బాగా గ్రహించాలి. ఈస్థితిలో ఆంధ్రుడు నేను ఆంధ్రుడనని మరోరాష్ట్రంవాడిదగ్గర—దివరకు అరవవారిదగ్గర నిలిచేటానికి తావుంటుందా యని ఆలోచించుకోవాలి. ఇక వారపత్రికల్లో కృష్ణాపత్రిక ప్రకటనలు జాస్తి వేయడంవల్ల నష్టపడకుండా కొంచెంగానో గొప్పగానో లాభం తీస్తున్న దని వాడుక. మిగతా పత్రికలు ఏదో సంఘాన్నో, వ్యక్తినో, పక్షాన్నో, ఆశ్రయించుకొని ఏదోవిధంగా నడుస్తున్నాయి గాని మంచి ఆర్థిక స్థితిలో లేవు. హాస్యపత్రికలన్నీ చిల్లరఅమ్మకాలతో కాలక్షేపం చేస్తున్నాయి. అంతేగాని చందాలవలన నడుస్తున్నా యని చెప్పగలిగే పత్రిక మనకు లేదు. స్వచ్ఛమైన తెలుగుమాగాణిలోనే బెజవాడ, గుంటూరు, బందరు, రాజమండ్రి వగైరా పట్టణాల్లో తెలుగుపత్రికలకంటె ఇంగ్లీషు పత్రికలు మూడురెట్లు దిగుమతి అవుతున్నాయి. కరువులో అధికమాసం అన్నట్లు ఇంగ్లీషుపత్రికల చలామణీ అలావుండగా జాతీయత్వం అనే ముసుగుతో బయలుదేరిన హిందీప్రచారం మూలంగా చాలా మంది తెలుగుపత్రికలైనా కొననివారు హిందీపత్రికలు కొంటున్నారు. తెలుగుసీమలో మాధురి మొదలైన హిందీపత్రికల కున్న చలామణీ తెలుగుపత్రికలకు లేదు. ఇది చాలా గర్హ్యము. రాష్ట్రాభిమానం గలిగిన ఏ రాష్ట్రీయుడూ యీపనిని విమర్శించకుండ నుండజాలడు. జాతీయాభిమానంకంటె ముందు రాష్ట్రాభిమానం స్థిరపరచుకోవాలి. రాష్ట్రాభిమానం లేని జాతీయాభిమానం ఆత్మహత్యతో సమానమే. కాంగ్రెస్‌వ్యవహారంలో యితరరాష్ట్రాలవారితో పాటు ఆంధ్రులు కూడా ప్రాణాలు పేరుప్రతిష్ఠలు గడించారు. కాని యితరరాష్ట్రాలవారి కున్న రాష్ట్రాభిమానం ఆంధ్రనాయకులకు చాలా తక్కువ. అంతేకాదు అసలే లేదు—ఒక్క చిన్నవిషయంలో యితరరాష్ట్రకాంగ్రెస్ నాయకుల రాష్ట్రాభిమానం గమనించవచ్చు. వంగదేశీయుల రాష్ట్రాభిమానం విషయం అందరికీ తెలిసిందే గనుక మరోరాష్ట్రం విషయం వ్రాస్తాను. గతసంవత్సరం బొంబాయిలో జరిగిన అఖిలభారతకాంగ్రెస్ మహాసభకు ఆంధ్రదేశం నుంచి కొందరు యువకులు కాలినడకతో వెళ్ళారు. బొంబాయిలో మహాసభాహ్వానసంఘాధ్యక్షులైన కె. యఫ్. నారిమెన్ గారిని దర్శించి కాంగ్రెస్ వాలంటీర్లుగా చేర్చుకోమని ప్రాధేయపడ్డారు. బొంబాయిరాష్ట్రం వారిని తప్ప మరోరాష్ట్రంవారిని వాలంటీర్లుగా చేర్చుకో వీలులేదని నారిమెన్‌గారు ఖండితంగా చెప్పారు. మనయువకులు ఆదరించే దిక్కులేక తెల్లమొఖాలతో యింటికివచ్చారు. దీన్నిబట్టి ఆంధ్రజాతీయనాయకులు, ఆంధ్రప్రజలు గమనించి

నేర్చుకోవాల్సింది ఏమిటి? ముందు రాష్ట్రాభిమానం. తర్వాతనే జాతీయత. ఆంధ్రులు ఆత్మపరీక్ష చేసుకొని సవరణలు చేసుకోవాలి. వర్తమానకాలంలో దేశానికి పత్రికలద్వారా జరిగే ప్రబోధం ప్రచారం మరోవిధంగా జరగడంలేదు. ఇతరరాష్ట్రాలవారి జనాభా, మాతృభాషాపత్రికలసంఖ్యలనుబట్టి, ఆంధ్రుల విషయం పరిశీలిస్తే ఇప్పుడు మనకున్న పత్రికల సంఖ్య బహుస్వల్పం. ఉజ్వలమైన రూపంలో రాష్ట్రాభిమానం వెదజల్లుతూ యింకా ఎన్నో బయలుదేరాలి. మనకున్న ఒక ఆంధ్రదైనికపత్రికకూ నాలుగువేలమంది చందాదార్లని కొందరూ మూడువేలకే తక్కువని కొందరూ అనుకుంటున్నారు. మిగతా వారపత్రపత్రికల చందాదార్ల విషయంలో కూడా తిలోమాటగా వుంది. మన తెలుగుపత్రికల ఆర్థికస్థితిగతులు తెలియటానికి, పత్రికాప్రపంచంలో మన ఆంధ్రులు ఎంత వున్నతస్థితిలో వున్నారో గ్రహించటానికి మన ఆంధ్రుల మాతృభాషాభిమానం వెల్లడికాటానికి ఇప్పుడు నడుస్తూన్న తెలుగుపత్రికల విడుదలసంఖ్య, చందాదార్లసంఖ్యలు బయలుపడడం చాలా అవసరంగా కనుపడుతోంది. ఈసంఖ్యలు ప్రజలకు తెలియడంవల్ల పత్రికలస్థితి ప్రజలకు తెలుస్తుంది. అందువల్ల పత్రికలకు లాభమే గాని నష్టమేమాత్రమూ లేదు. పత్రికల పలుకుబడి, గౌరవం, వాటి విడుదలమీదనే ఆధారపడివుంటుంది. పాశ్చాత్యదేశాల్లో పత్రికలకు లక్షలమంది చందాదార్లని పత్రికల్లో చూస్తున్నాము. దాన్నిబట్టి వాటి పలుకుబడి తెలుస్తోంది. ఆనందవికటన్ పత్రికవారు ప్రకటనల్లో ౫౨ వేల సంచికలు ఖర్చుఅవుతున్నా యని బహిరంగంచేసుకుంటున్నారు. పత్రికల చందాదార్ల సంఖ్య విడుదల సంఖ్య వకరు నిర్ణయించేది కాదు. పత్రికాధిపతులు మనఃపూర్వకంగా ప్రకటిస్తేనే వాటి యథార్థం తెలుస్తుంది. కాబట్టి తెలుగుపత్రికాధిపతు లందరు తమ పత్రికల చందాదార్ల సంఖ్యలు పత్రికల్లో బహిరంగంగా ప్రజలకు తెలియచేస్తే తద్వారా పత్రికాభివృద్ధికి ప్రజలు తోడ్పడుతారు. ప్రస్తుతం పత్రికాపాఠకుల సంఖ్య చాలా పెరిగింది. క్రమేణా వృద్ధి అవుతోంది. పత్రికాధిపతుల ప్రోత్సాహంవల్లనే వాటి ప్రచారం కూడా అధికమౌతుంది. కాబట్టి పత్రికాధిపతులు పై నా యభిప్రాయాలను గమనించి తమ పత్రికల విడుదలసంఖ్యలు ప్రకటిస్తారని ప్రార్థించుచున్నాను—ఇతరరాష్ట్రాలవారి మాతృభాషాపత్రికల సంఖ్య. చందాదారుల సంఖ్యలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూన్నాను. తెలిసినవారుంటే పత్రికలలో ప్రకటించాలని కోరుతూన్నాను—

కొన్ని శబ్దముల కథలు

సురవరం ప్రతాపరెడ్డిగారు బి.ఏ., బి.ఎల్

మా శ్రీపాదశాస్త్రిగారితో మాటలసందర్భమున నా పుస్తకములో వ్రాసికొనిన కొన్ని శబ్దముల చరిత్రను సూచ్చటించి యుంటిని. కాని వాని నింత త్వరగా ప్రకటించదలచియుండలేదు. మా శాస్త్రిగారు మాత్రము ఇప్పుడే కావలెనని పట్టుపట్టినారు. సంస్కృతిఫార్సీ భాషలకు పరస్పరసన్నిహితసంబంధ మెట్లు కలదో, ఈ రెంటికిని కించిద్భేద మెట్లేర్పడెనో, ఎన్నడేర్పడెనో ఇత్యాదివిషయముల నొక చిన్నగ్రంథముగా వ్రాయతలపెట్టియుంటిని.

అప్పుడు నేను సంగ్రహించియుంచిన ఫార్సీశబ్దములను గురించియు వ్రాయదలచియుంటిని— అదెన్నడో యేమోకాని యిప్పుడు మాత్రము నాకు తోచిన కొన్ని శబ్దములనిందు ప్రకటించుచున్నాను. నేను వ్రాసిన అభిప్రాయములు సరి గాకపోవచ్చును. విమర్శకులకు మార్గదర్శకముగ నైన నుండవచ్చు ననుఊహతో ప్రకటించుచున్నాను.

౧ ద్వార—ద్వి + అర రెండురెక్కలు కలది. ప్రాచీనమందు ఒంటిరెక్క తలుపులకన్న రెండురెక్కల తలుపులే విశేషమేమో.

౨ డప్పు—ఇది ఉత్తరసర్కారులలో విశేషము వాడుకలో కలదు. ఫార్సీలో దఫ్ అని కలదు. తప్పెట అను నర్థములో నుపయోగింతురు.

౩ హంవీరుడు—శూరుడను నర్థములో ప్రయుక్తము. తారాశశాంకవిజయమందు ప్రయోగించబడినది.

“దండిహంవీరతలగుండుగండ” అని శుకసప్తతిలో(పు.౧౨౮) కలదు. “రాజమాన్యహంవీరులు ధక్కిణీలు” అనియునొక చాటువు. హంవీరుడు రాజపుత్రస్థాన చిత్తూరురాజగు అర్సికుమారుడు. మహావీరుడగుటచే శూరపదపర్యాయ మయ్యెను.

౪ దేవానాంప్రియ—ఇది షష్ఠీతత్పురుష అలుక్సమాసము గానే మూర్ఖు డను నర్థములో వాడినారు. అమరసింహుడు త్రికాండశేషములో దీని యర్థము “భాగము” అని వ్రాసెను. భాగసమానుడు మూర్ఖుడు. మరియు భాగము యజ్ఞములందు దేవానాంప్రియమైనది. నిఘంటుకారులు మూర్ఖునికే యీపదము అలుక్సమాస [illegible] స్వరూపమందే వర్తించు ననిరి. దీనికి చారిత్రకకారణము [illegible] శాద్ధులు తమ మతమందు శ్రేష్ఠులైన వారిని “దేవానాంప్రియు” అని పిలుచుచుండిరి. అశోకచక్రవర్తి బిరుదులలో నిదొక[illegible] హిందువులు బౌద్ధులను హేళనము అవమానము చేయు నుద్దే[illegible] నీయలుక్సమాసమునకు మూర్ఖ నిర్వచనము చేసియుందురు.

౫ హజారము—దర్బారు అను నర్థములో వాడుదురు. [illegible] హజారీ నుండి వచ్చియుండును.

౬ హసాదు—“చిత్తము ఆజ్ఞ” అను నర్థము. హుకుం[illegible] దానినుండి రేమో.

౭ చొక్కా—అంగీ. ఫార్సీలోని “చోగా” నుండియే [illegible] నిస్సందేహము.

౮ కాగితము—ఫార్సీ—కాగజ్ నుండి

౯ బులాకీ—ముక్కుకొనను అలంకారముగా (?) వాడుకొను ఆభరణవిశేషము. ఫార్సీలో "బులాఖ్" ఈ ఆభరణమును ముసల్మానులే తెచ్చి ఈ దేశ స్త్రీల ముక్కుల కెక్కించినారేమో, ఆలోచించుడు.

౧౦ కండిల్—హైద్రాబాదులో ప్రయుక్తము. దీప మని యర్థము. ఇంగ్లీషు క్యాండిల్ Candle నుండి వచ్చిన దీవెలుగు.

౧౧ గడ్డినూనె—ఉత్తరసర్కారులలో నున్నదో లేదో కర్నూలులో నిజాంరాష్ట్రంలో కొన్ని భాగములలో కిరోసన్ నూనెకు పర్యాయపదముగా నున్నది. కిరోసిన్ నుండి గ్యాస్ కూడ వచ్చును కాన గ్యాసును ముసల్మానులు తిన్నగా ఘాస్‌నూనెనుగా జేసిరి. ఉర్దూలో ఘాస్ (ఘాసశబ్దమే) అనగా గడ్డి కావున కిరోసిన్ గడ్డినూనె అయినది.

౧౨ చీనాగొలుసు—ఇది సంబిసోవయోజకంటి పదము. ఇంగ్లీషు చైన్ (Chain) అనగా గొలుసు. అక్స్ ox ఎద్దు అన్న చనువు వలెనాయమె చైన్‌గొలుసు తుదకు చీనాగొలుసు, చీనాగొలుసు అయినది. (చీనాదేశమున కిప్పుకిప్పుడే గొలుసు సంబంధము కలుగుచున్నది.)

౧౩ సంబళి—ఒక శైవజాతి—తాంబూలశబ్దభవమని తెలుతును. పూర్వము ఒక్కొక్కజాతి కొక్కొక్కవృత్తి. సంబులకు పూలు రోజూ కొక పూలను దెచ్చి వర్తనగా తెచ్చియిచ్చుట ("సంబివానిచ్చిన గన్నేరు పూవులు" అని శుకసప్తతికారుడు) ఆటులే తింబళవానికి గ్రామములో తమలపాకుల నిచ్చుట.

౧౪ యోజన—ఈశబ్దము ఒక యూర దూర మగును, ఒకచోట నలుగు గుణను. కొందరు పదిమైళ్లందురు. కొందరు ఎనిమిది, మరి కొందరు ఆరు మైళ్ళు. యుజ్యతేతి యోజన. ఎద్దులను బండికి కట్టుటయని యర్థము. అనగా ఎద్దులబండి ఒక దినములో ఎంతదూరము పోగలదో అంతదూరము. అది ౫ మైళ్లనుండి ౧౦ మైళ్లు కావచ్చును. కాలమును బట్టి ఎద్దులను బట్టి యది నిర్ణయింపదగినది.

౧౫ సెమ్మె—దీపముపెట్టు స్తంభము అని యర్థము. ఫార్సీలో "షమా" అనగా దీపము (దీపస్తంభము కాదు) దానినుండియే మన సెమ్మె ఏర్పడినది.

౧౬ కాకపక్షము—గిర్దాలు. జుంపాలు. కాకిరెక్కలవలె ఉభయపార్శ్వములం దుండునవి. శ్రీరాములకు కాకపక్ష ముండెనని కవికి అభిప్రాయము.

౧౭ కవాట—పాణిని కాలములో మనదేశమందు తలుపులు లేవనియు నుండె నేమొ. కంతలను, పాటయతితిఃపగులగొట్టునది కనుక—కవాట మయ్యెను.

౧౮ కీసర—కీస అని కూడ నందురు. జేబు అని యర్థము. ఈ జేబుకూడ అన్యదేశ్యమే. (మన పూర్వులకు జేబులు లేకుండెనన్నమాట. మన మెప్పుడును పరులకై జీవించువారము కాన మనకు జేబు లెందుకు ?) కీసర్ అని ఫార్సీరూపమునుండి వచ్చినది.

౧౯ దుహిత—బిడ్డ అని యందరకు తెలిసినదే. ఈశబ్దార్థము రెండు విధములు, ఈఅర్థములో ప్రాచీనులయింటిబిడ్డ యొక్కస్థానము విశద మగును. దుహ్-ధాతువు. పితుకుట అను దానినుండి వచ్చిన దీపదము. పూర్వము ఇంటి యాడుపడుచు దినము ఆవులను బర్రెలను చూచుకొనుచుండె నని యూహ్యము. ద్వేహితా—రెండు కుటుంబములకు—పుట్టినయింటికి మెట్టినయింటికి—హితురాలు అగుటయు కావచ్చును.

౨౦ పునాస—వర్షకాలారంభమున విత్తునట్టి పంటయని అర్థము. పునర్వసుకార్తిలో సజ్జలు, కొర్రలు, మున్నగునవి వేయుదురు. ఈపునర్వసునుండియే పునాస పద ముద్భవించిన దని నాయూహ.

౨౧ అక్ష (మాల)—

శ్లో. అదక్షాంతార్ణయోగిత్వా దక్షమా లేతి కీర్తితా
తద్వర్ణసంఖ్యైర్మణిభి ర్జపమాలాం ప్రకల్పయేత్.

—శారదాతిలకము—

౨౨ ఏడుగడ—

క. గురుడును (౧) తల్లియు (౨) దండ్రియు (౩)
బురుషుడు (౪) విద్యయును (౫) దైవమును (౬) దాతయు (౭) నా
భారి కేడుగడయు దానై
హరి నను రక్షించుగాత ననవరతంబున్

—వాసిష్ఠము—

౨౩ హెగ్గడి—ద్వారపాలకుడు. బహుభార్యాయుక్తు లగు రాజులు నాటికి నేటికి తమ దేవిడీల వద్ద పురుషుల పహిరాను అంతగా పసందుచేయరు. నపుంసకులను అంతఃపురమువద్ద కావలి పెట్టుచుందురు. ఉర్దూలో హిజ్‌డా అను పదము యొక్క అపభ్రంశమీ హెగ్గడియే యుండును.

౨౪ చిలువ—చీలిన—వ—నోరుకలది—పాము.

౨౫ నలువ—నాల్గు—వ—మోములవాడు. ఇట్లే గట్టివ మున్నగునవి.

౨౬ కింపచ—దరిద్రుడు—ఈదిన మేమి వండుకుందునా అని చింతలు పిసికికొనువాడు.

౨౭ ముత్తైదువ—అయిదువన్నెలు కలది—మంగళసూత్రము, పసుపు, కుంకుమ, గాజులు, చెవ్వాకు—కడపటిది అరవల సొమ్ము. తెలుగు స్త్రీలకు మట్టియలు—(మెట్టెలు).

౨౮ హురుమంజి—హురుమంజ ముత్యములు. పర్షియాదేశపు సంధిని హురుముజ్ సంధి యందురు. (Gulf of Hurmuz పూర్వము మనదేశాని కీసముద్రభాగమునుండి తీసిన ముత్తెములు విశేషముగా వెగుమతి యగుచుండెను.

౨౯ నంగనాచి—ఈపేరుగలది ఏలేశ్వరోపాధ్యాయుల కూతురనియు నామె నొక కంసాలి తనకులము దాచి వివాహ మాడెననియు తదనంతర మామోసము తెలిసి యామె యాత్మహత్య చేసి

కొనెననియు అప్పటినుండియు "ఎంతటి సంగసాచివే" అనిన "ఎంతటి సాహసురాలవు" అను పొమెత యయ్యె ననియు కొందరందురు. హిందీలో నగ్నము (నంగా) గా ఆడునట్టి (నాచ్) స్త్రీల నృత్యమునకు నంగానాచ్ అందురు. నగ్ననృత్యము చేయు స్త్రీ సాహసికురాలు కాదా! అంతటి సిగ్గువిడిచిన దను నర్థము ప్రయుక్తమే కాని ఏలేశ్వరోపాధ్యాయుని కూతురు నకు మంచిపేరు దొరకక యంతటి సుందరనామము పెట్టియుండరు.

౩౦ మొజాలు—బర్గాను పాదరక్షలకే యీపే రుండెను. ఆదేశము నుండి దిగుమతి యగుచుండెను.

౩౧ దేవా—ద్వితీయో వరః. మరది వితంతు వైన వదినెను నియోగన్యాయముచే ద్వితీయవరు డైయుండెను. ఉర్దూ హిందీభాషలలో నీపదమే (దేవర్) అని నేటికిని మరదికి వాడుచున్నారు.

౩౨ దరువేసి—యోగి. ఫార్సీలో దర్వేష్, ఒక తెనుగు కవి (శృంగార అహల్యాసంక్రదన మేమో?) యీ పదమును ప్రయోగించినాడు.

౩౩ వర్గ—అధ్యాయము, భాగము, ప్రకరణమను నర్థము. ప్రాచీనకాలములో గ్రంథములు ఆకులపై వ్రాయుచుండిరి. ఫార్సీలో బర్గ అన ఆకు (బవయోరభేదః—వర్గ)

౩౪ నూక్త—(హోమము చేయునప్పు డుచ్చరించు) మంత్రము. ఫార్సీలో సొఖ్త్ అన కాల్చుట, వ్రేల్చుట అని యర్థము.

౩౫ పుస్తకము—ఫార్సీలో పొస్త్ అన చర్మము. బహుశః ప్రాచీనమందు గ్రంథములకు జింకచర్మములు మొన్నగునవి అట్టలుగా నుంచుచుండిరో లేక చర్మపు సంచులలో గ్రంథముల భద్రపరచుచుండిరో యని దీనివలన గ్రహింపవచ్చును.

౩౬ ద్విబిస్తా—బిస్తా రం రతుల తూకపు బంగారు నాణెము. (సూ. అపరిమాణ బిస్తాచితకం బళ్యేభ్యోనతద్ధితలుకి.) రెండుబిస్తలకు కొన్న బానిసస్త్రీ.

౩౭ పంచాళ్వా—అయిదు గుర్రము లిచ్చి కొన్నట్టి బానిసస్త్రీ. ఈరెండు పదములను బట్టి ప్రాచీనార్యులలో బానిసలను కొనుటయు, అట్టి వ్యాపారమందు బానిసల విలువయు తెల్లడియగుచున్నది.

౩౮ చండాల—సుప్రసిద్ధుడే! ఫార్సీలో నీమని జండాల్ అనిరి.

౩౯ దేవ అసుర—ఈపదముల యర్థము ఫార్సీలో అపసవ్యముగా నున్నది. దేవ్ అన భూతము లేక రాక్షసి అని, అహుర్ (ఫార్సీలో సకారమునకు హకార ముంచుదురు. ఉ॥ సప్త=హప్త, సింధు=హింధు) అనగా ఫార్సీమతమున మంచిదేవత. ఫార్సీలు, ఆర్యులును మొదట ఏకస్థులుగా నుండి సురాసుర పూజానుబంధు భేదాభిప్రాయులై వేరైన, నాటనుండి యీపరస్పరవిరుద్ధార్థములు ప్రారంభమై యుండును.

కళాస్వరూపం

కొడవటిగంటి కుటుంబరావుగారు

"కళ" అనే ముక్క చాలామందికి వినటానికి గాని వాడటానికి గాని అమితఅసహ్యం. దానికి తగినంత కారణం లేకపోలేదు. ఆ రెండక్షరాలచేతనూ నిర్దేశించబడే వస్తు వేదైతే ఉందో దాన్ని గురించి తమకు స్పష్టంగా తెలియకపోవటం ఒక కారణం; ఇక ఎన్నటికీ తెలియబోదనే గట్టినమ్మకం రెండో కారణం. ఆమాట ఉపయోగిస్తున్న కళావిదుల కైనా తమకన్న కళను గురించి అధికంగా తెలియదేమో ననే సంశయం మూడో కారణం. ఈజాతికి చెందినదే రెండక్షరాల మాట ఇంకొకటికూడా ఉంది—"ప్రేమ"

ఇటువంటి పదాలు వాడినప్పుడు ఎవరెవరికి కడుపులో తిప్పుతుందో వారందరికీ నాసానుభూతి తెలియచేస్తున్నాను. పుట్టిపెరిగిన ప్రతిపత్రిక చేతా ఉత్తమకళావిదు డని అభినందింపబడ్డ సావం నరసింహారావుగారివంటి వ్యక్తి ఒకటికి పదిసార్లు "కళోపాసనయే బ్రహ్మోపాసన" అని మాట్లాడటానికి అవకాశం చిక్కినచోటల్లా ఉపన్యాసం దంచేస్తుంటే, కళను భూతద్దంలోంచి చూపించినా గుర్తుపట్టలేనివాళ్ళూ, ఈకళ స్వరూప మేమిటో తెలుసుకుని కళాసేవ చేతా మనుకుంటున్నవాళ్ళూ బెదిరిపోవటం తప్ప జరగగలది ఏమైనా ఉందా? కళ అంటేనే తెలీకుండా ఉంటే బ్రహ్మ [illegible]?

నరసింహారావుగారిని కాని, వారికి మద్దతుగా ఉండుకున్న [illegible]త్రికాధిపతులను గాని చులకనచేసి మాట్లాడాలని ప్రయత్నించటం లేదు. ఈవిధమైన మంత్రాలతో మామిడికాయలు రాలవని మాత్రం మనవి చేస్తున్నాను. ఈధోరణిలో వెయ్యిసంవత్సరాలు ఉప[illegible]న్యసించినా జనసామాన్యానికి కళ ఎడంగా ఉండటమే కా[illegible] కొంతకాలానికి జనసామాన్యానికి తిక్కరేగి కళ అనే ముక్క ఉచ్చరించినవాడికి వాడి కళకూ గిద్దెడు నీళ్లు పుట్టకుండా కూడా పోవచ్చును. ఇది శ్రేయస్కరమైన విషయం కాదు. అసంభవం కాదు. ఊరూ పేరూ దాదిపెట్టి ఎవరిని గురించి అయినా మాట్లాడటం మొదలుపెడితే వినేవాడికి చిరాకువేస్తుంది త్వరలో. ఎ[illegible] ఎన్నడూ కనీ వినీ ఎరగని వస్తువును గురించి మాట్లాడదలచిన [illegible] ముందు చెయ్యవలసినపని దాన్ని విపులంగా వర్ణించటం. [illegible] చెయ్యకుండా ఉపన్యాసం అవస్తువును "గురించి" సాగిస్తే [illegible] లేచిపోతారు. ఉపన్యాసకుడు మరోమెట్టుపైకి వెళ్లి దాన్నిగు[illegible] తనకు ఉద్రేకం—ప్రేమ గానివ్వండి, భక్తి కానివ్వండి, భయమైనా నివ్వండి!—ఉన్నట్టు కూడా కనపడ్డాడా! శ్రీవాడికింక కష్టేసా[illegible]

అందనుమహాపట్టణం చూసివచ్చినవ్యక్తి ఆ అదృష్టం పట్టని [illegible] ఎదట సంభాషణలో అందును తన తమనమూమకొడు కన్నట్టు [illegible]

చవచ్చును కావాలంటే. అట్లాగే ఒక వ్యక్తి ఇతరవ్యక్తుల ఎదట తనకు కళతో బాల్యస్నేహం ఉన్నట్టు నటించవచ్చును. కాని ఆ స్నేహమే అందరూ చేసుకునేటట్టు చూడటం ధర్మం. ఇందులో అరిగిపొయ్యే దేమీ లేదు కనక. కళ ఒకరి సొత్తు కాదు కనక.

"కోతి" "మనిషి" మొదలైన పదాలు వాడినప్పుడు వినేవాళ్లలో ఏవిధమైన వికారం గాని పుడుతుం దనే భయం అవసరం ఉండదు. ఆపదాలు ఏవస్తువును నిర్దేశిస్తున్నవో స్పష్టంగా తెలిసిపోతుంది. ఎవడైనా తెలుసుకోలేనివా డుంటే అందరూ కలిసి వాడి తాళం పట్టించటమే కాక ఒక్కొక్కసారి ఆమనిషి శిక్షార్హుడు కూడా అవుతాడు. కనకటికి ఇట్లాగే మాఊరి కోక దొరగారు ...స్తే నలుగురు గడ్డాలూ మీసాలూ పెరిగినవాళ్లే "కోతిరోయ్!" అని దొరగారిమీద రాళ్లు రువ్వారట. ఇది కోతి—ఇది మనిషి అని తెలుసుకోలేనందుకు మాజిస్ట్రేటుగారు తలా కాస్త వదిలించారట. కనక జనసామాన్యానికి మనిషిని మనిషి అని పోల్చుకోవటం ఎంత సులభసాధ్యమో కళను—ఒక్క కళనే కాదు, ఇదిగో కళను కూడా—పోల్చుకోవటం అంత సుకరం కావాలి. అం... కూ ఎంతకళావిదుడు కాని కళను గురించి గొంతు చించుకో... అరణ్యరోదనమే. ఆ తరవాత కళోపాసన బ్రహ్మోపాసన ...దీ కాందీ కావలసినంత మంది నిర్ణయిస్తారు. ఇప్పటంటే ...లమూ నరసింహారావుగారి మాటే ఆధారంగా ఉంది.

...యితే ఒకటి ఉంది. ఒక వస్తువును ఎంతవర్ణించినా జరగని ...వస్తువును పదేపదే ప్రదర్శించటం వల్ల సులభంగా జరుగుతుంది. ...మేము కళాప్రదర్శనములు చెయ్యటం లేదా?" అని అడగ... . బాగానే ఉంది. మరి మీ కళాప్రదర్శనాలకూ మీరు ...గురించి చెప్పే దానికీ ఎక్కడా లంగ రందటం లేదు. ...ను చూపి "ఇది కుక్క. దీనికి అరుకాళ్ళూ, రెండుకొమ్ము... తొండమూ కలవు. దీని బరువు సుమారు అయిదువేల ...!" అన్నట్లుగా ఉంది మీ ఉపన్యాసం. మీకళాప్రదర్శ... బ్రహ్మకూ ఏవిధమైన బాంధవ్యమూ స్ఫురించటం లేదు.

...కళావిదులు ఇంకోధోరణిలో కూడా మాట్లాడతారు. ఎవ...మాయకుడు "మీకళాప్రదర్శనంలో కళ నేతిబీరకాయ ...య్యివతుగా ఉంది" అంటే, "మీకు రసగ్రహణపారీణత ...లేనట్టుంది. ఏంచెయ్యండి!" అని సమాధానం చెబుతారు. ...వంటి ఒక్క వాక్యంతో చాలా గుట్టు బట్టబయలౌతుంది. ...కి. ఈ మాట కళావిదుణ్ణి అని చెప్పుకుంటున్నవా డెవడై...టే అతడికి కళను గురించి ఏమీతెలీ దనీ, తెలుసుకునే ఓర...లేదనీ వెంటనే కనుక్కోవచ్చును!

సామాన్యానికి మీ కళను తెలుసుకుని ఆనందించే యోగ్యత ...? మీకళను తెలుసుకుని ఆనందించటానికి కొంత ట్రెయినింగు ...లా? అయితే మీరు కళ అనుకుంటున్నది, పాపం, కళ కాదు. ...ప్రకటన యొక్క ఉద్దేశం ఏమిటి? రసోత్పాదన ప్రేక్ష...మందు కలిగేటట్టు జరిగించే భావప్రకటన కళ అవుతుంది. నవరసాలలో ఏదో ఒకటి తీసుకుని దాన్ని ప్రకటించి—లేక ప్రకటించా మనుకుని—మేము చేసింది కళాప్రదర్శనమే అంటే లాభంలేదు. అది కళ కాదు. కళయొక్క ముఖ్యోద్దేశం ప్రేక్షకుడి యందు రసోత్పాదన కలిగించి అతడికి రసానుభవం ఇవ్వటం. రసానుభవం పొందటానికి ట్రెయినింగు అవసరం లేదు. పంచేంద్రియాలు సహజంగా పనిచేస్తున్నవా రంతా కళను ఆనందించటానికి అర్హులే.

కళను ఆనందించటం చేతకాని మనుష్యులను అసంభవం. అందులో మొదటివారు జాత్యంధులూ బధిరులూ మొదలైనవారు. వీరికి ముక్తి లేదు. రెండోరకంవారు జీవితపరిస్థితులవల్ల ఒకవిధమైన గుడ్డితనమూ చెవుడూ సంపాదించినవారు. బజారులో అడుగు పెట్టగానే "కళ్లులేవు, బాబయ్యా!" అంటూ బిచ్చగాడు సమీపిస్తాడు. వాడి గొంతులోనూ ఆకారంలోనూ కావలసినంత దైన్యం ఉంటుంది. కాని ఆదైన్యంచేత కలవరపడటానికి ఒప్పుకుంటే కొద్దిరోజుల్లోనే జీవితం దుర్భర మైపోతుంది. గుండె బద్దలయిపోతుంది. మానవుడు ఒకవిధంగా జీవించా లంటే గుండె రాయిచేసుకోవాలి. ఈ విధంగా మన హృదయాలు నిజమైన రసానుభవానికి దూర మవుతై. నిజానికి మనిషి ఇట్లా కావటం అట్టే శ్రేయస్కరం కాదు. జీవితంలో మనని మింగెయ్యా లని చూసే రసాలకు పెడమొహం పెట్టినవాడు హృదయం రాయికాకుండా ఉండా లంటే తప్పకుండా ఉత్తమజాతి కళను ఆనందించుతూ ఉండటం అలవాటు చేసుకోవాలి.

ఈ విధంగా నూటికి ఒకరిద్దరు పోగా మిగిలినవారిలో కూడా ఒకరికన్న ఒకరు అధికంగానూ తక్కువగానూ రసాలను ఆనందించగలిగి ఉండవచ్చును. ఒకరికన్న ఒకరు సున్నితంగా వినగలిగినట్టు చూడగలిగినట్టు కాని అంతా రసానుభవం పొందగలవారే.

అయితే మరి "మాకళాప్రకటనలోగల కళ మీరు అర్థంచేసుకోలేరు" అనటం ఎందుకు కలిగిం దంటే, నేనేసమాధానం చెబుతాను.

ఒక గాయకశిఖామణి పాడిపోతాడు. ఏనలుగురో ఆయనకు ఎదురుగా కూర్చుని "ఓహో!" అన్నారు. మిగినవాళ్లు గడ్డు పెట్టుకు చూసి ఇవతలికి వచ్చేశారు. ఈ ఆనందించలేనివారిలో ఏ ఒకడైనా "నీ ప్రదర్శనం అఘోరించినట్టున్నది" అంటే గాయకుడు మండిపడి "నీకు సంగీతాన్ని గురించి ఏంతెలుసు?" అంటాడు. "ఏం తెలియాలి?" అనటం తెలీక ఈ చరీ ఆనందించలేనివాడు ఆనాటినించీ సంగీతాన్ని బహిష్కరించుతాడు. దాన్ని ఆనందించగలిగినట్టు కనపడేవాళ్లను తన పరోక్షు లల్లే భావిస్తాడు. కొన్నాళ్లకా మనిషిని గురించి "వీడికి చెవిలేదు!" అంటాము. వాడికి చెవి ఉందో లేదో చూడాలంటే, వాకోర్మనియంమీద షడ్జప్రతిమధ్యమ స్వరాలు ఒక్కసారిగా మోగించి మేళవించి వినిపించండి. వాడు చెవులు మూసుకున్నంతకాలమూ వాడికి చెవి ఉన్నట్టే. ఇక చెవి లేని దెవరి కంటే సంగీతం పాడే ఆయనకూ, "ఓహో!" అనే వాళ్లకూనూ. వాళ్లకైనా చెవిలే దని కాదు. ఉన్న చెవి కొంకర పోయింది.

ఒక నటుడు, ఒక గాయకుడు, ఒక కవి "నీకు తెలీదు" అన్నప్పుడు వాళ్ల ఉద్దేశంలో లేనిది ఏమిటి? టెక్నిక్! ఎవడైనా రాగజ్ఞానమూ తాళజ్ఞానమూ ఇంకా ఏమేమి సంగీతశాస్త్రజ్ఞానం ఉండాలో అదంతా ఉన్నవాడు వచ్చి "మీకూడా ఇంత జ్ఞానముందా?" అని ఆశ్చర్యపడితే సంగీతసార్వభౌముడు సంతోషిస్తాడు! అట్లాగే ఒక బొమ్మను చూసి "ఓహో ఏమి స్ట్రోక్స్! ఏమి గ్రేడియేషన్! ఏమి కియరోస్కూరో!" అంటే ఆ బొమ్మను గీసిన పెద్దమనిషి చాలా పొంగిపోతాడు. ఒకవిధంగా ఈజాతిలో కవి ఒకడే తెలి. "ఆహా! మీ కవిత్వంలో ఏమి నాటకం! మీ శైలి ఏమి నయాగరా జలపాతం! మీ పదప్రయోగంలో ఏమి ధ్వని!" అంటే ఇప్పటికవి సంతోషించడు. "అవాఙ్మానసగోచరమైనటువంటిదన్నీ భావాతీతమైనటువంటిదన్నీ అయిన గూఢభావం మీ కవిత్వంలో ఉంది. మిస్టిసిజం మీ పద్యాల్లో శరీరం ధరించింది!" అంటే కవి సంతోషిస్తాడు.

ఈ పరిస్థితులలో కళకు ఏమాత్రం పరపతి ఉంటుందో, జనసామాన్యానికి కళ అనే ముక్క చెవిని పడితేనే ఏవగింపు ఎందుకు కలుగుతుందో బుద్ధిమంతులు సులభంగా గ్రహించగలుగుతారు.

కళ శాస్త్రం కాదు. కాని కళాప్రదర్శనంలో శాస్త్రం ఎంతవరకు ఉపకరిస్తుందంటే టెక్నిక్‌తో ఉపయోగం ఉన్నంతవరకు. కళాప్రదర్శనంలో టెక్నిక్ గోప్యంగా ఉండాలి. అది ఏమాత్రం ప్రేక్షకుడికి కంటబడినా రసాభాసం కాకతప్పదు. తొడమీద దబాయించి తాళంవేస్తూ పాడే పాటగాడూ, "నా బొమ్మ నేం చూస్తారు; దాన్ని గియ్యటంలో నేను చూపించిన చాతుర్యం చూడండి! అట్టా గియ్యటానికి నేను ఉపయోగించిన బ్రష్ చూడండి!" అనే చిత్రకారుడూ మొదలైన కళోపాసకులు నిజానికి టెక్నిక్ ఉపాసకులు. కళకు అంతుపట్టనివాడు టెక్నిక్ ఉపాసన చెయ్యక ఏంచేస్తాడు? బాబూరావు పెయింటరు స్టుడియోలో గుడ్డలతో కైలాసగిరి ఏర్పాటుచేశాడు. అది మన కళ్లకు కైలాసపర్వతం మాదిరిగా కనపడేటట్టు చెయ్యగలిగినతరవాత అతను "ముందునించి ఏం చూస్తారు? వెనక కట్టిన తాళ్లూ బద్దలూ చూడండి!" అంటాడా? ప్రాణంపోయినా వాటిని ఫిల్ములో కనపడనిస్తాడా? ఏ గాయకుడయినా నన్ను సంగీతంతో ఏడిపించగలిగితే నేను అతన్ని "ఏ స్వరప్రయోగాలవల్ల (లేక ఏవిధమైన టెక్నిక్ ఉపయోగించి) నన్ను ఏడిపించగలిగావు?" అని అడగను. శాస్త్రం అట్లా కాదు. ఎవరైనా కప్పు చెట్లలో జీవం ఉన్నదని నిరూపిస్తానని యంత్రాలూ అవీ తెచ్చి ఎక్స్పెరిమెంటు ఏర్పాటుచేస్తే, "ఏం చెయ్యబోతున్నావు? ఎట్లా నిరూపించబోతున్నావు?" అని అతిప్రశ్నలు వేస్తాను. ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయినా, "నీ నిరూపణ అశాస్త్రీయంగా ఉంది" అనటానికి నాకు అర్హత ఉంది; అతను చెప్పింది నాకు అర్థంకాకపోతే "నువ్వు అర్థం చేసుకోలేవు, వెళ్లు" అనటానికి అతనికి అధికారం ఉంది.

కాని కళావిదుడు "నా ప్రదర్శనంలో ఉన్న కళ నువ్వు తెలుసుకోలేవు" అనటానికి ఏమధికారం ఉందో నాకు బొత్తిగా బోధపడటంలేదు.

కళ అనేమాటే నిరర్థకంగా ఉపయోగించబడుతుంటే అంతకంటేకూడా అర్థం లేకుండా వాడబడుతున్నది "కళోపాసన" అనే మాట. "భూతదయ" "ధర్మబుద్ధి" అన్నట్టు. ప్రతివాడూ నాకు భూతదయ చాలా ఉంది అనటానికి వల్లపడదు. నీదయతో ప్రసక్తిలేని భూతాలున్నై. నీదయకు పాత్రములు కాని భూతాలున్నై! మానవత్వమూ, దేహబలమూ ఉన్నతమైన స్థితిలో ఉన్నవాడు ఆమాట దేశకాలపాత్ర లెరిగి వాడితే బాగుంటుంది. గుడ్డిదర్బారుగా ధర్మబుద్ధి చూపించబోతే ప్రమాదం జరగవచ్చును. కళోపాసన అంటే ఏజాతి కళయొక్క ఉపాసన? కళలో జాతులున్నై. మరి "ఆ" అని అంటూ గొంతుమీద కొట్టుకుని పిల్లలను భయపెట్టటం మొదలుగా పాషాణహృదయాలను సహితం లోకహితార్థం ద్రవింపచేయటం వరకూ అనేకములైన కళలు ఉన్నై. రతిక్రీడను వర్ణించి అవతలవాడికి కామోద్రేకం కలిగించవచ్చును. ముద్దుపళని రాసిన చెత్తరాతకు కూడా ఇటువంటి శక్తి ఉంది. ఒకడికి కామోద్రేకం కలిగించటం కాని మరోవిధంగా వాడి స్వార్థపత్వాన్ని రేపటం కాని మంచి కళయొక్క లక్షణం కాదు. మనిషియొక్క జీవయాత్రకు అనేకదారులున్నై. అందులో "ఈ దారిన వెళ్లితేనే నువ్వు మానవత్వాన్ని ముందుకు చేరవేసినవాడివవుతావు" అని మతం ఒక దారి చూపుతుంది. కళ ఎప్పుడైతే మనిషిని ఆ దారిలోనే ఉంచాలని చూస్తుందో అప్పుడది సత్కళ. అటువంటి కళ అందరిచేతా ఉపాసింపబడదగును. వేదాంతికి మంచేమిటి చెడేమిటి అనిపించవచ్చును. కాని ప్రతిక్షణమూ కొన్ని గ్రహించి కొన్ని విసర్జించుతూ జీవించేవాళ్లకు మంచిచెడ్డలు ఉండితీరాలి.

కళాస్వరూపం సామాన్యమానవుడికి దురూహ్యమైనది కాదు. కళను గ్రహించే శక్తి దాదాపు ప్రతివాడిలోనూ ఉంది. కళను తాము మాత్రమే గుర్తించగలిగినట్టూ ఎంతో సంస్కారం ఉంటేనే గాని అది సాధ్యంకానట్టూ నటించేవాళ్లు పచ్చి దొంగలు. [illegible] లోవుండి నాటకం చూడటం అలవాటైన వాడికి కొంతకాలానికి ప్రేక్షకులలో ఉండి నాటకం చూడటం నామోషీ అయినట్టు ఒకసారి టెక్నిక్ గురించి తెలుసుకోవటం మొదలుపెట్టినతరవాత కళను ఆనందించటం మీద గౌరవం తగ్గుతుంది. దేశమంతటా [illegible] వంటి ఆచారమే అయినతరవాత కళ అంటే ఏమిటో తెలియని [illegible] నాట్యకళోపాసకుడు కావటానికి సంవత్సరమూ, గానకళోపాసకుడు కావటానికి నాలుగేళ్లూ, చిత్రకళోపాసకుడు కావటానికి ఆరుపాఠాల పోస్టల్ కోర్సు (ఎంతకాలంపట్టినా సరే!) సాహిత్యకళోపాసకుడు కావటానికి ఒక సాహిత్యపత్రికలో ఒక వ్యాసం పడటానికి ఎంతకాలం పట్టితే అంతకాలం!

వ్యాఖ్యానములు

తల్లివొడినుంచి జారిపోయిన ఆంధ్రులు

"ఆంధ్రనాయకు లనేకులు, ఆంధ్రరాష్ట్రసమస్యనుండి తమ దృష్టిని మరల్చి, అఖిలభారతివిషయములయందు నిమగ్నులై యుండుటయే యీసమస్య వెనుకబడుటకు ముఖ్యకారణము"

లండను వెళ్లివచ్చిన తెనుగురాయబారులకు నాగేశ్వరరావుపంతులుగారు చేసిన విందు సందర్భంలో జరిగిన సభలో, రావుసాహేబు నానాల రామమూర్తిగారు ఇలా అన్నప్పుడు, వేమవరపు రామదాసుపంతులుగారు అంతఆవేశం పొందడంయెందుకో బోధపడడం లేదు.

నిజంగా, పంతులుగారు, ఈమాటకు సమాధానం చెప్పవలసిన బాధ్యత వహించడానికేమీ ఆస్కారం కనపడదు.

ఏమంటే! పంతులుగారు దేశభక్తులే. కాంగ్రెస్సంటే వారికి గౌరవభావం వుండడం కూడా నిజమే; కాని వారు కాంగ్రెస్సులో లీనమయిపోయినవారిలో చేరలేరు. కాంగ్రెస్సు మార్గంలో కూడా నైన—ఖద్దరు విషయంలో వారు పడ్డపాటేమీ లేదు. వారు లాటీదెబ్బలు తినలేదు. జెయిలుకి వెళ్లలేదు. జరిమానాలకు వొప్పలేదు. వకీలువృత్తి విడిచిపెట్టలేదు.

కాంగ్రెస్సుశిబిరంలో వారికి స్థానం లేనే లేదు.

ఇలాంటి అవస్థలకు పాల్పడినవారాసభలో అనేకులుండగా— అంతా చల్లచల్లగా వూరుకునే వుండగా, ఏదో మర్మాఘాతం తగిలినట్టు రామదాసు పంతులుగారొక్కరే అంత తీవ్రంగా మాట్లాడడంలో యేమీ ఔచిత్యం లేదు.

"శ్రీబొబ్బిలి రాజాగారిని, సర్. కూర్మారెడ్డినాయుడుగారిని ఆంధ్రరాయబారులనుగా మన మంపితిమి. తిరిగివచ్చి, స్వలాభాపేక్షితో తమిళులతో చేరి, వారే మనకు ప్రతికూలురైరి" అన్నారు రామదాసుపంతులుగారు. అయితే: జస్టిస్సుపక్షంవారిమీద రామదాసుపంతులుగారికీ, కాంగ్రెస్సాంధ్రులకూ ఎప్పుడైనా హృదయపూర్వకమైన సద్భావం వుందా? అసలు వారిమీద వీరికి విశ్వాసమెలా కలిగిందీ?

ఇన్నాళ్లదల్లా యేమిటంటే? బార్డోలీసత్యాగ్రహజయమే ప్రధానంగా భావించి, కాంగ్రెసాంధ్రులు, ఆంధ్రరాష్ట్రసమస్యను నిర్లక్ష్యం చేశారు. అధికారులలో తమకు పలుకుబడివుంది కనక; ఆంధ్రరాష్ట్రనిర్మాణం అత్యవసరం అని స్పష్టంగా తెలుసును కనక; లండనులో గట్టిగా కృషిచేయదగ్గ ప్రయత్నాలు సాగించి, ఇంతలో తమకు స్థానబలం కలిగించడానికి కాంగ్రెస్సువారు చేసే ప్రయత్నాలూ, ప్రజలు లేవనెత్తిన ప్రాతికూల్యమూ—వీటికి జంకి, జస్టిస్సాంధ్రులు కూడా ఆంధ్రరాష్ట్రసమస్యను జారవిడిచారు.

జరిగిందిదీ. ఇప్పటికి కూడా రంగస్థలంమీద వున్న నాటకం యిదీ.

పోనీ, తాము జస్టిస్సుపక్షంలో చేరలేరు కదా, కాంగ్రెస్సుకూడా దూరందూరంగానే వున్నారు కదా, రామదాసుపంతులుగారైనా ఈ విషయంలో ప్రజలకు ప్రబోధమూ, సర్కారులో ఆందోళనమూ ఎందుకు చేశారు కాదూ?

మొత్తానికి, ఈ రెండువర్గాలవారూ కూడా ఆంధ్రజాతిని కుంగదీశారు; గాని బలపరచలేరు. ఈ రెండువర్గాలవారూ కూడా తల్లివొడినుంచి జారిపోయారు; గాని ఆమె పాదాలు నమ్ముకుని వుండలేదు.

ఈ రెండుపక్షాలకూ అతీతులుగా వున్న రామదాసుపంతులుగారున్నూ అలాంటి పనే చేశారు. అలాంటి ఫలితమే పొందారు.

రామదాసుపంతులుగారు, జస్టిస్సాంధ్రులు "తమిళులతో చేరి వారే మనకు ప్రతికూలురై"రన్నారే! తమిళులతో చేరినా జస్టిస్సాంధ్రులు పక్షనాయకత్వం తమ ఆధీనంలోనే వుంచుకోడం నాగు రుగుదురా? కాంగ్రెస్సాంధ్రులు తమలో అసెంబ్లీలో మాట్లాడతగ్గవారు లేక, మన కాళ్లకింద గోతులు తవ్వీన—తవ్వుతూనే వున్న సత్యమూర్తిగారికి పట్టం కట్టడం గూడా నాయెరుగుదురా? ఇంతేకాకుండా, నేటివరకూ, కాంగ్రెస్సాంధ్రులకు, గాంధిగారి తరవాత రాజగోపాలాచారి సత్యమూర్తిగార్లే మహానాయకులుగా వుండడం కూడా వారు గమనిస్తున్నారా?

ఈ ముఖపిధానాలు మనకి ఉచ్చులు కాని మరేమీ కావు. ఈ పులుముడు మనకి మత్తుమందు కాని మరొకటి కాదు.

ఏది యేమైనా—ఎవరేమన్నా, అమాయికులయిన ఆంధ్రుల వోట్లతో పైకి వస్తూవున్న జస్టిస్సాంధ్రులూ, కాంగ్రెస్సాంధ్రులుకూడా ఆంధ్రజాతికి మోక్షం కలిగించరు. కలిగించలేరు.

మనకు మోక్షం కలగాలంటే—తక్కిన పరగణాలవారితో సమానంగా అభివృద్ధి పొందడానికి తగిన సౌకర్యాలు కలగాలంటే ఈరాజకీయపక్షాలవారిని దూరంగా వుంచి యువకులు నడుములు కట్టాలి.

ఆంధ్రరాష్ట్రాన్ని ప్రత్యేకించు సన్నివేశాలు బ్రిటిషుగవర్నమెంటులో పుష్కలంగానే వున్నాయని రాయబారులు శుభవార్త చెబుతున్నారు.

ఆంధ్రయువకులారా! ఆంధ్రమాత, అందివచ్చిన కొడుకులు చూపించిన నిర్లక్ష్యానికి గుండెలు పగిలి, మీకేసి దీనంగా చూస్తోంది.

ఇంకా లేవరూ?

ఆంధ్రులుగా నిలవబడండి. అంతే

మొన్నటి అయిదో తేదీని, కడపపట్నంలో, రెండో 'రాయలసీమమహాసభ' జరిగింది.

కోటిరెడ్డిగారూ, హరిసర్వోత్తమరావుగారూ, శ్రీసాధనపత్రికా, మరికొందరు ప్రముఖులూ ఈసభవిషయంలో తీవ్ర మైన వైముఖ్యం ప్రకటించారు. ఇది సక్రమ మైనది కాదనీ, వ్యక్తులకే గాని, సీమకు సంబంధించినది కానే కాదనీ స్పష్టంగా వెల్లడించారు.

అయినా కార్యనిర్వాహకులు సభ జరిపితీరారు.

చిత్తూరు జిల్లాకు చెందిన శ్రీ. టి. ఎన్. రామకృష్ణారెడ్డిగారు అధ్యక్షత వహించారు.

ముఖ్యంగా, ఆంధ్రజాతీయతకు భంగం కలిగించే తీర్మానాలు చెయ్యబడ్డాయి.

ఉత్తర సర్కారులమీద అపనమ్మకం పూర్తిగా చూపించబడ్డది.

ఆహ్వానసంఘాధ్యక్షుని మాటలూ, అధ్యక్షుని మాటలూ, తీర్మానాలూ ఉదహరిస్తూ చర్చలు సాగించడం నిరుపయోగ మైన పని.

ఇక వున్నదల్లా యేమి టంటే? ఆంధ్రవిశ్వవిద్యాలయం విషయంలో, సర్కారులవారు, రాయలసీమను నిర్మొగమాటంగా మోసపుచ్చారు. ఈ మల్లు రాయలసీమవారిని క్షణక్షణమూ, అడుగడుక్కీ కెలుకుతూనే వుంది.

సాహసించి, సర్కారుల ప్రముఖులు, రాయలసీమకు వెళ్ళి, వారిని సముదాయించకుండా మూలమూలల యిరకడానికిదే కారణం.

దెబ్బ తిన్న రాయలసీమవారు, సర్కారులవారిని ముద్దుపెట్టుకోరు. నిజమే. కాని, అరవలను నమ్ముకోడం వారికిన్ని ఆత్మహత్య.

ఎప్పటి కేనా, రాయలసీమకు సర్కారులూ, సర్కారులకు రాయలసీమా తప్ప మరి వేరే గతి లేదు.

కాదని ఎవ రేం ప్రగల్భాలు కొట్టినా, అవి మర్మస్పృక్కులై జాతిని కుంగతీస్తాయి; కాని మరేమీ కాదు.

ఆంధ్రవిశ్వవిద్యాలయానికీ, ఆంధ్రరాష్ట్రానికీ ప్రాతికూల్యం చూపించడానికి సమకూర్చబడ్డ యీసభలో జస్టిసు వాసన కొట్టడం పూర్తిగా అనుచితం.

ఎక్కడి ఆంధ్రు లయినా సరే—ఆంధ్రజాతీయతవిషయంలో అనుకూల్యం చూపించడంలో నయినా, ప్రాతికూల్యం కనపర్చడంలో నయినా రాజకీయాలను తాకడం వ్యవహారజ్ఞానం లేకపోడానికీ పైపెచ్చు ఇప్పటి మన రాజకీయప్రగమనశీలతను బట్టి భావదాస్యానికీ గుర్తు.

హిందువులకు కాంగ్రెసు లాభదాయకం కావచ్చు, కాకపోవచ్చు. జస్టిసుపక్షం మద్రాసీలకు ప్రయోజనకారి కావచ్చు; కాకపోనూ వచ్చు; కాని నేటి స్థితిలో ఈ రెండూ కూడా ఆంధ్రులను పీల్చేస్తున్నాయి. పిప్పి చేసేస్తున్నాయి.

రోజులు గడిచిన కొద్దీ సర్కారులవారికి పూచీ పెరిగిపోతోంది. రాయలసీమకూడా జాతీయత నిలుపుకోవలసివుంది.

ఆంధ్రసాహిత్యపరిషత్తు

అగస్టు ౨౮, ౨౯ తేదీలలో, అమలాపురమున, ఆంధ్రసాహిత్యపరిషత్తు ౨౮ వ వార్షికోత్సవం జరిగింది.

ఇది, నిరుడు, బందరులో జరుగుతుం దని అనుకున్నారు. చివరికి ఈ సంవత్సరం అమలాపురానికి బదిలీ అయింది.

మహాపండితులు, శతావధానులు, మాధ్వశ్రీ కాశీకృష్ణాచార్యులవారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు వ్యావహారికాంధ్రాన్ని నిరసించా రని కథుకు. పరిషత్తు దృష్టిలో, అధ్యక్షత వహించడానికి ఆచార్యులవారికి గల ప్రధానార్హత యిదే.

రావుసాహెబు, గిడుగు రామమూర్తిపంతులుగారు ఈ క్షణందాకా—యింకా కృతకాంధ్రాన్ని చీల్చిచెండాడుతూనే వున్నారు. నిమిషనిమిషానికీ వ్యావహారికాంధ్రరచయితల సంఖ్య పెరిగిపోతూనే వుంది.

ఇలాంటి స్థితిలో రెండో పక్షానికి చెందిన ఆచార్యులవారు వ్యావహారికాంధ్రాన్ని నిరసించడం సామాన్యధర్మమే.

కాని పరిషత్తు, గ్రాంథికంలో నైనా ఏమీ పనిచెయ్యలేకుండా వుండడం ఆచార్యులవారు గుర్తించారా?

మొత్తానికి పరిషత్తు చరిత్రలో ఆచార్యులవారి అధ్యక్షత ప్రకాశమాన మైన వొక సన్నివేశం; కాని ఆచార్యులవారి చరిత్రలో మాత్రం ఆంధ్రసాహిత్యపరిషద్వార్షికోత్సవాధ్యక్షత లెక్కకువచ్చేది కాదు.

ఆంధ్రస్వరాజ్యపక్షం

గుంటూరిలో దేశావరకంగా కనపడిన ఆంధ్రరాష్ట్రనిర్మాణం, డాక్టరు. మూంజీగారికి, బెజవాడలో ధర్మసమ్మతంగానూ, ఆత్యావశ్యకంగానూ కనపడింది.

ఇంతకంటే విచిత్ర మైన సంగతి యేమి టంటే! ఆంధ్రస్వరాజ్యపక్షంద్వారా, గుమ్మిడిదల సుబ్బారావుగారు, ఏకకాలంలో నే స్వరాజ్యమూ, ఆంధ్రరాష్ట్రమూ సాధించబూనుకున్నారు.

స్వరాజ్యం యెవరికీ చేదుకాదు. అయితే; యిది ప్రాప్యంగా పెట్టుకున్న ఆంధ్రస్వరాజ్యపక్షానికి తెనుగుదేశంలో నైనా ప్రచారమేమీ కనపడదు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారు బతికివుంటే, యిప్పు డాయన తెనుగుయువకుల నందర్నీ యేకతాటిమీదకి తీసుకురాగలిగివుందురు. నిజమే; కాని ఆయనపేరు చెప్పి సుబ్బారావుగారిప్పు డా పనే చెయ్యబోతే సాధ్యపడుతుం దని తోచదు. సుబ్బారావుగారు పండితులూ స్వీకారములు చెయ్యగలవారూనూ అంతే మేము కాదనము; కాని స్వల్పకాలంలో గోపాలకృష్ణయ్యగారు సంపాదించగలిగిన పలుకుబడిలో సగంకూడా ఇన్నాళ్లకు సుబ్బారావుగారు సంపాదించలేక పోయారు.

పైగా; మనదేశాని కిప్పుడు కొత్త రాజకాసనం తయారయింది. అది "అసంతృప్తికర" మని యెవరెంతగా పెదవులు విరిచినా,

చివరి కందరూ దాన్ని అనుసరించి ప్రవర్తిస్తారు. ఇప్పుడు తెనుగు దేశంలో జస్టిస్సూ, కాంగ్రెస్సూ—ఈరెండు రాజకీయపక్షాలూ చాలా బలంగా వున్నాయి. ఇందులో జస్టిస్సుపక్షానికి దొరతనంలో మంచి పలుకుబడివుంది. చేతిలో కావలసినంత అంగబలమూ, అర్థబలమూ వున్నాయి. కాంగ్రెస్సుపక్షానికి ప్రజలలో మట్టుకయినా విశేష మయిన పలుకుబడివుంది. ప్రజలహృదయాలను స్వాధీనపరుచుకోడంలో దానికి మంచి చాతుర్యం వుంది. ఈరెండుపక్షాలూ తత్వానుసారంగా అనుసరించి శాసనసభల కెగబాకుతాయి. ఒకటి ఓడిపోయినా, రెండూ సమాన మయినా, కొద్ది భేదాలలో నిలవగలిగినా ఈరెండుపక్షాలకే శాసనసభలలో స్థానం. సుబ్రాయన్ గారి వంటి దొల్లుబుచ్చుకొనే లేవ లేనా వుంటే కొద్దిమంది వారు కూడా వుండవచ్చు. కాని ఆంధ్రస్వరాజ్యపక్షం, శాసనసభలలో, బల మైన స్థానం సంపాదించగలుగుతుం దని చెప్పడానికి వల్లకాదు.

ఇంతే కాకుండా; స్వరాజ్యమూ, ఆంధ్రరాష్ట్రమూ—ఇవి రెండూ ఒక వొరలో యిమిడే కత్తులు కావు. ఆంధ్రరాష్ట్రం దొరతనంవారితో సహకారం చేస్తే నే సాధ్యపడుతుంది. స్వరాజ్యఫలం ఇప్పుడు ఆంధ్రస్వరాజ్యపక్షంవారు నిర్వచించిన విధంగా కూడా దానికి ప్రతికూలమార్గంలో కార్యక్రమం నడిపిస్తుంది. "దేశమునందలి కాంగ్రెస్సు మున్నగు రాజకీయ కక్షలతో సంప్రదించి, ప్రస్తుత ప్రభుత్వమెంటు సంస్కరణలను తీవ్రముగను, ఐకకంఠ్యముతోను, ప్రతిఘటించి"—ఆంధ్రస్వరాజ్యపక్షంవారి కార్యక్రమం యిదైతే వారు ఆంధ్రరాష్ట్ర ప్రస్తావన వదులుకోడం చాలా అవసరం.

ఆంధ్రదేశంలో నిరాకరణపక్షంకంటే, సహకారపక్షం పెద్దదిగానూ చాలా బలంగానూ వుంది. అందుచేతనే పర్లాకిమిడి రాజా గారు ఒరిస్సారాష్ట్రాన్ని సాధించగలిగారు. ఆంధ్రభూభాగాన్ని కూడా సంపాదించగలిగారు. సింధును విడదీయించుకోగలడానికి మాహమ్మదీయులకు గల సౌకర్యం కూడా సహకారమే. మనలో కాంగ్రెస్సువారు నిరాకరణం అవలంబించినా, దానితో పోటీ చెయ్యగల సహకారపక్షం పూనుకుంటే ఆంధ్రరాష్ట్రం మనకి సిద్ధించి తీరును. మద్రాసు ప్రెసిడెన్సీ మొత్తంమీద గల పరిస్థితులు వారిని ఆంధ్రరాష్ట్ర ప్రయత్నం విడిచిపెట్టేటట్టు చేశాయి.

ఇంకా చెప్పవలసివస్తే, వచ్చే యెన్నికలలో, ఆంధ్రస్వరాజ్యపక్షం జస్టిస్సుకాంగ్రెస్సుపక్షాల ప్రళయతాండవంలో పూర్తిగా నశించిపోతుంది. పైగా కొద్దిభేదాలతో కాంగ్రెస్సుమార్గమే అవలంబిస్తూ యిప్పుడు కాంగ్రెస్సుండగా మరో పక్షం బయలుదేరడం అవసరమూ కాదు, బయలుదేరినా పని చెయ్యాలేదు.

ఇద్దరు పండితులు

ఈ నెలలో గొప్ప తెనుగుపండితు లిద్దరు—కసుపర్తి మార్కండేయశర్మగారూ— అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారూ కీర్తిశేషులు కావడం ఆంధ్రభాషకూ, ఆంధ్రవాఙ్మయానికీ—తద్వారా ఆంధ్రజాతికీ పెద్దదెబ్బ.

కీర్తిశేషు లిద్దరూ సంస్కృతాంధ్రాలలో దిగ్దంతులవంటివారు. తమ విజ్ఞాన మంతా ఆంధ్రవాఙ్మయంలో నిక్షిప్తం చెయ్యడంలో నిద్రాహారాలు కూడా విడిచిపెట్టి పనిచేసినవారు. ఇద్దరూ కూడా అసంఖ్యాకశిష్యవర్గం తయారుచేసినవారు.

నవ్యాంధ్రజాతీయనిర్మాణంలో తమ రక్తమాంసాలు ధారపోసిన వారు కనక వారు ఇద్దరూ ధన్యులే.

కాని, జాతికి, వారు లేనిలోటు ఇంతలో తీరేది కాదు. కీర్తిశేషుల బంధువర్గానికి మాసానుభూతి విన్నవించుకుంటున్నాము.

ఊర్ధ్వగమనం కాదు

టి. రాఘవాచార్యులు గారు టాకీపటంలో నటించబోతున్నారు.

మొట్టమొదట. మనకు. వారి దర్శనభాగ్యం కలిగించే ఫిలుము ద్రౌపదీమానసంరక్షణం.

అయితే; ఆచార్యులుగారు, టాకీలో నటించబోయే ఉత్సాహోద్రేకంవల్ల విచక్షణత మరిచిపోయినట్టు తోస్తుంది.

దీనివల్ల ఫిలుము చాలా బాగా తయారు కావచ్చు. దానికి ప్రజల ఆదరం కూడా అధికంగానే సమకూడవచ్చు. ఆ ఫిలుము తీసే లక్ష్మీఫిలుము కంపెనీకి మంచి లాభం కిట్టవచ్చు.

అంతే కాని ఈమాత్రం భాగ్యానికి రాఘవాచార్యులు గారు తెర మీద యెక్కడంలో ఔచిత్యం లేదు.

ఇందులో, రాఘవాచార్యులుగారు, తమ విద్యాధికతను గమనించలేదు. ఆంధ్రనటులలో తమకు గల ఉన్నతస్థానాన్ని గుర్తించలేదు. దక్షిణదేశపునటు లందరూ తమ్ము మాత్రమే నటరాజుగా పూజిస్తూ వుండడం తెలుసుకోలేదు. ఖండాంతరాలకు వెళ్లి, అక్కడి మహానటుల ప్రతిభ గ్రహించి, తమ చాతుర్యం వారికి కనపరిచి, మన్ననలు పొందివచ్చిన తమ విశిష్టతను నిలుపుకోడం లేదు.

ఆంధ్రదేశంలో ఆదర్శనాటకశాల నిర్మించబూనుకున్న తమ ప్రత్యేకతను కూడా వారు స్మరించుకోడం లేదు.

ద్రౌపదీమానసంరక్షణంఫిలుమువల్ల ఆచార్యులుగారు దక్షిణదేశానికి—ముఖ్యంగా తెనుగుజాతికి యేమి సందేశం యివ్వగలరూ?

ఫొటోగ్రఫీసంబంధ మైన మాయలవల్ల ద్రౌపది చీరలు అక్షయం కావడం మొద లైన చమత్కారాలు ఆ ఫిలుములో అనేకా లుండవచ్చు. కాని రాఘవాచార్యులుగారు నటించకపోయినా ఆవింతలకు లోటుండదు.

తెనుగుజాతి యిప్పుడు దారీ తెన్నూ తోచక తికమకలు పడుతోంది. మనకు ఆంధ్రత్వాన్ని బలపరిచే ఘట్టాలు మన దేశచరిత్రలో యెన్నో వున్నాయి. ఇప్పుడు మన సంఘంలో మనలను కుంగతీస్తూ వున్న దురలవాటులు అపారంగా వున్నాయి. వాటినీ, వీటినీ చూపించే నాటకాలాడి—ఫిలుముల కెక్కించి, రాఘవాచార్యులుగారు, ఆసుగుణాలను మనకు అబ్బచెయ్యడానికీ, ఈదురాచారాలను విడిచిపెట్టేటట్టు చెయ్యడానికీ పూనుకుంటే యెంత బాగుండునూ! కాని; "గతానుగతికో లోకః"

ఆచార్యులుగారు, సువర్ణం పేటాడడమే గొప్పగా భావించే ఫిలుం డైరక్టరు చేతిలో యిరుక్కున్నారు......ఏంచెయ్యమూ!

హిందీవల్ల తెనుక్కుజరుగుతూవున్న అపకారం

మేము ౧౯౩౮ జులైలో హిందీకి ప్రతికూలప్రచారం ప్రారంభించాము. ఆగస్టు నెలలో భారతి సంపాదకులు మావాదాన్ని బలపరుస్తూ సంపాదకీయం ప్రకటించారు. దాన్ని అనువదించి తమ పత్రికలో ప్రకటించి, కర్నాటక సాహిత్యపరిషత్తువారు, తమ పత్రిక ద్వారానూ, సమావేశాలద్వారానూ హిందీని తీవ్రంగా ప్రతిఘటిస్తూ మంచి ప్రచారం చేస్తున్నారు.

౧౯౩౯ ఏప్రిల్ సంచికలో (ఇరవయ్యోసంపుటం వొకటో సంచిక కర్నాటకసాహిత్యపరిషత్పత్రికలో) సంపాదకులిలా రాశారు)

"ఈ సంచికలో మేము కన్నడము, ఇంగ్లీషు, హిందీ—ఇవి ఉన్న—ఉండతగిన స్థానం మొదలయిన వాటిని గురించి వ్రాసితిమి కదా? ఆ విషయంలో ఇప్పుడు కొన్ని ఇంగ్లీషు కన్నడపత్రికలలో ఈ విషయానికి సంబంధించిన కొన్ని అభిప్రాయాలు వెలువడినవి. కొందరు మహాశయులు తమ సొంతఅభిప్రాయాలు ప్రకటించారు వాటిలో కొన్ని ముఖ్యమైనవాటిని కన్నడులకు విశదం కావడంకోసం యిక్కడ ప్రకటిస్తున్నాము.

మండ్య కర్ణాటకసంఘము ౧౦-౧౦-౩౮ మొ|| ౧౬-౧౦-౩౯ వరకు నడిచిన సప్తాహకార్యక్రమంలో హిందీవిషయాన్ని గురించి ప్రస్తావన ఇట్లాన్నది.

స్త్రీలు—హిందీ. ఇక్కడ ఆడుపిల్లలు హిందీని నేర్చుకొంటూ ఉండడం అందరికీ తెలిసినవిషయమే. అట్లా హిందీ నేర్చుకోడానికి ఆశించడం రాష్ట్రసేవాదృష్టికి సమంజసంగానే కనపడవచ్చును కాని అది కన్నడభాషకు ఏర్పడనిగాని తొందర కాకూడదు ఆడుపిల్లలు కన్న భాషకు ఎంతప్రోత్సాహం ఈయవచ్చునో అంత ప్రోత్సాహాన్ని ఈవలెను. మొదట తమ భాష సేవ చేయవలెను. స్త్రీలు కన్నడం విషయంలో హెచ్చు అభిమానం చూపుదురుగాక. కన్న భాషాశిశువును వారి ఒడిలో పెట్టుచున్నాము. వారి పోషణలో శిశువు చక్కగా వృద్ధిపొందును గాక

కర్నాటకసాహిత్యపరిషత్పత్రిక, కన్నడ పత్రికలలోనుంచీ, ఇంగ్లీషు పత్రికలలోనుంచీ కన్నడప్రముఖుల ఉపన్యాసాలలోనుంచీ యింకా అనేకభాగాలు ప్రకటించివుంది వాటని క్రమంగా ప్రకటిస్తాము.

మా ఆంధ్రసోదరులు వారి దేశస్థితీ, భాషావాఙ్మయాలస్థితీ బాగా గ్రహించి హిందీముగ్ధులకలలో పడకుండా వుంటారని నమ్ముతున్నాము. — సంపాదకుడు

ఒక సవరణ

కడచిన ప్రబుద్ధాంధ్ర సంచికలో నేను వ్రాసిన వ్యాసమునకు 'అఖిలభారత సాహిత్యపరిషత్—ఆంధ్రులు' అని ఉండవలసిన శీర్షిక కారణాంతరాలవల్ల అన్యథాగా పడింది వ్యాసమంతను చదివినట్టయితే ఆంధ్రులు అఖిలభారత సాహిత్యపరిషత్తుకు దూరంగా ఉండవలెనన్నది ఉద్దిష్టవిషయం కానట్టు స్పష్టమే. ప్రధానంగా మనం ముందు మన వాఙ్మయమును పెంపొందించుకోవాలనేదే నా ఉద్దేశము

మ. సోమశేఖరశర్మ

సరస్వతీగ్రంథమండలి

కంభంవారి సత్రమువీధి ❋ రాజమహేంద్రవరము

నవలలు—నవరసభరితములగు నవలలు—ముచ్చటగూర్చు బొమ్మలతో—ముద్దులొలుకు శ్యాలికో బయిం
తో—రెండుమాసముల కొక్క చక్కని నవల. నడుమ నడుమ చిన్న చిన్న అనుబంధగ్రంథములు వెలువడుచుం
ను. చందాదారులకు ప్రవేశరుసుము రు 0—4—0 చందాదారులు ఒకేసారి రు 7—8—0 ను ముందుగా వంపి
చో వరుసగా ఆరుపుస్తకములు అన్‌రిజిస్టర్డు పార్శిలుగా పంపుదుము.

ఇంతవరకు వెలువడిన గ్రంథములు

11	ప్రేమసుందరి	1	8	0
12	చోరశిఖామణి	1	8	0
13	లక్ష్మీప్రసాదము	1	8	0
14	హత్యారహస్యము	1	8	0
15	ఫాస్టు (1 భాగము)	1	8	0
16	ఫాస్టు (2 వ భాగము)	1	8	0
17	కుముద్వతి	1	8	0
18	చిన్నకోడలు	1	8	0
19	రహస్యభేదనము	1	8	0
20	సింహగడము	1	8	0
21	మణిహారము	1	8	0
22	మొగలాయీదర్బారు (1 వ భాగము)	1	8	0
23	ఘటనాచక్రము	1	8	0
24	రాజసుందరి	1	8	0
25	కుంకుమభరణి	1	8	0
26	జాగిలము	1	8	0
27	మొగలాయీదర్బారు (2 వ భాగము)	1	8	0
28	సరస్వతి	1	8	0
29	ఆనందాభాయి	1	8	0
30	హత్యాన్వేషణము	1	8	0
31	మొగలాయీదర్బారు (3 వ భాగము)	1	8	0
32	గంగ	1	8	0
33	మొగలాయీదర్బారు (4 వ భాగము)	1	8	0
34	కోహినూరు	1	8	0
35	ఆటీన్‌మణేలా	1	8	0
36	అపరిచిత	1	8	0
37	అంతఃపురము 1 భా॥	1	8	0
38	అంతఃపురము 2 భా॥	1	8	0
39	అగ్రహారము	1	8	0
40	ఛిన్నహస్తము 1 భా॥	1	8	0
41	ఛిన్నహస్తము 2 భా॥	1	8	0
42	కంకణరహస్యము	1	8	0
43	సంజీవి 1 భా॥	1	8	0
44	సంజీవి 2 భా॥	1	8	0
45	వ్రజరాణి	1	8	0
46	హత్యాభ్రమ	1	8	0
47	కాశీఖండము	1	8	0
48	సేవాశ్రమము 1 భా॥	1	8	0
49	సేవాశ్రమము 2 భా॥	1	8	0
50	దాసీకన్య	1	8	0

అనుబంధములు

1	మృత్యురంగిణి	0	12	0
2	అభాగిని	0	12	0
3	ఛద్మవేషి	0	12	0
4	విదురుని యుపదేశములు	1	0	0
5	కాంచనమాల	1	0	0
6	సీమంతిని	1	0	0
7	సుశీల	1	0	0
8	శశిరేఖ	1	0	0
9	యమునాబాయి	1	0	0
10	శ్యామల	1	0	0
11	కాంతంకథలు (చిన్నకథలు)	1	0	0
12	కాలసర్పి	1	0	0
13	భారతకథాసారం	1	0	0
14	కథాకల్పవల్లి (చిన్నకథలు)	1	0	0
15	అరక్షణీయ	1	0	0
16	మాధవి	1	0	0
17	లలిత	1	0	0
18	పెండ్లిదండ	1	0	0
19	కథావళి	1	0	0
20	నాలుగుకథలు	1	0	0
21	నీతిప్రబోధిక	1	0	0
22	ఆదర్శము 1 భా॥	0	12	0
23	ఉదంకుడు	0	12	0
24	భేతాళకథలు	0	12	0

నాటకములు

1	మార్కండేయ	0	12	0
2	అహల్యాశాప విమోచనము	0	12	0
3	మేవారుపతనము	1	0	0
4	వరమాల	1	0	0
5	షాజహాను	1	0	0
6	నూర్జహాను	1	0	0
7	దుర్గాదాసు	1	0	0
8	చంద్రగుప్త	1	0	0
9	దంపతులు	1	0	0
10	విజయవిజయం	1	0	0
11	భక్తకుచేల	1	0	0

[illegible]

సరస్వతీ పాకెట్ డిక్ష్నరీ యొక్క ఒక నమూనా పుట :—

GARMENT 312 GATE

Garment—*n.* మనుష్యులు ధరించు ఏదేనివస్త్రము, బట్ట
Garner—*n.* ధాన్యము నిలువ చేయు కొట్టు ; *v. t.* నిలువ చేయు, కూడబెట్టు
Garnet—*n.* కెంపువంటిగాజు రాయి
Garnish—*v.t.* అలంకరించు; *n.* అలంకారము ; *also n.* Garnishment
Garret—*n.* మిద్దెగది
Garreteer—*n.* మిద్దెగదిలో వసించువాడు
Garrison—*n.* కోటలో నుండు రక్షణసేన ; *v. t.* రక్షణ సేననుంచు
Garrote (-tte)—*n.* పీకపిసికి చంపుపద్ధతి ; ఇట్టి పద్ధతితో కూడిన స్పెయినుదేశపుమరణశిక్ష ; *v. t.* పీక పిసికి చంపు గొంతుక పిసికి దోచుకొను
Garrulous—*adj.* అధిక ప్రసంగియైన
Garter—*n.* మేజోడు దిగజారకుండ నుంచెడు నాడా ; *v. t.* ఇట్టి నాడాతో కట్టు
Gas—*n.* వాయువు; వట్టికబుర్లు డాబుమాటలు, గప్పాలు ; *v. t.* వాయువునునసుకూర్చు; విషవాయువును వదలిచంపు ;
v. i. వట్టికబుర్లు లేక డాబులు చెప్పు
Gaselier—*n.* పలుశాఖలు గల కొమ్మలుగలిగి వ్రేలాడునట్టి దీపము
Gaseous—*adj.* వాయురూపము గల
Gash—*v. t.* లోతుగ కోయు; *n.* లోతుగ తెగిన పొడవైన గాయము
Gas-light—*n.* వాయు సహాయమున వెలిగెడు కాంతిగల దీపము
Gasp—*v. i. & v. t.* ఊపిరి తియుటకు నోరు తెరచు ; *n.* ఎగఊర్పు
Gasping—*adj.* ఎగ ఊపిరి తీయుచున్న ; *n.* ఎగఊపిరి
Gassy—*adj.* వాయుపూర్ణమైన ; వాయువువంటి
Gastric—*adj.* కడుపు సంబంధమైన ; Gastric juice జీర్ణద్రవము ; జఠరద్రవము
Gastrology—*n.* పాకశాస్త్రము, hence Gastrologist & Gastrologer *n.*
Gastronomy—*n.* రుచులననుభవించు శాస్త్రము ; తిండిపోతుతనము
Gate—*n.* బహిర్ద్వారము ;

సరస్వతీ ఇంగ్లీషు-తెనుగు పాకెట్టు డిక్ష్నరీ

క్రౌను కాగితము—665 పేజీలు
సుమారు 17000
ఇంగ్లీషు పదములకు సులభమగు
తెలుగు అర్థములు—బాలబాలిక
లకు మిక్కిలి యుపయోగము.
చక్కని క్యాలికో బైండు.
వెల ప్రతి 1 కి రు 1-8-0

Saraswathi English-Telugu POCKET DICTIONARY.

సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

అచ్చులోనున్నది!

వస్తుగుణ ప్రకాశిక

సరస్వతీ పవర్ ప్రెస్ వారి ప్రచురణము, రాజమండ్రి.
మంచి గ్లేజుకాగితము ! సొగసైన క్యాలికోబైండు !! పుస్తకములో వస్తుగుణప్రబోధముగల పేజీలు 1000 పైగా నుండును. వెల ప్రతి 1 కి 5-0-0

ఇది సమస్తద్రవ్యగుణములను అసందిగ్ధముగ తెలియజేయు అపూర్వగ్రంథరాజము. ఆంధ్రవైద్యలోకమునకు, వైద్యార్థులకును మిక్కిలి యుపయోగకర మగునటుల బ్రహ్మశ్రీ ఆయుర్వేదభూషణ భిషగ్వర పండిత పీటూరి వాసుదేవశాస్త్రి, ఏ. యం. ఏ. సి. గారిచే వ్రాయబడినది. ఇందు సందిగ్ధద్రవ్యములన్నియు నిర్ధారణచేయబడి ప్రచురింపబడినవి. నూతనపరిశోధితద్రవ్యములు చేర్చబడినవి. వస్తువునందలి రసవీర్యవిపాకప్రభావములను గుణములను విడదీసి వస్తు...

చిత్రమూలము :—చిత్రక - అగ్ని — Plumbago zeylanica. ఎఱ్ఱని చిత్రమూలము—Plumbago Rosea.

స్వరూపము ఇది రమారమి 2 గజముల యెత్తువరకును బెరుగును. ఇది క్షుపజాతిలోనిది. దీని కాండము సాపుగా నుండును. ఆకులు చిన్నతమలపాకులను బోలి యుండును. వానికంటె కొంచెముగుండ్రముగా నుండును. ఆకులు విడివిడిగా నుండును. దీని కుత్తరేణువంటి పెన్నులు బయలుదేరును. నక్కిరికాయలవలె నవి బట్టలకు పట్టుకొనును. వేరు పొడవుగను చిదుగగొట్టిన పసుపురంగుగను యుండును. దీనిలో ఎరుపు, తెలుపు, పసుపువచ్చరంగుల భేదముతో మూడు జాతులు కలవు. పూవుల రంగులబట్టియు, కాండముయొక్క స్వల్పమగు రంగును బట్టియు జాతిని నిర్ణయించుకొనవలయును. దీని యితరాంగములకంటె వేరునకే ప్రాశస్త్యముకలదు.

గుణములు దీనివేరు మిక్కిలి కారపురుచి గలది. వేడిచేయు స్వభావము గలది. విపాకమునగూడ కారపురుచిగనే యుండును. వాతకఫములను పోగొట్టును. వాతోదరమును, గ్రహణీరోగమును, మూలశంకలను నిర్మూలించును. పాండురోగమును, క్షయయును హరించును. క్రిములను, దురదలను పోగొట్టును. ఎర్రచిత్రమూలమునకును, నల్లచిత్రమూలమునకును యించుమించుగ నివియే గుణములుకాని కొన్ని విశేషగుణములుకూడ కలవు. ఈ రెండును గూడ రసమును బంధించును. లోహస్వర్ణీకరణమునందుగూడ వాడుదురు. నల్లచిత్రమూలమునకు వెండ్రుకలను నల్లపరుచు గుణముకలదు. పాలలో వేరు వేసిన పాలు నల్లబడుననిగూడ చెప్పుదురు. మొత్తమున నీ రెండును అమూల్యద్రవ్యములు.

ప్రయోగములు ఉబ్బులకు :— చిత్రమూలవు ఆకులు తరిగి కూరగా వండిపెట్టిన ఉబ్బులు తగ్గును. (వంగసేన, శోధ. చి.)

గ్రహణికి :—చిత్రమూలము పెద్దములకలయొక్క తొ్వరమును వారముశోజులు స్రవింపజేసి పిమ్మట దానిని దీసి దానికి రెండురెట్లు ఆవునేతిలో కలిపి వాని ఘృతపాకముగా కాచి సేవించిన జఠరదీప్తిని గలిగించి గ్రహణీరోగమును నివారించును.

మేదోరోగమునకు :—చిత్రమూలముయొక్క వేరు చూర్ణము తేనెతో సేవించుచు హితభోజనుడైయున్న మేదోరోగములు హరించును. (వంగసేన, మేదోధికారమున)

శోదకాలునకు :—చిత్రమూలవు వేరు ముద్దగాని, దేవదారుగాని లేక రెండును గాని పైన లేపనము జేసిన గుణకారిగా నుండును.

రసాయనార్థం :—నలువు మొనవురంగులు గల చిత్రమూలములలో దేనిని గాని వేరుతీసి నీడను యెండించి చూర్ణమును జేసి ఆచూర్ణమును నేతితోగాని లేక నెయ్యి తేనె కలిపిగాని లేక పాలతోగాని అదియును లేనిచో నీళ్లతోగాని యొక మాసముశోజులు సేవించి హితాన్నాశనుడగుచో రోగములు లేకుండ నిస్సంశయముగా నూరు సంవత్సరములు జీవించును. మంచినూనెతో తీసుకొనిన దుస్తరమైన వాతములను గూడ హరించును. గోమూత్రముతో సేవించిన అసాధ్య కుష్ఠరోగములును, బొల్లియు నివారణమగును. మజ్జిగతో త్రాగిన మూలశంఖలు మొదలగు గుదరోగము లన్నియు హరించును. (వాగ్భటము 36. అ. ఉ. స్థానము)

మూలశంఖలకు :—చిత్రమూలమును, శొంఠియు కలిపి సీధుమద్యముతో పానము జేసిన మూలశంఖలు హరించును. (చరకము)

కఫకాసలకు :—చిత్రమూలవు వేరును, తెల్లబాడిద వేరును బెరడులను మాత్రమే గ్రహించి నీళ్లతో నూరి రసముతీసి పొంగించి దానిలో తేనె కలిపి యిచ్చిన దారుణములైన కఫకాసలు శమించును. చిత్రమూలవు వేరు వంటికి తాకిన నిప్పువలె పుండగును. చినుగని వ్రణములను గాని, గ్రంథులనుగాని పుండగుటకై చిత్రమూలమును పైన రాయుదురు. చిత్రమూలము గర్భిణీస్త్రీలకు వాడకూడదు. గర్భస్రావమును గలిగించును. పైన లేపనము చేయుటవలన పక్వముగాని వ్రణములు పక్వమగుటయు, పక్వవ్రణములు చిదుగుటయు గలుగును.

అమృతాంజనము

అన్నినొప్పులను

బాధలను కుదుర్చునని

తమకు తెలియును

అయిన తెలియవలశిన దేది !



నేడు దేశమంతటను కుక్కగొడుగుల వలె తలలెత్తిన నకలు మందుల చూచి మోసపోకుండుటయే !

బజారులలో కొనుటకు పూర్వము మా ట్రేడు మార్కు గుర్తులన్నిటిని జాగ్రత్తగా పరిశీలించుడు.